ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
ప్రకాశం
జిల్లా వార్తలు
గురువారం 17, జూలై 2025

క్షయ నిర్మూలనకు గట్టి చర్యలు

- జిల్లావ్యాప్తంగా విస్తృతంగా స్ర్కీనింగ్ పరీక్షలు
- డిసెంబరు ఆఖరు నాటికి ముగిసే విధంగా ప్రణాళికలు
- జిల్లాలో 137 మందికి వ్యాధి నిర్ధారణ

ఒంగోలు కలెక్టరేట్, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రతి ఒక్కరికీ క్షయ నిర్ధారణ స్ర్కీనింగ్ పరీక్షలు నిర్వహించే విధంగా వైద్యశాఖ ప్రణాళికలు రూపొందించింది. 2030 నాటికి దేశవ్యాప్తంగా క్షయవ్యాధిని పూర్తిగా అరికట్టాలని కేంద్రప్రభుత్వం సంకల్పించడంతో తదనుగుణంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తోంది. ఒకవైపు రాష్ట్రప్రభుత్వం ద్వారానే కాకుండా కేంద్రప్రభుత్వ సహకారంతో కూడా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ఈ స్ర్కీనింగ్ పరీక్షలను చేపట్టారు. జిల్లాలో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వెంటనే చికిత్స అందించేందుకు ముక్తి భారత్ అభియాన్ ఇంటిన్సిఫైడ్ టీబీ పేరుతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. జిల్లాలో అనుమానితులు, సమస్యాత్మక వ్యాధులు ఉన్నవారిని ముందుగా గుర్తించారు. వనరబుల్ గ్రూపు కింద వారిని చేర్చి వారి గృహాలను సందర్శించి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు సేకరిస్తున్నారు. జిల్లాలో ఐదునెలల క్రితమే అసంక్రమిత వ్యాధుల విభాగం(ఎన్‌సీడీ) సర్వే చేపట్టారు. 60ఏళ్లు నిండిన వారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, పొగ, మద్యం తాగేవారు, బరువు తక్కువగా ఉన్నవారు, గడిచిన ఐదేళ్లలో క్షయ వ్యాధి బారిన పడి కోలుకున్న వారు, వారి సన్నిహితులను మిగతా 6లో...

విద్యార్థుల అభ్యసనపై ప్రత్యేక దృష్టి

ప్రాథమిక పాఠశాలల్లో రోజూ వివిధ అంశాలపై పిల్లలతో డ్రిల్లింగ్ తప్పనిసరి
దానికి సంబంధించిన షెడ్యూల్ విడుదల 7

జలవనరులశాఖకు గూడు కరువు

- కార్యాలయాల భవనాల కన్నా కాలువలే నయం అన్నట్లుగా పరిస్థితి
- ఏళ్ల తరబడి మరమ్మతులు కరువు
- కొత్త వాటిని నిర్మించని పాలకులు
- లక్షల ఎకరాల ఆయకట్టు, వనరులు, కోట్లాది ఆస్తులు ఉన్నా అధ్వానమే
- దశాబ్దాల కాలంనాటి భవనాలలోనే బిక్కుబిక్కుమంటూ పనిచేస్తున్న సిబ్బంది
- ఆంధ్రజ్యోతి పరిశీలనలో దుస్థితి బహిర్గతం

ప్రభుత్వ శాఖల్లో ప్రత్యేకించి లక్షలాది మంది రైతు కుటుంబాలకు సేవలు అందించే జలవనరుల శాఖకు జిల్లాలో నీడ కరువైంది. ప్రధాన పట్టణాలు, కొన్ని మండల కేంద్రాల్లో సైతం ఆ శాఖకు కార్యాలయాలు ఉన్నా ఏ ఒక్కచోటా సిబ్బంది ప్రశాంతంగా కార్యాలయంలో పనిచేసే పరిస్థితి లేదు. ఇక సిబ్బంది నివాసాల కోసం నిర్మించిన భవనాల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. అంతా బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. అటు కార్యాలయాలు, ఇటు నివాసం కోసం నిర్మించిన క్వార్టర్లు శిథిలమైపోయాయి. ఉన్న భవనాలకు మరమ్మతులు లేక, కొత్తవి కట్టక కనీసం నిర్వహణ ఖర్చులు కూడా ప్రభుత్వం నుంచి అందక అయోమయం నెలకొంది. జిల్లాలో జలవనరుల శాఖ కార్యాలయాలు, క్వార్టర్ల సముదాయాలను బుధవారం ఆంధ్రజ్యోతి బృందం పరిశీలన చేయగా ఏ ఒక్కచోటా సరైన వసతులు లేకపోయిగా కనీస సౌకర్యాలు కూడా వాటిలో కనిపించలేదు.


ఒంగోలులోని ఎస్ఎస్పీ కార్యాలయం దుస్థితిదీ..

ఆంధ్రజ్యోతి ఫోకస్

శిథిల గండం

దర్శి డివిజన్ కార్యాలయంలోని సబ్ డివిజన్ ఆఫీసు భవనం శిథిలమై నిరుపయోగంగా ఉంది. దీంతో క్వార్టర్స్ భవనాన్ని బాగు చేసుకొని డీఈ కార్యాలయంగా నడుపుతున్నారు. ముండ్లమూరు, కురిచేడు, త్రిపురాంతకంలోనూ అదే పరిస్థితి. ఎన్ఎస్పీ పరిధిలో పలుచోట్ల ఉన్న క్వార్టర్లు శిథిలమై చిల్లచెట్లు పెరిగి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారి అత్యంత దారుణంగా కనిపించాయి. కొన్నిచోట్ల ఆలనాపాలనా లేక ఆక్రమణలకు గురవుతున్నాయి.



ముండ్లమూరులోని ఎన్ఎస్పీ క్వార్టర్లు, డీఈ కార్యాలయం శిథిలావస్థకు చేరాయి. డీఈ కార్యాలయం చుట్టూ చిల్లచెట్లు దట్టంగా పెరిగిపోయి విష సర్పాలకు నిలయంగా మారింది. క్వార్టర్స్‌లో అధికారులు, సిబ్బంది నివాసాలు ఉన్నారు. కాలక్రమేణా అధికారులు ఎవరూ ముండ్లమూరులో నివాసం లేకపోవటం వల్ల అవి శిథిలావస్థకు చేరి దట్టంగా చిల్లచెట్లు పెరిగిపోయాయి. ప్రస్తుతం డీఈ కార్యాలయాన్ని శిథిలావస్థకు చేరిన క్వార్టర్స్‌లోనే ఉండి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.

ఒంగోలు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : వాస్తవానికి ఇతర ప్రభుత్వశాఖలతో పోల్చితే జలవనరుల శాఖ అత్యంత ధనవంతమైనది. ఒంగోలు కేంద్రంగా ఉన్న జలవనరుల శాఖ పర్యవేక్షణలో ఉమ్మడి జిల్లాలో ప్రధాన సాగునీటి వనరైన నాగార్జున సాగర్ కుడికాలువ పర్యవేక్షణ ఉంది. ఇక్కడి ఎస్ఈ కార్యాలయ పరిధిలో సుమారు 4.43 లక్షల ఎకరాల ఆయకట్టు... చీమకుర్తి, దర్శి, అద్దంకిలలో ఈఈ కార్యాలయాలు... వాటికి అనుబంధంగా పలుచోట్ల సబ్ డివిజన్ ఆఫీసులు... త్రిపురాంతకం, కురిచేడు, దర్శి, చీమకుర్తి, ఒంగోలు, అద్దంకిలతో పాటు ఇతర చోట్ల పెద్దసంఖ్యలో నివాస సముదాయాలు (క్వార్టర్లు) ఉన్నాయి. ఇక 40వేల ఎకరాల ఆయకట్టు ఉన్న ఐదు మధ్యతరహా చెరువులు, లక్షా 35వేల ఎకరాల ఆయకట్టు ఉన్న దాదాపు వెయ్యి చెరువులు రెగ్యులర్ ఇరిగేషన్ పరిధిలో ఉండగా వాటిపై ఆజమాయిషీ కోసం ఇదే ఎస్సీ పరిధిలో ఒంగోలు మార్కాపురం, రాళ్లపాడు ప్రాజెక్టుల వద్ద ఈఈ కార్యాలయాలు, పలుచోట్ల సబ్ మిగతా 6లో...


ఒంగోలులోని ఎస్ఎస్పీ కార్యాలయంలో పెచ్చులూడిన స్లాబ్



కొండపి నియోజకవర్గానికి చెందిన షేక్ చాంద్ ఆలీషా, రాహుల్ ఇద్దరు కలిసి ఆడుదాం ఆంధ్రలో కొండేపి నియోజకవర్గం నుంచి జిల్లా స్థాయిలో బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొన్నారు. వీరిద్దరు జిల్లాస్థాయిలో మూడవ స్థానంలో విజయం సాధించగా, వారికి ఒక్కొక్కరికీ రూ.5వేలు చొప్పున రూ.10 వేలు నగదు, ప్రశంసాపత్రం అందించాల్సి ఉంది. అయితే వారికి నగదు ఇవ్వకుండా కేవలం రూ.2,500 చొప్పున రూ.5వేలు మాత్రమే నగదు ఇచ్చినట్లు వెల్లడించారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారుడు వంశీ 'ఆడుదాం ఆంధ్ర' పోటీలలో పాల్గొనడం కోసం సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలో పాల్గొన్నాడు. రెండో స్థానంలో గెలుపొందాడు. ప్రైజ్‌మనీ రూ.7,500 బహుమతి రావాల్సి ఉంది. అయితే నేటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆ తర్వాత అడిగినా పట్టించుకోలేదు.

అర్హత లేకున్నా అందలం

- నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ ప్రభుత్వంలో డీఎస్‌డీవో నియామకం
- అధికారి మోసాలపై బయటకొస్తున్న బాధితులు
- నాడు విజేతల ప్రైజ్‌మనీ దిగమింగారు
- ఆంధ్రజ్యోతి కథనాలతో దిగొస్తున్న అధికారిణి
- నాటి బాధితులతో నేడు బేరసారాలు

జిల్లా క్రీడాభివృద్ధి శాఖలో అవినీతి బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. జిల్లాస్థాయి అధికారిగా అర్హత లేకున్నా, ఆరేళ్లుగా చెలామణి కావడంతోపాటు, క్రీడల ప్రోత్సాహం మరిచి, క్రీడా వ్యవస్థను నిర్వీర్యం చేయడంపై క్రీడా సంఘాలు, క్రీడాకారులు మండిపడుతున్నారు. గడిచిన ఆరేళ్ల క్రితం వరకు జిల్లాలో కళకళలాడిన క్రీడారంగం నేడు వెలవెలబోతోంది. అయితే గత వైసీపీ ప్రభుత్వం హయాంలో రూ.93లక్షల వ్యయంతో నిర్వహించిన 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీలు క్రీడాకారులకు ప్రోత్సాహం కన్నా క్రీడాభివృద్ధి అధికారి చేతివాటానికి మరింత కలిసొచ్చింది. అవినీతి వెలుగులోకి రావడంతో అర్హులైన క్రీడాకారులు, బాధితులు ఒక్కొక్కరుగా ముందుకొచ్చిన గోడు వెలిబుచ్చుతున్నారు. వారికి నాడు ఇవ్వలేకపోయిన ప్రైజ్‌మనీ ఇప్పుడు ఇస్తామంటూ అధికారిణి కాళ్లబేరానికి దిగినట్లు సమాచారం.

ఒంగోలు కార్పొరేషన్, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడాభివృద్ధి శాఖను యువజన సంక్షేమ శాఖలో విలీనం చేసింది. దాంతో అప్పటి వరకు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పోస్టు ప్రత్యేకంగా ఉండగా, విలీనంతో ఇన్‌చార్జిగా స్టెప్ సీఈవోకి అధికారులు ఇచ్చారు. దీంతో క్రీడారంగంలో ప్రధాన అధికారిగా చీఫ్ కోచ్‌ను నియమించారు. అయితే చీఫ్ కోచ్ నియామకం కూడా నిబంధనలకు విరుద్ధంగానే జరిగిందని తెలుస్తోంది. చీఫ్‌కోచ్ నియామకం పేపర్ నోటిఫికేషన్ ద్వారా నియమించాల్సి ఉంది. అయితే అవేమీ లేకుండా జిల్లాకు చెందిన నాటి వైసీపీ పెద్దల ఆశీస్సులతో ఆ పార్టీకి అంటకాగిన అప్పటి శాప్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో నియమించినట్లు సమాచారం. 2024 జనవరిలో క్రీడాభివృద్ధి శాఖ, యువజన సంక్షేమ శాఖను తిరిగి విభజించింది.

కోచ్ నియామకం కూడా నిబంధలకు విరుద్ధమే

క్రీడాభివృద్ధికార సంస్థ, యువజన సంక్షేమశాఖ సంయుక్తంగా పనిచేసే సమయంలో డీఎస్‌డీవో అనే పోస్టు ఉండదు. చీఫ్ కోచ్‌గా మాత్రమే ఉంటారు. అయితే వాటన్నిటికీ స్టెప్ సీఈవోనే అధికారిగా వ్యవహరిస్తారు. అయితే క్రీడల నిర్వహణ బాధ్యతలు మిగతా 6లో...

సహకార ఉద్యోగుల జీతాలపై కదలిక

- ఆంధ్రజ్యోతి కథనాలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లిన మంత్రి డాక్టర్ స్వామి
- తక్షణ చర్యలకు ఆదేశం
- దృష్టిసారించిన అధికారులు

ఒంగోలు, జూలై 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా సహకార శాఖ ఉద్యోగులకు మూడు నెలలుగా నిలిచిపోయిన జీతాల చెల్లింపుపై ఎట్టకేలకు రాష్ట్రప్రభుత్వ స్థాయిలో కదలిక వచ్చింది. ఆ శాఖలో జరుగుతున్న లోటుపాట్లు వాటి పర్యావసానంగా ఉద్యోగులకు జీతాలు నిలిచిపోవడం, తాజాగా తమకు జీతాలు చెల్లింపు కోరుతూ కలెక్టరేట్ వద్ద వారు భిక్షాటన చేసి నిరసన తెలపడం వంటి వాటిపై ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనాలు ప్రభుత్వ పెద్దలు దృష్టికి చేరాయి. వాటి సారాంశాన్ని ఎప్పటికప్పుడు బాధ్యులైన పాలక పెద్దల దృష్టికి తీసుకెళ్తున్న మంత్రి డాక్టర్ స్వామి తాజాగా ఉద్యోగుల నిరసనపై 'సహకార శాఖ ఉద్యోగుల ఆకలి కేకలు' శీర్షికన బుధవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనాన్ని నేరుగా ప్రభుత్వంలో అత్యంత కీలకమైన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దానిపై వెంటనే స్పందించిన మంత్రి తక్షణ చర్యలు తీసుకుని ఉద్యోగుల జీతాలకు ఎలాంటి ఆటంకాలూ లేకుండా చూడాలని సంబంధిత శాఖ ఉన్నతాధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఆ వెంటనే సహకార శాఖ ఉన్నతాధికారులు జిల్లా మంత్రి డాక్టర్ స్వామికి ఫోన్ చేసి ఈ విషయమై మాట్లాడి వెంటనే జీతాల చెల్లింపునకు వీలుగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పినట్లు సమాచారం. మరోవైపు ఉద్యోగుల నిరసనలకు సంబంధించి మీడియాలో వచ్చిన కథనాలకు శాఖాపరంగా వివరణ ఇవ్వాలని అందులో జీతాల చెల్లింపునకు తీసుకుంటున్న చర్యలు తెలియజేయాలని జిల్లా సహకారశాఖ అధికారులకు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయి. తదనుగుణంగా ప్రస్తుత డీసీవో ఇందిరాదేవి బుధవారం సాయంత్రం ఒక ప్రకటన చేశారు. మూడు నెలలుగా జిల్లా సహకారశాఖ అధికారి కార్యాలయ ఉద్యోగులకు జీతాలు అందకపోవడంతో వారికి జరిగిన అసౌకర్యాన్ని ఉన్నతాధికారులు గమనించి చర్యలు చేపట్టారని రెండు రోజుల్లో అవసరమైన ఉత్తర్వులు జారీచేసేలా ఉన్నతాధికారుల నుంచి తనకు సమాచారం అందిందని తెలిపారు. జీతభత్యాల బిల్లులు ట్రెజరీ శాఖకు మిగతా 6లో...

ఎండీఎం గోల్‌మాల్‌పై డైరెక్టర్‌కు నివేదిక

- అవకతవకలపై అధికారుల బృందం తనిఖీ
- భారీగా తేడాలున్నట్లు గుర్తింపు
- హెచ్‌ఎం ఖాతాలో స్టాకు తాలూకు సొమ్ము

ఒంగోలు విద్య, జూలై 16 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం జడ్పీ బాలికల హైస్కూలులో విద్యార్థుల మధ్యాహ్న భోజనంలో జరిగిన అవకతవకలపై డీఈవో కిరణ్‌కుమార్ మధ్యాహ్న భోజనం రాష్ట్ర డైరెక్టర్‌కు నివేదిక పంపారు. పాఠశాలలో జరుగుతున్న అవినీతిపై పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ పలు ఆరోపణలు చేశారు. మధ్యాహ్న భోజనంలో భారీగా అక్రమాలు జరిగాయని తెలిపారు. ఈ ఆరోపణలపై మార్కాపురం సబ్ కలెక్టర్, తహసీల్దార్, ఎంఈవో, మార్కాపురం డివిజన్ ఉప విద్యాధికారి శ్రీనివాసులు విచారణ నిర్వహించారు. నివేదికను డీఈవోకు సమర్పించారు. ఆ నివేదికను ఆయన డైరెక్టర్‌కు పంపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం ఒక్కొక్కరికి 150 గ్రాముల బియ్యం ఇవ్వాల్సి ఉండగా 800 మంది విద్యార్థులకు భోజనం చేస్తున్నా 70 నుంచి 80 కేజీలు మాత్రమే ఇచ్చారు. విద్యార్థుల హాజరుతో సంబంధం లేకుండా రోజు 800 గుడ్లకు బదులుగా 400 నుంచి 500 మాత్రమే ఇచ్చారు. విద్యార్థులకు చిక్కీలు కూడా తక్కువగానే ఇచ్చినట్లు నివేదికలో పొందుపర్చారు. పాఠశాలలో కుకింగ్ ఏజెన్సీకి ఇస్తున్న బియ్యం, గుడ్లకు పుస్తకంలో, యాప్‌లో నమోదు చేస్తున్న దానికి భారీగా తేడాలు ఉన్నాయి. పాఠశాల స్టాక్ రిజిస్టర్‌లో పేర్కొన్న దానికి వాస్తవంగా ఉన్న స్టాకుకు భారీ వ్యత్యాసం ఉన్నట్లు సబ్ కలెక్టర్ గుర్తించారు. స్టాక్ రిజిస్టర్‌లో మిగతా 6లో...

కాల్వ పోరంబోకు ఆక్రమణ

- రైతులకు ఇక్కట్లు
- చోద్యం చూస్తున్న అధికారులు
- తహసీల్దార్‌కు బాధితుల ఫిర్యాదు

7

'మీ కోసం' ఆత్మలకు నోటీసులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పెద్దారవీడు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : పెద్దారవీడులో గత సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి హాజరుకాని వారికీ, హాజరుకాకుండా తహసీల్దార్ కార్యాలయంలో సంతకాలు చేసిన ఆత్మలకూ మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని తహసీల్దార్ పులి శైలేంద్రకుమార్ బుధవారం నోటీసులు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి హాజరుకాకుండానే అటెండెన్స్ రిజిస్టర్‌లో ఎనిమిది మంది అధికారులు సంతకాలు చేశారంటూ ఆంధ్రజ్యోతిలో మంగళవారం 'మీ కోసంలో ఆత్మల సంతకాలు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై కలెక్టర్ స్పందించారు. హాజరుకాని అధికారులు, సంతకాలు చేసి వెళ్లిపోయిన అధికారుల వివరణ తెలియజేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఈ మేరకు మండలంలోని 23 శాఖల అధికారులకు తహసీల్దార్ శైలేంద్రకుమార్ నోటీసులు జారీ చేశారు.

చెరువుల మరమ్మతులకు రూ.30లక్షలు మంజూరు

గిద్దలూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : వర్షాధారమే దిక్కయిన గిద్దలూరు ప్రాంతంలో గత వైసీపీ ప్రభుత్వం చెరువుల మరమ్మతులకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు. దాంతో రైతులకు వ్యవసాయం గాలిలో దీపంగా మారింది. ప్రజాప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి చెరువుల అభివృద్ధిపై దృష్టి పెట్టారు. తొలివిడతగా గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల్లో చెరువుల అభివృద్ధి కోసం రూ.30లక్షలు మంజూరు చేయించారు. గిద్దలూరు మండలం ఉప్పలపాడులోని దొంగచెలిమి చెరువు, ఉయ్యాలవాడ చెరువు, సంజీవరాయుని పేటలోని మొండికట్ట చెరువు, కొమరోలు మండలంలోని రెడ్డిచెర్ల, కొమరోలు చెరువులు, రాచర్ల మండలంలోని జేపీచెరువు గ్రామంలోని అంబచెరువు, ఆకవీడులోని రంగారెడ్డి చెరువులలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు వీలుగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కృషితో ప్రభుత్వం 30లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ఇరిగేషన్ డీఈఈ సీహెచ్ రామారావు తెలిపారు. నీటి సంఘాల ఆధ్వర్యంలో చెరువు మరమ్మతులు చేపడతామని, ఇప్పటికే సంఘాల బ్యాంక్ అకౌంట్లను ఓపెన్ చేయించి పనులకు సంబంధించి తీర్మాణాలు కూడా పంపామని, వారం, పది రోజుల్లో పనులు మొదలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని డీఈఈ రామారావు తెలిపారు. చెరువుకట్టపై, చెరువులో ముళ్ళకంపను తొలగించడం, కట్టపై గండ్లు పూడ్చి, గుంతలు పూడ్చి కట్టను బలంగా చేయడం, చెరువులో పూడికతీత పనులు మంజూరైన నిధులతో చేయిస్తామని తెలిపారు.

అందరూ ఇన్‌చార్జిలే

గిద్దలూరు ఇరిగేషన్ డీఈఈ కార్యాలయం ఇన్‌చార్జిల పాలనలతో నడుస్తున్నది. డీఈఈ పోస్టుమినహా మిగతా వారందరూ ఇన్‌చార్జిలే. గిద్దలూరు ఇరిగేషన్ సబ్ డివిజన్‌లోని 4 సెక్షన్లలో నలుగురు జేఈలు పని చేయాల్సి ఉండగా గత ఏడాది కాలంగా మొత్తం 4 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. మార్కాపురం, యర్రగొండపాలెం జేఈలు ప్రస్తుతం ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తున్నారు. 4 వర్క్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు ఉండగా 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాజాగా చెరువుల మరమ్మతుల కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా ఇన్‌చార్జిల పాలనలో మరమ్మతులు నత్తనడకన సాగే అవకాశం ఉన్నందున పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

క్షయ నిర్మూలనకు గట్టి చర్యలు

(5వపేజీ తరువాయి)

గుర్తించి స్ర్కీనింగ్ పరీక్షలు చేసే ప్రక్రియను చేపట్టారు. జిల్లాలో 4.24 లక్షల మంది జాబితాను రాష్ట్ర వైద్యశాఖ జిల్లాకు పంపింది.

4.24 లక్షల మందికి స్ర్కీనింగ్ పరీక్షలు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఇంటింటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిపై సమాచారం సేకరించడమే కాకుండా ఎక్స్‌రే తీసే విధంగా చర్యలు తీసుకున్నారు. మరోవైపు జిల్లాలో క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. జిల్లాలో 4.24 లక్షల మందికి క్షయ నిర్ధారణ స్ర్కీనింగ్ పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 1.13 లక్షల మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ నిర్ధారణ పరీక్షల్లో 137 మందికి వ్యాధి ఉందని ఈ స్ర్కీనింగ్ పరీక్షల్లో నిర్ధారించారు. క్షయ అలర్ట్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సహకారంతో కొన్ని మండలాల్లో మొబైల్ వాహనాలను ఏర్పాటు చేయగా మిగిలిన ప్రాంతాల్లో వైద్య సిబ్బందికి హ్యాండ్ హెల్త్ ఎక్స్‌రే మిషన్లను సమకూర్చారు. ఈ సర్వే ప్రక్రియను డిసెంబరు ఆఖరు నాటికి పూర్తి చేయాల్సి ఉండటంతో అందుకు అనుగుణంగా జిల్లా వైద్యాధికారులు చర్యలు తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా క్షయ నిర్ధారణ పరీక్షలను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో డాక్టర్ టి. వెంకటేశ్వర్లు తెలిపారు.

ప్రభుత్వ పథకాలకు షరతులు వద్దు

మునిసిపల్ కార్మికుల డిమాండ్



నిరసన ర్యాలీలో మునిసిపల్‌కార్మికులు

ఒంగోలు కార్పొరేషన్, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : మునిసిపల్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఏపీ మునిసిపల్ వర్కర్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయం వద్ద సమ్మె కొర్నెపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు వర్తింపజేయాలన్నారు. కార్మికుల పని చేసేందుకు వయో పరిమితి 62 ఏళ్లు పెంచాలని, రిటైర్డ్ అయిన వారికి బెనిఫిట్స్ అందించాలని కోరారు. గతంలో జరిగిన 17 రోజుల సమ్మెకాలంలో చనిపోయిన, ఆరోగ్యం బాగా లేనివారికి వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్ ఆన్‌లైన్ ఎంప్లాయ్ కోడ్ లింక్‌ను తొలగించాలని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా పారిశుధ్య, మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయం నుంచి అద్దంకి బస్టాండ్‌సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వై.రవి, ఎం.బాబు, ఆర్.శ్రీనివాసరావు, బి.బాబు, యాకోబు, విజయమ్మ, అనతి, ఆనంద్, సామ్రాజ్యం, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలోకి చీమకుర్తి మున్సిపల్ కార్మికులు

చీమకుర్తి : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వ వైఖరిని నిరసిస్తూ చీమకుర్తి మున్సిపాలిటీలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికులు సమ్మెలోకి వెళ్లారు. ఈమేరకు బుధవారం వారు పట్టణంలో ర్యాలీ జరిపి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమలో పల్లాపల్లి ఆంజనేయులు, పాలేటి ఏడుకొండలు, పద్మ, నరసయ్య, కోటేశ్వరరావు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

శిథిల గండం

(5వపేజీ తరువాయి)

డివిజన్ కార్యాలయాలు ఉన్నాయి. అలా లక్షల ఎకరాల ఆయకట్టు భూములు, వందల సంఖ్యలో వనరులు, వందలాది మంది సిబ్బంది, పెద్దసంఖ్యలో కార్యాలయాలు, క్వార్టర్లు ఉన్నా ఆ శాఖ ప్రస్తుతం దీనస్థితిలో ఉంది.

దీనావస్థలో ప్రధాన కార్యాలయం

సాగర్ కాలువల తవ్వకాలు ఇతర పనులు చేసే సమయంలో 50 ఏళ్ల క్రితం నిర్మించిన భవనాలు, క్వార్టర్లు తప్ప కొత్త నిర్మాణాలు పెద్దగా చేపట్టలేదు. కనీసం రెగ్యులర్‌గా మరమ్మతులు కూడా జరగని పరిస్థితి నెలకొంది. ఇరిగేషన్ కార్యాలయాల దుస్థితి కూడా అలాగే ఉంది. ఆంధ్రజ్యోతి బృందం పరిశీలనలో స్పష్టంగా కనిపించింది. ఆయా ప్రాంతాల దుస్థితి పరిశీలిస్తే మొత్తం సాగునీటి రంగాన్ని పర్యవేక్షించే ఒంగోలులోని సర్కిల్ కార్యాలయం దినదిన గండంగా ఉంది. జిల్లా ఉన్నత స్థాయి అధికారి అయిన ఎస్ఈ, కార్యాలయ పర్యవేక్షణ చేసే డిప్యూటీ ఎస్ఈతో పాటు పలువురు టెక్నికల్ డీఈలు, జేఈలు, పెద్దసంఖ్యలో ఆఫీసు సిబ్బంది ఉండే సర్కిల్ కార్యాలయం నిర్మాణం జరిగి ఐదు దశాబ్దాలు దాటింది. ఎన్ఎస్‌పీ కాలనీగా పిలిచే ఆ ప్రాంతంలో పదుల సంఖ్యలో ఎకరాల భూమి ఆ శాఖ కింద ఉండగా మెడికల్ కాలేజీ కోసం క్వార్టర్లు తొలగించారు. ఇదే నవోదయ స్కూలు, పీజీ సెంటర్, పలు హాస్టళ్లు, ఇతర భవనాలు, మినీ స్టేడియం, ఇతర పలు శాఖల కోసం ఆశాఖ భూమి ఇచ్చేశారు. చివరగా వైసీపీ కార్యాలయం కూడా అ ప్రాంతంలో నిర్మించుకున్నారు. అలా కోట్లాది రూపాయల విలువ చేసే భూములు, స్థలాలన్నీ ఇతర అవసరాలకు పోగా ప్రస్తుతం కార్యాలయభవన ప్రాంగణం మాత్రమే మిగిలి ఉంది. అది కూడా శిథిలమై ఎప్పుడు కూలుతుందోనన్న రీతిలో ఉంది.

గతంలో రూ.5కోట్లు మంజూరు

గత టీడీపీ ప్రభుత్వకాలంలో ప్రపంచ బ్యాంకు నిధులతో ఎస్ఈ కార్యాలయ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరయ్యాయి. నిర్మాణ విషయంలో జాప్యం జరిగింది. చివరి ఏడాది నిర్మాణం చేపట్టగా రూ.1.15 కోట్లు వెచ్చించి పునాదుల వరకు నిర్మించేసరికి గడువు పూర్తికావడంతో ఆగిపోయాయి. తర్వాత వైసీపీ ప్రభుత్వంలో భవన నిర్మాణం కోసం అధికారులు నిధులు కోరినా పట్టించుకోలేదు. అదే ప్రాంగణంలో కొంత స్థలం లీజు తరహాలో తీసుకొని అత్యాధునిక హంగులతో వైసీపీ కార్యాలయం నిర్మాణం చేసుకున్నారు. కానీ ఇరిగేషన్ ఆఫీసుకు నిధులు ఇవ్వలేదు. దీంతో శిథిలావస్థలో ఉన్న భవనంలోనే అధికారులు, సిబ్బంది బిక్కుబిక్కుమంటూ పనిచేస్తున్నారు. వర్షం వస్తే కార్యాలయంలోకి వెళ్లేందుకు కూడా వీలుకాని పరిస్థితి. చీమకుర్తిలోని డివిజన్(ఈఈ) కార్యాలయ పరిస్థితి కూడా అలాగే. అక్కడక్కడ ఎన్ఎస్‌పీ స్థలాలు ఇతర శాఖల సొంతం చాలావరకు కాగా కార్యాలయం, క్వార్టర్లు శిథిలావస్థకు చేరాయి. సుమారు రూ.కోటి ప్రపంచబ్యాంకు నిధులతో భవనం నిర్మించినా అది పూర్తికాక ప్రారంభానికి నోచుకోక సిబ్బంది పాత భవనంలోనే భయంభయంగా విధులు నిర్వహిస్తున్నారు.

కూలేదశలో రెగ్యులర్ కార్యాలయాలు

రెగ్యులర్ ఇరిగేషన్ పరిస్థితి పరిశీలిస్తే ఒంగోలు డివిజన్(ఈఈ) కార్యాలయం ప్రకాశం భవనంలోని మొదటి అంతస్తులో అరకొర సౌకర్యాల నడుమ ఉంది. నాణ్యత నియంత్రణ విభాగం, రికార్డుల విభాగ పరిస్థితి కూడా అలాగే ఉంది. పాత ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసు దగ్గర ఉన్న సబ్‌డివిజన్ కార్యాలయం అలాంటి దుస్థితిలోనే ఉండగా మార్కాపురంలోని ఈఈ కార్యాలయం భవనం కూలేందుకు సిద్ధంగా ఉంది. పొదిలి, కనిగిరి ఇతర పలు ప్రాంతాల్లో వివిధ స్థాయి భవనాలు ఉండగా అత్యధికం అధ్వానంగా ఉన్నాయి. మరోవైపు ఒకప్పుడు ఆయా పటణాలు, మండల కేంద్రాల్లో అతిథి బసలకు బాగా ఉపకరించిన ఇరిగేషన్ అతిథిగృహాలు ప్రస్తుతం నిర్వహణ సరిలేక అధ్వానంగా మారాయి. ఒంగోలులోని కొండపై ఉన్న ఎన్ఎస్‌పీ అతిథిగృహం జిల్లాలో ప్రధానమైంది. దాని నిర్వహణకు ఆ శాఖ వద్ద నిధులు లేక ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రెండు దశాబ్దాల క్రితమే నాటి కలెక్టర్ చొరవచూపి బాగుచేయించారు. ఇక నిధులు అందుబాటులో ఉండే ప్రాజెక్టుల విభాగానికి కొండపై ఉన్న జలవనరుల శాఖ సీఈ, ఎస్ఈ స్థాయి అధికారుల బంగ్లాలు, ఆ పక్కనే ఉన్న సిబ్బంది క్వార్టర్లు శిథిలస్థితికి చేరాయి. ఇలా జిల్లాలో ఏ ప్రాంతంలో చూసినా జలవనరులశాఖ ఆస్తులు అధ్వానంగా, శిథిలాలుగా మిగిలిపోగా ప్రస్తుత ప్రభుత్వం అయినా వాటిపై దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. సిబ్బంది క్వార్టర్లు నిర్మాణం అసాధ్యం అయినప్పటికి కనీసం కీలక కార్యాలయాల నిర్మాణం, నిర్వహణ అంతకు మించి అన్యాక్రాంతం అవుతున్న కోట్లాది విలువ చేసే భూములు, భవనాల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పారదర్శకంగా పొగాకు కొనుగోళ్లు

మార్క్‌ఫెడ్ డీఎం కరుణ శ్రీ

పర్చూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : పారదర్శకంగా నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేపడుతున్నామని మార్క్‌ఫెడ్ బాపట్ల జిల్లా డీఎం కరుణశ్రీ అన్నారు. నల్ల బర్లీ పొగాకు సాగులో పర్చూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందు వరసలో ఉందన్నారు. నల్లబర్లీ పొగాకు రైతులకు మేలు చేకూర్చేందుకే ప్రభుత్వం కొనుగోలుకు శ్రీకారం చుట్టిందన్నా రు. బాపట్ల జిల్లా వ్యాప్తంగా రైతుల వద్ద 74,000 టన్నులు పొగాకు నిల్వలు ఉన్నాయ న్నారు. అందులో మార్క్‌ఫెడ్ ద్వారా 20,000 టన్నుల పొగాకు కొనుగోలు చేసేవిధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఆ మేరకు కొనుగోలుకు సంబంధించి ఇప్పటికే 30 కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేశామ న్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రోజుకు 300 నుండి 400 వందల క్వింటాలు కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికే 3,400 టన్నుల నల్ల బర్లీ పొగాకు ను రైతుల వద్ద నుండి కొనుగోలు చేశామన్నారు. దీనికి సంబంధించి నగదు రైతుల ఖాతాలో జమచేయనున్నట్లు తెలిపారు. రైతులు ఎలాంటి అందోళన చెందాల్సిన అవసరం లేదని రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.



కరుణ శ్రీ

ఖాళీ గోదాముల అద్దెకు ప్రకటన

పర్చూరు : పొగాకును స్టోరేజ్ చేయడానికి 10,000 చదరపు అడుగుల నుండి 1,00,000 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఖాళీ గోదాములను అద్దె ప్రాతిపదికన తీసుకుంటున్నట్లు ఏపీ మార్క్‌ఫెడ్ జిల్లా కార్యాలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగులు ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతుల వద్ద సుమారు 74 వేల మెట్రిక్ టన్నుల పొగాకు ఉంటుందని అంచనా ఉండగా, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో గోదాములు సరిపోయే పరిస్థితి లేదని మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ తెలిపారు. గోదాములు అద్దెకు ఇవ్వదలచిన వారు ఏపీ మార్క్‌ఫెడ్ జిల్లా కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

రైతులకు అండగా ప్రభుత్వం

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

సంతమాగులూరు జులై 16 (ఆంధ్రజ్యోతి) : రైతులకు అండగా టీడీపీ ప్రభుత్వం ఉంటుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజవరపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం మండలంలోని పుట్టావారిపాలెం గ్రామంలోని సంతమాగు లూరు వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకవర్గం ప్రమాణస్వీకరానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు సాగు చేసిన రైతులను ఆదుకునేందుకు రూ.270 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతులకు ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ డబ్బులను వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన ప్రతి హమీని అమలుజేస్తోందన్నారు. గత వైసీపీ హయాంలో రాష్ట్రంలో పాలన భ్రష్టుపట్టింద న్నారు. నాడు వైసీపీ చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా కొనసాగిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక్క రోజైనా తాడేపల్లి గడప దాటి జనంలోకి రాలేదన్నారు. జగన్ లాంటి దుర్మార్గపు నాయకుడిని తాను చూడలేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మద్యం ద్వారా రూ.32 వేల కోట్లను దోచుకున్నారన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ సంతమాగులూరు, బల్లికురవ మండలాల పరిధిలోని రైతులు ఇబ్బంది పడకుండా పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పెన్షన్లకు రూ.33 వేల కోట్ల ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నాలుగు సార్లు విద్యుత్ చార్జీలు పెంచారన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కరెంటు చార్జీలు పెంచే ప్రసక్తే లేదన్నారు. జగన్ సొంత కారు కింద కార్యకర్త పడి మృతిచెందితే ఆ పార్టీ కార్యకర్తను పట్టించుకన్న దాఖలు లేవన్నారు. పరామర్శల తోటే కాలం వెల్లదీస్తున్నారన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు తెలియని వైసీపీని ఎన్నికల కమిషన్ గుర్తింపు రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ముందుగా నాయకులు, కార్యకర్తలు అడ్డరోడ్డు జంక్షన్ లో మంత్రులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్, వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర 14 మంది డైరెక్టర్లతో ప్రమాణస్వీకారం చేయించారు.

నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు, నాగినేని రామకృష్ణ, అద్దంకి మార్కెట్ యార్డ్ చైర్మన్ పద్మ, చేవూరి వాసురెడ్డి, అట్లా పెద్ద వెంకటరెడ్డి, అట్లా చిన్నవెంకటరెడ్డి, గ్రామ సర్పంచి గురుయాదవ్, ఆలూరి శ్రీనివాసరావు, చింతా రామారావు, బత్తుల రామకోటయ్య, చల్లా కృష్ణ, కొణికి గోవిందమ్మ, దూపాటి ఏసోబు, నాగబోతు సుజాత, కొప్పాక కొండలు, డి గాలెయ్య, పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న సంతమాగులూరు ఏఎంసీ పాలక వర్గం

మెరుగైన వైద్య సేవలు అందించాలి

సంతనూతలపాడు, జూలై 16(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్‌వో టి.వెంకటేశ్వర్లు ఆదేశించారు. మంగళవారం ఎం.వేములపాడు పీహెచ్‌సీని సందర్శించి వైద్యులు, సిబ్బందికి పలుసూచనలు చేశారు. అనారోగ్యంతో వచ్చిన రోగులకు స్నేహపూర్వకంగా వ్యవరిస్తూ చికిత్సను అందించాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. విధుల విషయంలో అలసత్వం ప్రవర్తించకుండా సేవలందిస్తూ ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ జి.కమల, ఫార్మసీ ఆఫీసర్, ల్యాబ్ టెక్నీషియన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు



కేంద్ర ఆర్థికశాఖ మంత్రితో చంద్రబాబు, ఎంపీ మాగుంట

ఆర్థికశాఖ మంత్రిని కలిసిన సీఎం, మాగుంట

ఒంగోలు కలెక్టరేట్, జూలై 16 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిశారు. ఢిల్లీలో బుధవారం ఆర్థికశాఖ మంత్రిని కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. ఆయన ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తోపాటు పలువురు పార్లమెంట్ సభ్యులు ఉన్నారు.

అవీఇవీ

ఆగస్టు 15 నుంచి పుస్తక మహోత్సవం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ అన్సారియా

ఒంగోలు కల్చరల్, జూలై 16(ఆంధ్రజ్యోతి): విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుంచి 24వ తేదీ వరకు ఒంగోలులో పుస్తక మహోత్సవం నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మయ్య, మనోహర్‌నాయుడు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం కలెక్టర్ తమీమ్ అన్సారియా తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ, గ్రంథాలయ శాఖ సంయుక్తంగా ఒంగోలులోని పీవీఆర్ ఉన్నత పాఠశాల మైదానంలో ప్రతిరోజు మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 గంటల వరకు పుస్తక ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజు సాయంత్రం సాహిత్య, సాంస్కృతిక విజ్ఞాన కార్యక్రమాలు, సైన్స్ ఎగ్జిబిషన్ వంటివి ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో నగర కమిషనర్ కోడూరి వెంకటేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు నాయక్, కార్యదర్శి ఆర్.రామకృష్ణ, ప్రరసం అధ్యక్షుడు పొన్నూరి వెంకటశ్రీనివాసులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి అలుగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వం ద్వారా సంతృప్తికరమైన ఫలితాలు

- సీనియర్ సివిల్ న్యాయాధికారి ఇబ్రహీంషరీఫ్



ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయాధికారులు, న్యాయవాదులు

ఒంగోలు కలెక్టరేట్, జూలై 16 (ఆంధ్రజ్యోతి): మధ్యవర్తిత్వం ద్వారా సరళమైన, వేగవంతమైన విధానమని, దీని ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటే ఇరువర్గాలకు సంతృప్తికరమైన ఫలితాన్ని ఇస్తుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ న్యాయాధికారి షేక్ ఇబ్రహీం షరీఫ్ పేర్కొన్నారు. బుధవారం ఒంగోలులోని జిల్లా న్యాయస్థానం నుంచి సీవీఎన్ రీడింగ్ రూం వరకు ఆయన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయాధికారి ఇబ్రహీం షరీఫ్ మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసు పరిష్కరించుకోవడం ద్వారా న్యాయస్థానాల్లో చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి పొందవచ్చన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు భాస్కరరావు మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా సమస్యల పరిష్కారానికి న్యాయవాదులు సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు అయినాబత్తిన సుబ్బారావు, సిరిగిరి సరళ, దేవకుమారి, అదనపు ప్రభుత్వ న్యాయవాది బోడపాటి వెంకట శివరామకృష్ణ ప్రసాద్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ గొల్లకారం రవిశంకర్, డిప్యూటీ లీగల్ ఎయిడ్‌డిఫెన్స్ కౌన్సిల్ పి. వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన దేవదాయ భూముల కౌలు వేలం

నాగులుప్పలపాడు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : నాగులుప్పలపాడులోని శ్రీరామేశ్వర, వేణుగోపాలస్వామి దేవస్థానాల భూములకు దేవదాయశాఖ అధికారులు బుధవారం కౌలు వేలం నిర్వహించగా గ్రామస్థులు అడ్డుకున్నారు. రామేశ్వరస్వామి దేవాలయంలో ధ్వజస్తంభం కూలేందుకు సిద్ధంగా ఉందని, వేణుగోపాలస్వామి ఆలయంలో ఎలాంటి అభివృద్ధి చేయడం లేదని ఈవో సుబ్బారావు, ఇన్‌స్పెక్టర్ వేణు, ట్రస్టీ వెంకటరత్నంను వారు ప్రశ్నించారు. స్వామి వార్ల భూముల కౌలు వేలం వేసి వచ్చిన నగదు తీసుకొని వెళుతున్నారే తప్ప ఆలయాల అభివృద్ధి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఆయా దేవస్థానాలు అభివృద్ధి జరిగే వరకు కౌలు వేలంపాట నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దీంతో కౌలు వేలం వేలం నిలిపివేసినట్లు ఈవో సుబ్బారావు తెలిపారు.

అర్హత లేకున్నా అందలం

(5వపేజీ తరువాయి)

చీఫ్ పర్యవేక్షణలో జరుగుతుంటాయి. కానీ ఇక్కడ నిబంధనలకు విరుద్ధంగా ప్రస్తుత డీఎస్‌డీవో విధుల్లో చేరినట్లు తెలుస్తోంది. నిబంధనలు ఏమిటనగా, ప్రాథమికంగా పేపర్‌లో నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంది. తర్వాత బోర్డు, సెలక్షన్ కమిటీ పర్యవేక్షణలో, అర్హత ప్రమాణాలు, సాధించిన పతకాలు, విద్యార్హతల ఆధారంగా కోచ్‌ను నియమిస్తూ, వారికి వేతనాలపై ఫైనాన్షియల్ అనుమతులు కూడా పొందాల్సి ఉంది. ఆ తర్వాత సీనియారిటీ ఆధారంగా, సాధించిన పతకాలను పరిగణలోకి తీసుకుని చీఫ్/డీఎస్‌డీఓగా పనిచేసే అర్హత ఉంటుంది. కానీ ఇక్కడ అలాంటిదేమీ లేదని తెలుస్తోంది. బోర్డుకూ, సెలక్షన్ కమిటీకీ తెలియకుండానే డిప్యూటీ డైరెక్టర్ ఫర్ సంతకంతో పవర్ లిఫ్టింగ్ కోచ్‌గా నియమించినట్టు సమాచారం.

సహకార ఉద్యోగుల జీతాలపై కదలిక

(5వపేజీ తరువాయి)

సమర్పించేందుకు ఈనెల 20 వరకు గడువు ఉండగా ఆలోపు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగులకు జీతాలు చెల్లింపు చేయాలంటే ప్రస్తుత కలెక్టర్ ఆదేశాలతో డీసీవో ఇన్‌చార్జి బాధ్యతలలో కొనసాగుతున్న ఇందిరాదేవిని ఉన్నతాధికారులు గుర్తించి ఆ మేరకు ఆర్థికపరమైన అన్ని అంశాలకు అనుమతి ఇవ్వడమా.. లేదా ఆ స్థానంలో మరొకరిని రెగ్యులర్ డీసీవోగా నియమించడం చేయాలి. అందులో ఏ చర్య తీసకుంటారన్నది వేచి చూడాల్సిందే.

ఎండీఎం గోల్‌మాల్‌పై డైరెక్టర్‌కు నివేదిక


(5వపేజీ తరువాయి)

2,510.50 కేజీల బియ్యం ఉన్నట్లు పేర్కొనగా వాస్తవంగా 3,725 కేజీలు నిల్వ ఉన్నాయి. గుడ్లు 238 మాత్రమే ఉన్నట్లు పేర్కొనగా 1,170 అందుబాటులో ఉన్నాయి. చిక్కీ ప్యాకెట్లు 786 మాత్రమే ఉన్నట్లు పేర్కొనగా 889 ఉన్నాయి. మధ్యాహ్న భోజనం బియ్యం, గుడ్లు, చిక్కీలు అమ్మగా వచ్చిన రూ.2 లక్షలు హెచ్‌ఎం బ్యాంకు ఖాతాలో ఉన్నట్లు గుర్తించారు. మధ్యాహ్న భోజనంలో బియ్యం రోజూ తక్కువగా ఇచ్చేదని కుకింగ్ ఏజెన్సీ నిర్వాహకురాలు సౌజన్య తెలిపారు. విద్యార్థులకు తగ్గించి ఇచ్చి బియ్యం, గుడ్లు, చిక్కీలు బహిరంగంగా మార్కెట్లో విక్రయించగా వచ్చిన మొత్తాన్ని తన సొంత ఖాతాలో ఉంచి విద్యార్థుల సంక్షేమానికి వినియోగిస్తున్నట్లు హెచ్‌ఎం స్వయంగా అంగీకరించారు. హెచ్‌ఎం విధి నిర్వహణలో ఉన్నతాధికారులను తప్పుదారి పట్టించినట్లుగా స్పష్టంగా తెలుస్తోందని ఆ నివేదికలో పేర్కొన్నారు. దీనిపై తగు చర్యలు తీసకోవాలని ఆ నివేదికలో కోరారు.

సహకారశాఖ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి

ఒంగోలు కలెక్టరేట్, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : స్థానిక కలెక్టరేట్‌లో ఉన్న సహకార శాఖ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఏపీ వ్యవసాయ పరపతి సహకార సంఘాల ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కాలం సుబ్బారావు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లో పనిచేసే సహకార శాఖ ఉద్యోగులు భిక్షాటన చేశారంటే సిగ్గుపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా కనీసం జీతాల సమస్యను కూడా పరిష్కరించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఉద్యోగుల జీతాలు చెల్లించాలని ఆయన కోరారు.

విద్యార్థుల అభ్యసనపై ప్రత్యేక దృష్టి




ప్రాథమిక పాఠశాలల్లో రోజూ వివిధ అంశాలపై

పిల్లలతో డ్రిల్లింగ్ తప్పనిసరి

దానికి సంబంధించిన షెడ్యూల్ విడుదల

ఒంగోలు విద్య, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసనంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు పలు అంశాలను తప్పనిసరి చేసింది. 2025-26 విద్యా సంవత్సరపు ప్రాథమిక స్థాయి అకడమిక్ క్యాలెండర్‌లో వివిధ అంశాలను జోడించింది. ప్రధానంగా విద్యార్థుల్లో గణిత బోధనలో చతుర్విక ప్రక్రియపై దృష్టి పెట్టారు. ప్రాథమిక స్థాయిలో గణితం పీరియడ్‌లలో మొదటి ఐదు నిమిషాలు తరగతి వారీగా గణితం పట్టికల డ్రిల్లింగ్‌ను ప్రతిరోజూ చేయించాలి.



- వారంలోని రోజులు, నెలల పేరు, సంవత్సరం పేర్లు, దిశలు, మూలాలు, తిథులు, నక్షత్రాలు, రాసులు, రుతువులు, ప్రతిరోజూ సాయంత్రం డ్రిల్లింగ్ నిర్వహించాలి.
- ప్రతిరోజూ మౌఖిక గణిత సాధన చేయించాలి
- 1నుంచి 5 తరగతులకు నో బ్యాగ్‌డే రోజు పేపర్ కటింగ్‌లు, క్లైమోడలింగ్, డ్రాయింగ్, పాటలు, నృత్యం, తోటపని మొదలైన కార్యకలాపాలను నిర్వహించాలి.
- భాషా పీరియడ్‌లలో ప్రతిరోజూ మంచి చేతిరాత ప్రాక్టిస్ చేయించాలి.
- గూగుల్ రూడ్ అలాంగ్ యాప్‌ను ఉపయోగించి ఇంగ్లీషు పీరియడ్‌లలో వారంలో రెండుసార్లు వినడం, మాట్లాడటం కోసం ఇంగ్లీషు లాంగ్వేజ్ ల్యాబ్ కార్యకలాపాలను ప్రత్యేకంగా నిర్వహించాలి.
- ప్రదర్శన కార్యకలపాలను నిర్వహించాలి. ఇచ్చిన సిలబస్ ప్రకారం కవితలు, కథలు చెప్పడం నిర్వహించాలి
- విద్యార్థుల్లో బాషా నైపుణ్యాన్ని, గణితంను పెంపొందించడం లక్ష్యంగా ప్రాథమిక పాఠశాలల్లో ఈ అంశాలన్నింటిని తప్పని సరి చేశారు.

టీచర్ హ్యాండ్‌బుక్స్ పంపిణీ ప్రారంభం


పుస్తకాలను పరిశీలిస్తున్న డీఈవో కిరణ్‌కుమార్

ఒంగోలు కలెక్టరేట్, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్, మునిసిపల్, ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఎస్సీఈఆర్టీ ద్వారా టీచర్ హ్యాండ్‌బుక్‌లను తయారు చేయించింది. జిల్లాకు 53,510 బుక్స్ వచ్చాయి. పాఠశాలల్లో 1, 2 తరగతులు బోధిస్తున్న టీచర్లకు తెలుగు, ఇంగ్లీషు, గణితం, 3, 4, 5 తరగతులకు బోధిస్తున్న టీచర్లకు తెలుగు, ఇంగ్లీషు, గణితం, పరిసరాల విజ్ఞానం, 6, 7 తరగతులకు బోధిస్తున్న టీచర్లకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, గణితం, జనరల్ సైన్స్, సాంఘికశాస్త్రం, 8, 9, 10 తరగతులకు బోధిస్తున్న టీచర్లకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, గణితం, ఫిజికల్ సైన్స్, బయాలాజికల్ సైన్స్ సాంఘిక శాస్త్రం సబ్జెక్టులకు సంబంధించిన హ్యాండ్‌బుక్‌లను అందజేస్తున్నారు. జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డులో భద్రపర్చిన ఈ టీచర్ హ్యాండ్ బుక్స్‌పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ బుక్స్‌ను మండలవిద్యాధికారులకు చేరుస్తున్నారు. మండల విద్యాధికారులు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు సెక్షన్లను పరిగణనలోకి తీసుకొని ఈబుక్స్‌ను సంబంధిత హెచ్‌ఎంలకు అందజేస్తారు. డైట్ అధ్యాపకుడైన డీఈవో కిరణ్‌కుమార్ టీచర్ హ్యాండ్‌బుక్స్‌ను పరిశీలించారు. తరగతి గదిలో బోధనకు టీచర్లకు ఈ హ్యాండ్ బుక్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని డీఈవో చెప్పారు. తరగతి గదిలో మెరుగైన బోధనకు ఉపాధ్యాయులు ఈ బుక్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ బుక్స్‌ను బుధవారం డీఈవో పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

నేడు ఒంగోలు ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలకు కౌన్సెలింగ్

ఒంగోలు విద్య, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం(ఆర్జీయూకేటీ) ఒంగోలు ట్రిపుల్‌ఐటీలో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేసేందుకు రెండవ విడత కౌన్సెలింగ్ గురువారం నూజివీడు ట్రిబుల్ ఐటిలో జరుగుతుంది. ఒంగోలు ట్రిపుల్‌ఐటీలో 1010 సీట్లకు మొదటి విడత కౌన్సెలింగ్‌లో 827 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. రాష్ట్రంలో ఏ ట్రిబుల్ ఐటీలో లేని విధంగా అత్యధికంగా 183 సీట్లు ఇక్కడే మిగిలిపోయాయి. ఈ సీట్లను భర్తీ చేసేందుకు గతంలో ధరఖాస్తు చేసి సీట్లు రాక మిగిలిపోయిన వారిలో మెరిట్ విద్యార్థులను రెండవ విడత కౌన్సెలింగ్‌కు ఎంపిక చేశారు. ఆ జాబితాలోని విద్యార్థులు గురువారం నూజివీడు ట్రిపుల్‌ఐటీలో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలి. ఒంగోలు ట్రిపుల్‌ఐటీ పీయూసీ కోర్సులో చేరిన వారికి రెండేళ్లపాటు నూజివీడు ట్రిపుల్‌ఐటీలోనే తరగతులు నిర్వహిస్తారు.

పోలీస్ స్టేషన్లకు ఆల్ ఇన్ వన్ కంప్యూటర్లు



కంప్యూటర్లను అందజేస్తున్న ఎస్పీ దామోదర్

ఒంగోలు క్రైం, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పోలీస్ స్టేషన్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకునేందుకు ఆల్‌ఇన్-వన్ కంప్యూటర్లు అందజేస్తున్నట్లు ఎస్పీ ఏఆర్ దామోదర్ చెప్పారు. బుధవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అన్నీ పోలీసు స్టేషన్లకు 176 ఆల్‌ఇన్-వన్ కంప్యూటర్లు 44 వెబ్ కెమెరాలు, 48 ప్రింటర్లను ఎస్పీ ఆయా పోలీసు స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ కంప్యూటర్లలో సీసీటీఎన్ఎస్‌కి అవసరమైన అన్నీ అప్లికేషన్లు ఉన్నాయన్నారు. తద్వారా కేసుల దర్యాప్తు వేగవంతం అయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపుఎస్పీ కే నాగేశ్వర రావు, ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మహిళాపోలీస్ స్టేషన్ డీఎస్పీ రమణకుమార్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర రావు, ఐటీకోర్ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్, ఆయా సస్పెన్షన్

కంభం, జూలై 16 (ఆంధ్రజ్యోతి): కంభం మండలం లింగోజీపల్లి గ్రామానికి చెందిన లక్షిత్ అనే రెండున్నర సంవత్సరాల బాలుడు ఈనెల 8వ తేదీన అంగన్‌వాడీ కేంద్రం నుంచి అదృశ్యమై పొలాల్లో శవమై కనిపించారు. అంగన్‌వాడీ టీచర్ గోవిందమ్మ, ఆయా క్రిష్ణకుమారి నిర్లక్ష్యమే కారణంగా తేలడంతో కలెక్టర్ తమీమ్ అన్సారియా బుధవారం రాత్రి టీచర్, ఆయాను సస్పెండ్ చేశారు. బాలుడి అదృశ్యం, మృతిచెందిన విషయంలో అంగన్‌వాడీ కేంద్రం సిబ్బందిపై తీవ్ర విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఈవిషయంపై డైరెక్టర్ సువర్ణ విచారణ చేపట్టి కలెక్టర్‌కు నివేదికను సమర్పించడంతో ఆ ఇద్దరినీ సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

సెల్‌ఫోన్ రిపేరులో ఉచిత శిక్షణ

ఒంగోలు నగరం, జూలై 16(ఆంధ్రజ్యోతి): సెల్‌ఫోన్ రిపేరు, సర్వీసులో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు రూడ్‌సెట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25వ తేదీ నుంచి నెల రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రామీణ ప్రాంత యువత అర్హులని, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు కలిగి ఉండాలని పేర్కొన్నారు. శిక్షణ కాలంలో వసతి, భోజనం ఉచితంగా కల్పిస్తారని, అభ్యర్థులు వారు తమ వివరాలను 8309915577 సెల్‌నంబరు ద్వారా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

కాల్వ పోరంబోకు ఆక్రమణ


కాల్వను ధ్వంసం చేసి అడ్డంగా పాతిన కర్రలు


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

రైతులకు ఇక్కట్లు

చోద్యం చూస్తున్న అధికారులు

తహసీల్దార్‌కు బాధితుల ఫిర్యాదు

బేస్తవారపేట, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : కంభం చెరువు ఆయకట్టు కింద పంట పొలాల కాలువ గట్లపై నడుచుకుంటూ రైతులు వ్యవసాయం సాగిస్తూంటారు. అయితే ఇక్కడ పరిస్థితి చూస్తే ఆశ్చర్యం కలుగకతప్పదు. ఎందుకంటే రైతులను ఇతరులను వెళ్లనీయకుండా రోడ్డుకు కంచె వేశారు. బేస్తవారపేట మండలం నేకునాంబాద్ పంచాయతీ చింతలపాలెం రెవెన్యూ ఇలాకాలోని కంభం చెరువు కట్ట కింద సర్వే నెంబర్ 302లో ప్రభుత్వ కాల్వ పోరంబోకు స్థలంగా రికార్డులో నమోదై ఉంది. ఈ కాల్వ గట్టు స్థలం నుంచే వెనుక వైపు గల రైతులు ట్రాక్టర్లు, ఇతర రాకపోకలు సాగిస్తున్నారు. అంతేగాక ఈ కాల్వ గట్టు నుంచి వెళ్తేనే వెనుక ఉన్న శ్మశానానికి చేరేది. ఈ కాల్వ గట్టు స్థలం తనదంటూ ఒకరు ఏకంగా ఎక్స్‌కవేటర్‌తో చదును చేసి ప్రధాన రోడ్డు వద్ద కర్రలతో అడ్డుకట్టు వేశారు. దీంతో రైతులు రాకపోకలు సాగించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాక సర్వే నెంబర్ 38-1బీలో 38 సెంట్ల శ్మశాన స్థలానికి కేటాయించగా సాదుమావీధి, సత్యమ్మ గుడి వధిలోని ప్రజలు ఇక్కడ అంత్యక్రియలు చేస్తుంటారు. ఇప్పుడు దారిలేకపోవడంతో వెళ్లలేకపోతున్నారు. ఈ కాలువ నుంచి కంభం చెరువు నీరు కొంత ఆయకట్టుకు పారుతుంది. కాలువ పూడ్చివేయడంతో మరి కొందరు రైతులు ఆందోళన పడుతున్నారు. తప్పని పరిస్థితిలో వెనుక వైపు గల రైతులు కొందరు ఈస్థలంలో నుంచి వారి పొలాలకు వెళ్తుంటే కంచె వేసిన వక్తులు అడ్డగిస్తున్నారు. దీంతో బుధవారం ఆ ప్రాంతానికి చెందిన రైతులు, ప్రజలు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని లేదంటే మా భూములు బీడు భూములుగా మారుతాయనిచ శ్మశానానికి వెళ్లి అంత్యక్రియలు ఏలా చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్ జితేంద్రకు వినతిపత్రం అందజేశారు.

కుమార్తెను హత్య చేసిన తల్లిదండ్రులు

ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు యత్నం

ప్రేమ వ్యవహారమే కారణం?

ఒంగోలు క్రైం, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : కుమార్తెను హత్య చేసిన తల్లిదండ్రులు ఆపై ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు యత్నించారు. ఈ సంఘటన ఒంగోలు నగరం మంగమూరు రోడ్డులోని జర్నలిస్ట్ కాలనీ 1వ లైన్‌లో బుధవారం జరిగింది. ఇష్టం లేని పెళ్లిని చేసుకునేందుకు ఆమె నిరాకరించడంతో తల్లితండ్రులు ఆ యువతిని హత్య చేశారు. అందిన సమాచారం మేరకు... జర్నలిస్ట్ కాలనీలో ఉండే పల్నాటి తనుషా(23) ఓ యువకుడిని ప్రేమించింది. తల్లిదండ్రులు రమేష్, లక్ష్మీ మాత్రం ఆమెకు వివాహ సంబంధాలు చూస్తున్నారు. ఈ క్రమంలో 'మీరు చూసే సంబంధాలు వద్దు' అంటూ తనుషా తేల్చి చెప్పింది. మంగళవారం రాత్రి రమేష్ ఫోన్ ఇవ్వాలని తనుషాను అడిగాడు. ఆమె నిరాకరించడంతో కోపోద్రిక్తుడై కుమార్తెపై దాడికి దిగాడు. అదే సమయంలో ఆమెను మంచం మీద పడవేసి గొంతు నులుముతుండగా, ఆ సమయంలో తల్లి లక్ష్మీ కాళ్లు గట్టిగా పట్టుకుంది. ప్రాణంపోయాక వదిలేశారు. అనంతరం తమ కుమార్తె ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందిందని బుధవారం ఉదయం ప్రచారం చేశారు. ఈమేరకు విచారణ చేపట్టిన పోలీసులు అనుమానించి తల్లిదండ్రులను విచారించగా హత్య చేసినట్లు అంగీకరించినట్లు తెలిసింది. వీఆర్‌వో ఫిర్యాదు మేరకు తాలుకా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


తనూషా మృతదేహం

గిరిజన రైతులకు డ్రోన్ స్ప్రేయింగ్ మిషన్ పంపిణీ

సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను అందజేస్తున్న ప్రభుత్వం

టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు

ఎర్రగొండపాలెం జూలై 16 (ఆంధ్రజ్యోతి) : గిరిజనులకు వ్యవసాయ యంత్రాలను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తోందని టీడీపీ వైపాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు చెప్పారు. మండలంలోని పాలుట్ల గిరిజన గూడెంలో సామాజిక అద్దె సెంటరు రైతులకు 90శాతం సబ్సిడీతో రూ.10 లక్షల విలువైన డ్రోన్ స్ప్రేయింగ్ మిషన్‌ను ఆయన గణపతి నాయక్, బస్సే నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ వ్యవసాయ కార్యాలయ ఆవరణలో డ్రోన్ స్ప్రేయింగ్ మిషన్‌తో తక్కువ కాలంలో గిరిజన రైతులు సాగు చేసిన పంటలకు డ్రోన్ స్ప్రేయింగ్ మిషన్‌తో క్రిమిసంహారక మందులు స్ప్రే చేసి పంటలను కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు, ఏడీఏ వెంకట రమణ, ఏవో నీరజ, గిరిజన నాయకులు చెవుల అంజయ్య పాల్గొన్నారు.


డ్రోన్‌ను అందజేస్తున్న ఎరిక్షన్‌బాబు

ఒంగోలులో నేవీ హెలీకాప్టర్

ఒంగోలు పోలీసు కళాశాల గ్రౌండ్‌లోని హెలీప్యాడ్‌పై బుధవారం ఉదయం ఓ నేవీ హెలీకాప్టర్ దిగింది. మార్గ మధ్యలో ఆయిల్ సమస్య తలెత్తడంతో అక్కడ ల్యాండ్ అయ్యింది. ఆయిల్ నింపుకున్న తరువాత తిరిగి గమ్య స్థానానికి వెళ్లింది.ఈ సందర్భంగా ప్రజలు నేవీ హెలీకాప్టర్‌ను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

-ఒంగోలు క్రైం, ఆంధ్రజ్యోతి



రూ.58 లక్షల విలువైన పురుగు మందుల అమ్మకాలు నిలిపివేత

పెద్దారవీడు మండలంలో దుకాణాలను తనిఖీ చేసిన సెంట్రల్ స్క్వాడ్ అధికారుల బృందం


రికార్డులను తనిఖీ చేస్తున్న సెంట్రల్ స్క్వాడ్ అధికారి శ్రీనివాసులు

పెద్దారవీడు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ కమిషనర్ అనుమతించిన ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు లేని వివిధ పురుగుమందుల అమ్మకాలను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు సెంట్రల్ స్క్వాడ్ అధికారి టి.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని కుంటలో బుధవారం పురుగు మందులు, విత్తనాలు, ఎరువుల దుకాణాలను నెల్లూరు విజిలెన్స్ సీఐ షేక్ సుబానీ, జిల్లా సాంకేతిక వ్యవసాయాధికారి వేణుగోపాల్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. స్టాక్ రిజిష్టర్‌లోని వివరాలకు, గోడౌన్‌లో ఉన్న స్టాక్ రిజష్టర్‌లో ఉన్న వివరాలను పరిశీలించారు. ఎరువుల ఇన్‌వాయిస్‌లకు, రైతులకు ఇచ్చిన బిల్లులను పరిశీలించారు. రాష్ట్ర కమిషనర్ అనుమతి పత్రాలు లేని కారణంగా రూ.58.28లక్షల విలువవైన 12,427 కేజీల పురుగు మందుల విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశామని స్క్వాడ్ అధికారి చెప్పారు. డీలర్లందరూ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను చట్టాలకు లోబడి మాత్రమే విక్రయించాలన్నారు. వీరి వెంట మార్కాపురం ఏడీఏ బాలాజీనాయక్, ఏవో ఎస్. లక్ష్మీ నారాయణ, ఏఈవో సునీల్ నాయక్ తనిఖీల్లో పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ఏడీఏ బాలాజీనాయక్


తనిఖీలు చేస్తున్న ఏడీఏ

మార్కాపురం రూరల్, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : ఎరువులు, విత్తనాల షాపుల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఏడీఏ బాలాజీ నాయక్ హెచ్చరించారు. పట్టణంలోని పురుగు మందులు, విత్తనాల షాపులలో బుధవారం రాష్ట్ర స్థాయి బృంద సహాయ వ్యవసాయ సంచాలకులు టి శ్రీనివాసరావు, ఏడీఏ బాలాజీ నాయక్, ఏవో బుజ్జిబాయిలు కలిసి తనిఖీలు నిర్వహించారు.

అనుమతిలేని విత్తనాల అమ్మకం నిలుపుదల

త్రిపురాంతకం : త్రిపురాంతకంలోని విత్తన దుకాణంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. బస్టాండ్ ఎదురుగా ఉన్న బాలాజీ సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణాన్ని తనిఖీ చేసిన సమయంలో రూ.6,67,800 విలువైన విత్తనాల అమ్మకం నిలుపుదల చేశారు. ఈ తనిఖీల్లో ఏడీఏ టి. శ్రీనివాసరావు, విజిలెన్స్ సీఐ సుభాని టెక్నికల్ ఏవో వేణు, వ్యవసాయాధికారి సంగమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

శిథిలావస్థలో భవనాలు..

భయం గుప్పిట్లో విధులు..!

కూలే దశలో ఒంగోలులోని ఎన్నెస్పీ కార్యాలయం ● సొంత ఆస్తులు లీజుకు.. ఊడిపోయే గోడల మధ్య ఉద్యోగాలు
నిధులు లేక నిలిచిన నూతన భవన నిర్మాణం ● రూ.6కోట్లు కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదన ● 'ఆంధ్రజ్యోతి ఫోకస్'లో వెలుగుచూసిన భవనాల దుస్థితి

ఒంగోలు కార్పొరేషన్, జూలై 16 (ఆంధ్రజ్యోతి): ఎన్నెస్పీ శాఖకు సొంత ఆస్తులకు కొదువ లేదు. కళ్ళ ముందు కోట్లు విలువ చేసే భూములు ఉన్నా, వాటిని


పిల్లర్ల దశలోనే నూతన భవన నిర్మాణం

ఉపయోగించుకుని వినియోగంలోకి తెచ్చుకునే పరిస్థితి లేదు. దీంతో 50ఏళ్ళ క్రితం నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరుకుని పెచ్చులూడిపోయే భవనంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ప్రతిరోజు భయం గుప్పిట్లోనే ఉద్యోగాలు చేస్తున్నారు. వివరాల్లోకెళితే.. స్థానిక ఒంగోలులోని మినీస్టేడియం వెనుక వైపున ఉన్న ఎన్నెస్పీ కా


పెచ్చులూడిపోతున్న శ్లాబు

ర్యాలయానికి సమీపంలో కోట్లు విలువ చేసే భూమి ఉన్నా, దానిని గత వైసీపీ పాలనలో ఆ పార్టీ కార్యాలయానికి కట్టబెట్టారు. సుమారు 1.64 ఎకరాల భూమిని తాము ఉపయోగించుకోలేకపోవడంతో అప్పటి వైసీపీ అధికారంలో ఉండగా పార్టీ కార్యాలయం కోసం కేటాయించారు. అయితే కార్యాలయ ఉద్యోగులు మాత్రం శిథిలమైన భవనంలోనే ఏళ్ళతరబడి ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఉత్తరం వైపున పదేళ్ల క్రితం గత టీడీపీ ప్రభుత్వం హయాంలో ఎస్ఈ ఆఫీస్ కోసం అర ఎకరా స్థలంలో నూతన భవనం నిర్మాణానికి ప్రతిపాదించగా, అప్పట్లో రూ.5కోట్లుతో నిర్మాణ పనులు చేపట్టారు. సుమారు రూ. కోటి 15లక్షలతో పనులు ప్రారంభించారు. ఆ తర్వాత ఆ ప్రాజెక్టు ముగియడంతో ప్రపంచ బ్యాంకు నుంచి మంజూరు అయ్యే నిధులు నిలిచిపోవడంతో పదేళ్ళుగా పనులు ఆగిపోయాయి. దీంతో నిర్మించిన పిల్లర్లు తుప్పు పట్టి, పిచ్చి మొక్కలు మొలచి, అడవిని తలపిస్తున్నది. కాగా శిథిలభవనంలోనే ఉద్యోగాలు చేస్తుండగా కనీసం ర్యాకులు లేవు. ఐరన్ బీరువాలు లేవు. మరోవైపు కూర్చునేందుకు కనీసం కుర్చీలు కూడా లేక


బీటలువారుతున్న భవనం పిల్లర్

పోవడంతో ఫైళ్ళ భద్రత కరువైపోయింది. వర్షం వస్తే కార్యాలయంలోపలకు ఏడు అడుగుల ఎత్తులో నీరు నిలవడం, పాములు సంచరించడంతో ఉద్యోగులు భయం గుప్పిట్లో జీవిస్తున్నారు. ఇదిలా ఉంచితే ప్రస్తుతం ఆఫీసు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాల్సిన పరిస్థితి. ఈ మేరకు తాజాగా రూ.6 కోట్లుతో పనులు తిరిగి చేపట్టేందుకు కార్యాలయ ఉన్నతాధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఎన్నెస్పీ కార్యాలయ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.

జలవనరులశాఖ నూతన కార్యాలయ

ప్రారంభానికి గ్రహణం

శిథిలస్థితిలో డివిజన్ కార్యాలయం ● భయాందోళనలో ఉద్యోగులు

ఆంధ్రజ్యోతి ఫోకస్

చీమకుర్తి, జూలై16(ఆంధ్రజ్యోతి) : దాదాపు రూ.90లక్షలతో ఐదేళ్ల క్రితం నిర్మించిన చీమకుర్తి డివిజన్ జలవనరులశాఖ నూతన కార్యాలయం ప్రారంభానికి గ్రహణం పట్టింది. మరో రూ.10లక్షలు వెచ్చిస్తే ఉద్యోగులు నూతన కార్యాలయంలో విధులు నిర్వర్తించే అవకాశం ఉంది. కానీ ఈ విషయాన్ని పట్టించుకొనే నాధుడు లేక శిథిల భవనంలో బిక్కుబిక్కుమంటూ ఉద్యోగులు కార్యకలాపాలు నిర్వర్తిస్తున్నారు. వర్షం వస్తే రికార్డులు తడవకుండా ఉద్యోగులు పడుతున్న అవస్థలు అంతాఇంతా కాదు. ఇవన్నీ బుధవారం ఆంధ్రజ్యోతి నిర్వహించిన విజిట్‌లో తారసపడిన దృశ్యాలు.


జలవనరులశాఖ ఈఈ కార్యాలయం

చీమకుర్తిలోని ఎన్నెస్పీకాలనీలో జలవనరులశాఖ ఈఈ కార్యాలయం ఉంది. ఇక్కడ నుంచే చెందిన ఆ శాఖకు చెందిన ఈఈ, డీఈలు, ఏఈలు, ఇతర ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం కార్యకలాపాలు నిర్వహిస్తున్న కార్యాలయం దశాబ్దాల క్రితం నిర్మించగా పాడుపడింది. ఎపుడు కూలుతుందో తెలియని పరిస్థితుల్లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.90లక్షల ప్రపంచబ్యాంకు నిధులతో పక్కనే నూతన కార్యాలయం నిర్మాణం చేపట్టారు. తదుపరి వైసీపీ అధికారంలోకి రావటం, మిగతా పనులకు నిధులు మంజూరు చేయకపోవటంతో ఐదేళ్ల


ప్రారంభానికి నోచుకోని నూతన కార్యాలయం

కాలంలో ప్రారంభానికి నోచుకోలేకపోయింది. దీంతో కొత్తగా నిర్మించిన భవనం కూడా చిల్లచిట్ల మధ్య అనాధగా మిగిలిపోయింది. ఆకతాయిల చేష్టలతో కిటికీల అద్దాలు తదితర సామగ్రి సైతం ధ్వంసమైంది. కూటమి ప్రభుత్వం కార్యాలయం ప్రారంభానికి అవసరమైన నిధులు మంజూరుకు ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు.

నిధులు కోసం నివేదించాం
- దివాకరరావు, ఈఈ, జలవనరులశాఖ

జలవనురలశాఖ నూతన కార్యాలయం నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు కోసం ఉన్నతాధికారులకు నివేదించాం. మండలపరిషత్ నిధులు అయినా మంజూరు చేయాలని ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లాం.

గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలి

ఎమ్మెల్యే దామచర్ల
ఉలిచి పంచాయతీ కార్యదర్శి తీరుపై అసహనం
పలు గ్రామాల్లో సుపరిపాలను తొలిఅడుగు

ఒంగోలు(రూరల్), జూలై16 (ఆంధ్రజ్యోతి): "ఉలిచి గ్రామ పంచాయతీలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. పంచాయతీ కార్యదర్శిగా ఏమి చేస్తున్నావు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తోంది" అంటూ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ హెచ్చరించారు. బుధవారం ఒంగోలు మండలం ఉలిచి, బీవీపాలెం, దేవరంపాడు ఎస్సీకాలనీ పంచాయతీ, దేవరంపాడు, గుండాయిపాలెం గ్రామాల్లో జరిగిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. మొదటగా ఉలిచి గ్రామంలో పర్యటించిన ఆయన రోడ్లపై చెత్తాచెదారం, పారిశుధ్యం అధ్వానంగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. దీంతో గ్రామ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడుతూ పారిశుధ్యం ఇంత అధ్వానంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలు గ్రామాల్లో పర్యటించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అరంతకం బొద్దులూరివారిపాలెంలో పర్యటించిన ఎమ్మెల్యే దామచర్లకు చప్పిడి శేషయ్య మాట్లాడుతూ గ్రామంలో నుంచి ఉలిచి చెక్


ఉలిచిలో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

డ్యామ్ వరకు తారురోడ్డు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేయాలని కోరారు. జగనన్న కాలనీలో మూడు ఇళ్లు మాత్రమే నిర్మించారని, మిగిలిన స్థలాలు పేదలకు మంజూరు చేయాలన్నారు.

డ్వాక్రా నిధులు స్వాహా చేశారు..

దేవరంపాడు ఎస్సీ గ్రామ పంచాయతీలో జరిగిన సుపరిపాలన తొలిఅడుగులో ఎమ్మెల్యే జనార్దన్ పాల్గొని గ్రామంలోని సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు డ్వాక్రా గ్రూపు మహిళలు తమ గోడు వెళ్లబోసుకున్నారు. పాత బుక్‌కీపర్ వడ్డీతో కలిపి రూ.50లక్షలు స్వాహా చేశారంటూ ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే డీఆర్‌డీఏ పీడీతో ఫోన్ చేసి మాట్లాడారు. వెంటనే రికార్డులు తనిఖీ చేసి నిధులు రికవరీ చేసి కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

అమ్మకు వందనం రాలేదు..

గుండాయపాలెంలోని మత్స్యకార విద్యార్థులకు అమ్మకువందనం నగదు బ్యాంక్ ఖాతాలకు జమకాలేదంటూ ఎమ్మెల్యే దామచర్లకు గ్రామస్థులు విన్నవించుకున్నారు. వెంటనే ఆయన సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు. గ్రామంలో వీధి దీపాలు వెలిగేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు జి.శ్రీనివాసులు, నలమోతు బాల గంగాధర్, వలేటి రాంబాబు, పటాన్‌హనీఫ్ ఖాన్, పిల్లుట్ల సుధాకర్, చుంచు శేషయ్య, వై.నరసింహారావు, వై.వెంకటశేషయ్య, చుంచు శింగయ్య, నన్నపనేని వెంకట్రావు, యర్రా అంజయ్య, చుంచు రామాంజనేయులు, కాటి అంజియ్య, చప్పిడి శేషయ్య, గల్లా సురేష్, అనుదీప్, యార్లగడ్డ అశోక్, కొక్కెలగడ్డ ప్రభాకర్, కొక్కెలగడ్డ కోటేశ్వరరావు, కొమ్ము చంటి, కనుమూరి ఏలియా, అంగా నాగేంద్రం, శింగోతు మామయ్య, శింగోతు వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, ముప్పవరపు శ్రీనివాసరావు, మాలంపాటి యానాదినాయుడు, గద్దె వెంకటకృష్ణ, పాలేటి ప్రభాకర్, పులిచర్ల మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాన్ ఎవరెట్ క్లాకు నివాళి

ఒంగోలు కార్పొరేషన్, జూలై 16 (ఆంధ్రజ్యోతి): తెలుగు బాప్టిస్ట్ మిషనరీ సేవకులు డాక్టర్ జాన్ ఎవరెట్ క్లా దొర సంస్మరణ సభ బుధవారం స్థానిక తూర్పు క్రిస్టియన్‌పాలెం యూత్ అసోసియేషన్ (ఈసీవైఏ) ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాలులో నిర్వహించారు. కేక్ కట్ చేసి క్లా దొరను స్మరించుకున్నారు. కార్యక్రమంలో తేళ్ళ శాంసన్‌రాకేష్, ఏసుపాదం, తేళ్ళ కింగ్, వై.సుధాకర్ పాల్గొన్నారు.


మురళీకృష్ణతో కేక్ కట్ చేయిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

సేవా కార్యక్రమాలు కొనసాగించాలి

ఒంగోలు(రూరల్), జూలై16(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పారిశ్రామికవేత్త, కమ్మవారి సేవా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ జన్మదిన వేడుకలు బుధవారం ఒంగోలులోని బృందావన కల్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు మురళీకృష్ణను గజమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ముఖ్యఅతిథిగా హాజరై మండవ మురళీకృష్ణతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మురళీకృష్ణ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. అలాగే పలువురు ప్రముఖులు మురళీకృష్ణను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి శీతారామయ్య, మాజీ మునిసిపల్ చైర్మన్‌లు యక్కల తులసీరావు, మంత్రి శ్రీనివాసరావు, టీడీపీ నేత చుంచు శేషయ్య, డాక్టర్ గుండవరపు రాఘవ, డాక్టర్ మండవ కమలా సుభాష్, ఎఎంసీ మాజీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, ఆలా హనుమంతరావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, మారెళ్ల సుబ్బారావు, శివం ఫౌండేషన్ శ్రీహరి, పావులూరి పద్మ, మండవ లావణ్య, బొడ్డపాటి వెంకట్, నల్లూరి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గుండ్లకమ్మ నుంచి సాగునీరు విడుదల చేయాలి

మద్దిపాడు, జూలై 16(ఆంధ్రజ్యోతి): గుండ్లకమ్మ రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువలకు సాగునీరు అందించాలని వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రం రైతు సంఘం అధ్యక్షుడు అబ్బూరి శేషగిరిరావు, తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు రావి ఉమామహేశ్వరరావు, కాకర్ల విజయ్‌కుమార్ బుధవారం జిల్లా అధికారులను కలిసి విన్నవించారు. రైతులు జామ తోటలకు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల గుండ్లకమ్మ కాలువలకు సాగునీరు విడుదల చేసి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

క్విస్‌లో ఐఈఈఈ సీనర్జీ-25

ఒంగోలు విద్య, జూలై 16 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఐఈఈఈ సినర్జీ-25ను ఘనంగా నిర్వహించారు. ఐఈఈఈ సొసైటీలో విద్యార్థులు


విద్యార్థులతో నిర్వాహకులు

భాగస్వాములుగా ఉంటారు. ఇప్పటి వరకు ఈ సొసైటీ చైర్మన్‌గా వ్యవహరించిన విద్యార్థి చదువు పూర్తి చేసుకొని వెళ్తున్నారు. ఈనేపథ్యంలో ప్రస్తుతం ఇంజనీరింగ్ నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వైవీ.హనుమంతరావు మాట్లాడుతూ ఐఈఈఈ విభాగం ప్రాజెక్టులు, పేపర్ పబ్లిషింగ్ తదితర అంశాలకు ఎంతగానో ఉపయోగమన్నారు. కౌన్సిలర్ సీహెచ్.హిమబిందు ఎన్నికైన స్టూడెంట్ వలంటీర్లను పరిచయం చేశారు. కార్యక్రమంలో హెచ్‌వోడీలు బుజ్జిబాబు, జీఎల్‌వీ.ప్రసాద్, సెంథిల్, సునీత పాల్గొన్నారు.

రేపు ఎంపీ మాగుంట రాక

ఒంగోలు కలెక్టరేట్, జూలై 16 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి శుక్రవారం నగరంలో జరిగే పలు కార్యక్రమాలకు హాజరుకానున్నారు. ఉదయం 7.30 గంటలకు స్థానిక రామ్‌నగర్‌లోని మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఉదయం 8గంటలకు సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో కలిసి పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక మాగుంట కార్యాలయంలో రైల్వే బ్రిడ్జిలు, స్టేషన్ల అబివృద్ధి పనుల పురోగతిపై రైల్వే అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. అనంతరం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

పల్లెల ప్రగతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

● ఎమ్మెల్యే బీఎన్

చీమకుర్తి, జూలై16(ఆంధ్రజ్యోతి) : పల్లెసీమల ప్రగతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్ తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం పడమటి నాయుడుపాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎన్, మాజీ సర్పంచ్ కూరాకుల కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నం ప్రసాద్, గొట్టిపాటి రాఘవరావు, ఇస్తర్ల ఏడుకొండలు, కూనంనేని లోకేష్, కాట్రగడ్డ రమణయ్య, కురుగుంట్ల శ్రీనివాస రెడ్డి, తిరుపతిస్వామి, అలుగండ్ల శ్రీనివాసరెడ్డి, తొరటి రోశయ్య, మన్నం శేషయ్య, బ్రహ్మరెడ్డి, చందు, సుబ్బారెడ్డి, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.


పి.నాయుడుపాలెంలో కరపత్రాన్ని అందచేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ఎమ్మెల్యే బీఎన్‌ను కలిసిన సొసైటీల కమిటీ సభ్యులు

సంతనూతలపాడు/మద్దిపాడు/నాగులుప్పలపాడు: మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఈనెల 27న నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం చేయనుంది. దీంతో కమిటీ సభ్యులు బుధవారం ఒంగోలులో ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్‌ను కలిసి బొకే అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మన్నం ప్రసాద్‌రాజేశ్వరి, వైస్‌చైర్మన్, డైరెక్టర్లు ముచ్చు సుబ్బారావు, వడ్డెంపూడి సుశీల, మన్నం ప్రసాద్, మందపల్లి శ్రీనివాసరావు, వడ్డెంపూడి శ్రీనివాస రావు, గడ్డం రవి, బత్తుల వాసుదేవరావు కలిసి తొలి ఆహ్వానపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు.

- ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్‌ను పేర్నమిట్ట సొసైటీ డైరెక్టర్లు పత్తిపాటి శ్రీనివాసరావు, అట్లూరి బ్రహ్మయ్య ఎమ్మెల్యే బీఎన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, నాయకులు పాల్గొన్నారు.

- ఓబన్నపాలెం, ఉప్పుగుండూరు సొసైటీల కమిటీ సభ్యులు ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను ఒంగోలులో మర్యాదపూర్వకరంగా కలిశారు. కమిటీ అధ్యక్షులు మండవ ఆంజనేయులు, కాట్రగడ్డ చంద్రబాబు, సభ్యులు ఈదర రాజా, భీమవరపు వెంకటేశ్వరు,పెంట్యాల శ్రీనివాసరావు ఎమ్మెల్యేకు బొకే అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మనోజ్‌కుమార్, ప్రధానకార్యదర్శి కాకర్ల లక్ష్మీవరప్రసాద్, ఓబన్నపాలెం సర్పంచ్ పోలినేని వెంకటేశ్వర్లు, ఆడిటర్ మండవ విజయ్‌కుమార్, ఒమ్మెవరం అధ్యక్షుడు కొమ్మాలపాటి సురేష్, ఎంపీటీసీ మున్నంగి వెంకట్రావు, కనగాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మ్యాజిక్ స్లేట్లు పంపిణీ

ఒంగోలు విద్య, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలు కేంద్రీయ విద్యాలయంలో బుధవారం మ్యాజిక్ స్లేట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభలో ప్రిన్సిపాల్ మనీష్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నూతన అభ్యసన పద్ధతులను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. రిమ్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.శ్రీదేవి, దంత వైద్యులు దేదేవి ముఖ్యఅతిథులుగా హాజరై 1వ తరగతి చదువుతున్న 120 మంది విద్యార్థులకు ఈ మ్యాజిక్ స్లేట్స్‌ను అందజేశారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో అబ్దుల్‌హఫీజ్, రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి ర్యాలీని విజయవంతం చేయాలి

ఒంగోలు కలెక్టరేట్, జూలై 16 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో పవిత్ర యాదవ వీరుల జ్ఞాపకార్థం లక్ష కిలోమీటర్ల రెజంగ్లా కలశయాత్ర ర్యాలీ గురువారం ఉదయం 8గంటలకు ఒంగోలు పెళ్ళూరు గంగమ్మ ఆలయం నుంచి బయలు దేరుతుందని మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బొట్లా రామారావు, జిల్లా అధ్యక్షుడు బొట్లా సుబ్బారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీలో యాదవ పెద్దలు, నాయకులు, యువకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

'జూటూరి'కి సన్మానం

ఒంగోలు కల్చరల్, జూలై 16(ఆంధ్రజ్యోతి): ఒంగోలుకు చెందిన ప్రముఖ జ్యోతిష్య, వాస్తు సిద్ధాంతి, పంచాంగకర్త డాక్టర్ జూటూరి భానుమూర్తిని అఖిల భారత బ్రాహ్మణ మహాసంఘ్ ఆధ్వర్యంలో సువర్ణ ఘంటా కంకణంతో ఘనంగా సత్కరించారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలోని కాసు కళ్యాణమండపంలో జరిగిన మహాసభలో జూటూరి భానుమూర్తి పాల్గొని పంచాంగ రచనకు సంబంధించిన అనేక విషయాలపై ప్రసంగించారు. అనంతరం మహాసంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇంద్రకంటి ప్రసాద్‌శర్మ సిద్ధాంతి, ఉపాధ్యక్షుడు, చల్లా శ్రీనివాస్ శర్మ, బుట్టే వీరభద్ర దైవజ్ఞ, తెన్నేటి శ్రీనివాస్ శర్మ, పార్వతీశ్వర శర్మ, కవితా ఫణి శర్మ సిద్ధాంతి తదితరులు భానుమూర్తిని సత్కరించారు.

అచ్యుత్ గళం అజరామరం

ఒంగోలు కల్చరల్, జూలై 16(ఆంధ్రజ్యోతి): జిల్లాకు చెందిన ప్రముఖ గాయకుడు, ఉపాధ్యాయుడు గుంజి అచ్యుత్ గళం, గానం అజరామరమని నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ పేర్కొన్నారు. గుంజి అచ్యుత్ ప్రథమ వర్ధంతిని బుధవారం స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని శక్తిసదన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్యుత్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అచ్యుత్ సతీమణి శ్రీదేవి శక్తిసదన్ మహిళా ఆశ్రమంలో భోజనాలు ఏర్పాటు చేసి నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాళం నరసమ్మ, బీరం అరుణ, ఉపాధ్యక్షురాలు మారేపల్లి సూర్యకుమారి, గుంటుపల్లి శ్రీదేవి, సీహెచ్.కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణాచార్యులుకు నివాళి

ఒంగోలు కల్చరల్, జూలై 16(ఆంధ్రజ్యోతి): ఒంగోలులో ఆయుర్వేద వైద్యునిగా డాక్టర్ పరాంకుశం సత్యనారాయణాచార్యులు అందించిన సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు. ఒంగోలు మునిసిపాలిటీ ఘోషా ఆస్పత్రి వైద్యునిగా అనేక దశాబ్దాలు సేవలు అందించిన డాక్టర్ సత్యనారాయణాచార్యులు మూడవ వర్ధంతి బుధవారం స్థానిక పేర్నమిట్టలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు అభిమానులు, కుటుంబసభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ సుదర్శన చక్రవర్తి, వేణుమాధవ్, నందకుమార్, పెద్దిశెట్టి వరలక్ష్మి తదితరులు మాట్లాడుతూ మూడు దశాబ్దాలు ఆయుర్వేద వైద్యంతో అనేక మంది పేదలకు దీర్ఘకాలిక వ్యాధులకు డాక్టర్ సత్యనారాయణాచార్యులు విశేష సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ, కస్తూరి, నారాయణం రామకృష్ణ, సరోజినీదేవి తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో కార్యాలయాలు

ఆంధ్రజ్యోతి ఫోకస్


కూలేందుకు సిద్ధంగా ఉన్న గిద్దలూరు ఇరిగేషన్ కార్యాలయం


కంభం సెక్షన్ ఆఫీసు పై కప్పు నుంచి ఊడిపడుతున్న పెచ్చులు


శిథిలావస్థకు చేరి స్లాబులో మొక్కలు పెరుగు తున్న మార్కాపురం సబ్ డివిజన్ కార్యాలయం


పాడైన పొదిలి ఉప కార్యపాలక ఇంజనీర్ కార్యాలయం

- ప్రతి గదిలో ఊడుతున్న స్లాబ్ పెచ్చులు
- కొత్త భవనాల ఊసే లేదు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు, ప్రజలు

గిద్దలూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి): గిద్దలూరులోని ఇరిగేషన్ శాఖ కార్యాలయం శిథిలావస్థకు చేరుకున్నది. కార్యాలయంలోని గదుల స్లాబ్ పెచ్చులూడి పడుతున్నాయి. దాంతో గదుల్లో కూర్చుని విధులు నిర్వహించే ఉద్యోగులు పెచ్చులు తలపై పడతాయన్న భయంతో ఆందోళనకు గురవుతున్నారు. కార్యాలయంలోని డీఈ గదితోపాటు ఏఈ గది, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది గదులన్నింటిలో కూడా ఇదే పరిస్థితి నెలకొన్నది. స్లాబ్ పెచ్చులూడి ఫ్యాన్ తిరిగితే కూడా స్లాబ్ కదిలి పెచ్చులు ఊడిపోతున్నాయని ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. సుమారు 50 ఏళ్ల కిందట ఈ భవనాన్ని నిర్మించగా ప్రస్తుతం రోడ్డు కంటే భవనం తక్కువ ఎత్తులో ఉండడంతో వర్షం వస్తే వరద కార్యాలయంలోకి వస్తున్నది. పాత భవనా న్ని కూల్చేసి కొత్త భవనాన్ని ఏర్పాటు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

వామ్మో ఇరిగేషన్ కార్యాలయం

కంభం : బ్రిటీష్ వారి కాలంలో నిర్మించిన కంభం ఇరిగేషన్ కార్యాలయం వర్షాలు పడితే కారుతుండడంతో దశాబ్దం క్రితం పై పెంకులు తీసేసి స్లాబ్‌ను నిర్మించారు. అయినా గోడలు బీటలువారాయి. ఇక మిగిలిన సిబ్బంది, రికార్డులు దాచిన సెక్షన్ ఆఫీసు గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరి పైకప్పు పెచ్చులూడి సిబ్బందిపై పడుతుండడంతో ఆగదికి తాళం వేసినట్లు ఏఈ శ్రీనునాయక్ తెలిపారు. 5 ఎకరాల విస్తీర్ణం కలిగిన కంభం ఇరిగేషన్ కార్యాలయం కాంపౌండ్ గోడను నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా పడగొట్టడంతో కార్యాలయంలోకి పశువులు, జంతువులు వస్తున్నాయి. ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తే కాంపౌండ్‌వాల్ నిర్మాణంతోపాటు కార్యాలయానికి మరమ్మతులు చేయిస్తామని ఏఈ శ్రీనునాయక్ తెలిపారు.

పాడైన కార్యాలయాలు

పొదిలి : పట్టణంలో ఉప కార్య పాలక ఇంజనీర్, పంచాయతీరాజ్ శాఖ, పాత నగరపంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. కొన్ని బ్రిటీష్ కాలంలో నిర్మించినవి, మరికొన్ని నాసిరకంగా నిర్మాణాలు చేయడంతో ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. చిన్నబస్టాండ్ సమీపంలో ఉన్న ఉప కార్య పాలక ఇంజనీర్ కార్యాలయం, పంచాయతీరాజ్‌శాఖ కార్యాలయాలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. ఎవరూ పట్టించుకోకపోవడంతో గోడలపై, కార్యాలయంపైన చెట్లు మొలిచాయి. పెద్దవర్షం కురిస్తే ఏమి జరుగుతందోనని అధికారులు, సిబ్బంది భయానికి గురవుతున్నారు. పాతనగరపంచాయతీ కార్యాలయం కూడా పాతబడిపోయిన నిరుపయోగంగా ఉంది. పెద్దచెరువు సమీపంలో ఉన్న ఇరిగేషన్ కార్యాలయం 1976లో నిర్మించారు. దానికి ఇంతవరకు కనీసం మరమ్మలు చేయలేదు. దానికి అనుసంధానంగా ఉన్న పలు కార్యాలయాలు గోడలుకూలిపోయి ప్రమాదంగా ఉన్నాయి. ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయాలు కూడా శిథిలావస్థకు చేరాయి.

మరమ్మతులు కరువు

మార్కాపురం : మార్కాపురం పట్టణంలోని ఇరిగేషన్ కార్యాలయం నిర్మించి దాదాపు 50 సంవత్సరాలు అయింది. ఇక్కడ ఈఈ, డీఈ, కార్యాలయాలు ఉన్నాయి. డివిజన్ కార్యాలయం పరిస్థితి ఒక రకంగా మెరుగ్గా ఉన్నా, సబ్ డివిజన్ కార్యాలయం మాత్రం ఎప్పుడు కూలుతుందో చెప్పలేని పరిస్థితిలో ఉంది. సుమారు 1976లో ఆర్డీవో కార్యాలయం ఎదురుగా ఇరిగేషన్ కార్యాలయాలను నిర్మించారు. గత పదేళ్లుగా ఎలాంటి మరమ్మతులు లేవు. సబ్ డివిజన్ కార్యాలయం పరిస్థితి మరింత దారుణంగా ఉంది. స్లాబు పైన మొక్కలు మొలవడంతో వర్షాకాలంలో నీరు కారుతుంది. పదేళ్లుగా ఎలాంటి మరమ్మతులు నిర్వహించిన దాఖలాలు లేవు. పై అంతస్తు ప్రమాదకరంగా ఉంది. డివిజన్ కార్యాలయం కూడా శిథిలావస్థకు చేరినా ప్రస్తుతానికైతే ఎలాంటి ప్రమాదం లేదు.

ఎన్నెస్పీలో ఎంత నిర్లక్ష్యమో?

త్రిపురాంతకం : ఎన్నెస్పీని నిర్లక్ష్యపు జాడ్యం పీడిస్తోంది. త్రిపురాంతకం సబ్‌డివిజన్‌లోని సాగర్ కాలువ పరిధిలో 26500 ఎకరాల ఆయకట్టుకు నీరు అందిస్తూ రైతులకు అండగా ఉండాల్సిన శాఖలో సిబ్బంది కొరత ఇబ్బందులకు కారణమవుతోంది. సబ్‌డివిజన్‌లో ముగ్గురు ఏఈలు ఉండాల్సి ఉండగా అందులో ఇద్దరు మాత్రమే ప్రస్తుతం ఉన్నారు. కానీ వారిద్దరూ ఇక్కడ పర్మినెంట్ కాకపోవడం విశేషం. ఒకరు సంతమాగులూరు క్లస్టర్లకు బదిలీ అయిపోగా ఆయనను ఓడీ పేరుతో ఇక్కడ విధులు నిర్వహించేలా చేశారు. అలాగే కురిచేడు ఏఈగా ఉన్న మరొకరికి కూడా ఇక్కడ ఓడీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అంటే ఇక్కడ పర్మినెంట్ ఏఈలు లేరు. లస్కర్‌లు ముగ్గురు ఉండగా అందులో ఒకరు ఫిజికల్లీ చాలెంజ్డ్ కావడంతో మిగిలిన ఇద్దరిలో కూడా త్వరలో రిటైర్డ్ కావాల్సిన వయోభారంతో అత్యవసర పనులకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇక డీఈ కార్యాలయంగా గతంలో వాడుకున్న షెడ్‌లాంటి భవనం శిథిలావస్థకు చేరడంతో దాని స్థానంలో క్వార్టర్స్‌లోని ఒక గదిని డీఈ కార్యాలయంగా ఏర్పాటు చేసుకుని వినియోగించుకుంటున్నారు. గతంలో దాదాపు 60మందికి నివాసయోగ్యంగా ఉన్న క్వార్టర్స్ ఇప్పుడు కనిపించడం లేదు. అందులో కొన్ని పూర్తిగా శిథిలమై పోగా ఎన్నెస్పీకి చెందిన కొంతభాగం స్థలాన్ని ఇతర ప్రభుత్వ భవనాలకు ఇవ్వటం జరిగింది. మిగిలిన ఉన్న క్వార్టర్స్‌లో కొన్నిటిని తాత్కాలికంగా బాగుచేసుకుని కొందరు స్థానికులు నెలవారీ అద్దె ఆ శాఖకు చెల్లిస్తూ వాడుకుంటున్నారు. ఎన్నో ఏళ్లు సుందరంగా ఉండి ఎంతోమందికి ఆతిథ్యం ఇచ్చిన అతిథి గృహం ఇప్పుడు నిరాదరణ మెయింటెనెన్స్ లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. మొత్తానికి ఎన్నెస్పీ ఆస్తులపై నిర్లక్ష్యం, సిబ్బంది కొరతతో ఆ శాఖ పనితీరు నీరుగారిపోతోంది.

కూలేందుకు సిద్ధంగా జలవనరుల శాఖ సెక్షన్ భవనం

ఎర్రగొండపాలెం : ఎర్రగొండపాలెం జలవనరుల శాఖ డివిజన్ ఆఫీసు పక్కనున్న జలవనరుల శాఖ సెక్షన్ ఆఫీస్ భవనం కూలేందుకు సిద్ధంగా ఉంది. డీఈ ఆఫీస్‌లో నలుగురు ఏఈ పోస్టులు ఉండగా, ఇద్దరు మాత్రమే ఉన్నారు. రెండు పోస్టులు ఖాళీగ ఉన్నాయి. ఆఫీసు సబార్డినెట్ పోస్టులు రెండు ఉండగా ఒక్కరే ఉన్నారు.


నిరుపయోగంగా ఉన్న త్రిపురాంతకంలోని డీఈ కార్యాలయం


శిథిలావస్థలో ఉన్న వైపాలెం జలవనరుల శాఖ సెక్షన్ కార్యాలయ భవనం


బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న తల్లికి వందనం లబ్ధిదారు విద్యార్థులు, కందుల వసంతలక్ష్మి

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

పొదిలి, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : ఎంతమంది పిల్లలు ఉంటే అందమందికి తల్లికి వందన నగదు జమ అయిన సందర్భంగా లబ్ధి పొందిన తల్లులతో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి బుధవారం స్థానిక మాంటిస్సోరి పాఠశాలలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒకటైన తల్లికి వందనం పథకంతో ప్రతి ఒక్కరి ఇళ్లల్లో సంతోషాలు నింపిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదన్నారు. చదువుకునేందుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అందిస్తున్న సాయంపై తల్లిదండ్రులు, విద్యార్థుల ఆనందానికి అవధులు లేవన్నారు. సుమారు 90శాతం మంది పిల్లలకు నగదు జమ అయిందని వాటిని పిల్లల చదువులకు తల్లులు ఉపయోగించాలని వసంతలక్ష్మి కోరారు. అనంతరం తల్లికి వందనం లబ్ధిదారులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ముల్లా ఖుద్దూస్, ఎంపీటీసీ మాజీ సభ్యులు సయ్యద్ ఇమాంసాహెబ్, గునుపూడి మాధురి, మాజీ మండలాధ్యక్షుడు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టీఎన్ఎస్ నాయకులుగౌస్, టీడీపీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

వంటావార్పుతో కార్మికుల నిరసన

మార్కాపురం వన్‌టౌన్, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : సమస్యల పరిష్కారం కోరుతూ.. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు బుధవారం వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు డీకేఎం రఫీ, కేవీపీఎస్ నాయకులు రాజు, మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు సుబ్బరాయుడు, హరి పాల్గొన్నారు.

గిద్దలూరు : డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు బుధవారం పట్టణంలో ర్యాలీ ని ర్వహించారు. సీఐటీయూ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు జరిగిన నిరసన ర్యాలీలో పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కా ర్మికులు, నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో టి.ఆవులయ్య సంఘ నాయకులు మురళి, రవి, చంటయ్య పాల్గొన్నారు.

పే స్కేల్‌ను వర్తింప చేయాలి

గిద్దలూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి): వీఆర్‌ఏలందరికీ పే స్కేల్ వర్తింప చేయాలని, అర్హులైన వారికి ప్రమోషన్ కల్పించాలని వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. గిద్దలూరు వీఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నామినీ వీఆర్‌ఏలను రెగ్యులర్ చేయాలన్నారు. కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాసులు, విక్టర్, కార్యదర్శి అల్లూరయ్య పాల్గొన్నారు.

కంభంలో కులాంతర వివాహం

కంభం, జూలై 16 (ఆంధ్రజ్యోతి): కందులాపురం పంచాయతీ పరిధిలో బీసీ సామాజిక వర్గానికి చెందిన చెన్న కృష్ణయ్య అనే యువకుడు బేస్తవారపేటకు చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన షాలిని అనే యువతిని ప్రేమించాడు. పెద్దలు వారి ప్రేమను అంగీకరించక పోవడంతో వారు ఎమ్మార్పీఎస్ నాయకులను ఆశ్రయించారు. దీంతో వారు పెద్దలను ఒప్పించి పెళ్లి చేశారు.

గురుకులంలో ఖాళీ సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలి

రాచర్ల, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : రాచర్లలోని డాక్టర్ అంబేడ్కర్ గురుకులం (బాలికలు) పాఠశాల, కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ మేరీ కుమారి బుధవారం ప్రకటనలో తెలిపారు. అంబేడ్కర్ బాలికల పాఠశాల, కళాశాలలో 10వ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఖాళీ సీట్లలో ప్రవేశాలకు 9వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 60శాతం సాధించిన వారు అర్హులని, అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో 50శాతం మార్కులు సాధించిన వారు ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఈనెల 17వ తేదీ గురువారం సాయంత్రం వరకు స్థానిక గురుకుల పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

అన్నదాతలకు అత్యుత్తమ సేవలందించండి

మార్కాపురం, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా అన్నదాతలకు అత్యుత్తమ సేవలందించాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కాలనీలోని ఎమ్మెల్యే స్వగృహంలో మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించి నూతన కార్యవర్గానికి నియామకపత్రాలను ఎమ్మెల్యే కందుల బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని రైతులకు అత్యుత్తమ సేవలందించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి శక్తివంచనలేకుండా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చే విధంగా కమిటీ పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


డ్రైనేజీ సమస్యపై ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్ రమణబాబు

వార్డుల పరిశీలన

గిద్దలూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కొంగళవీడు రోడ్డుకు అనుబంధగా ఉన్న వీధులను మున్సిపల్ కమిషనర్ రమణబాబు పరిశీలించారు. ఇళ్లలోని చెత్తను కాలువల్లో వేయవద్దని, ఇళ్ల వద్దకు వచ్చే చెత్త రిక్షాలలో మాత్రమే వేయాలని ప్రజలకు సూచించారు. బిలాల్ మసీద్ రోడ్డు, మోహన్‌నగర్, ఇంకా పలు వీధుల్లో పర్యటించగా డ్రైనేజీ కాలువల నిర్మాణం గురించి ఆ ప్రాంత ప్రజలు కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. కొత్తగా జరుగుతున్న రోడ్ల నిర్మాణాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ఫోర్సియా, టౌన్‌ప్లానింగ్ అధికారి శాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి ఆరాధనోత్సవాలు

కంభం, జూలై 16 (ఆంధ్రజ్యోతి): కంభం పట్టణం ఎల్‌బీఎస్ నగర్‌లో ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు మిట్టపల్లి నారాయణస్వామి ఆరాధనోత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు కొండయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. 17గురువారం ఉదయం 9గంటలకు భక్తిగీతాలు, సాయంత్రం 5గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, 18 శుక్రవారం ఉదయం 9గంటలకు భగవద్గీత పారాయణం, 19వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు భజన కార్యక్రమం, సాయంత్రం 3గంటల నుంచి గ్రామోత్సవం ఉంటుందని, భక్తులందరూ హాజరుకావాలని కోరారు.

వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన రమేష్

రాచర్ల, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అనుములవీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ కనమర్ల రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఏ లూరు జిల్లా కుకునూరు మం డలం కుకునూరు పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా అనుములవీడుకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తానని తెలిపారు. బాధ్యతలు చేపట్టిన రమేష్‌కు వైద్యసిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ కమలాదేవీ గిద్దలూరు మం డలం సంజీవరాయునిపేటకు బదిలీ అయ్యారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ రమేష్

రూ.4కోట్ల నిధులతో జూనియర్ కాలేజీ భవనం

- త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం
- ఐటీడీఏ జేఈ జయరాజ్

ఎర్రగొండపాలెం రూరల్, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. మండలంలోని మిల్లంపల్లి పంచాయతీలో గిరిజన గురుకుల జూనియర్ కళాశాల నూతన భవనానికి రూ.4 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు జూనియర్ కళాశాల గిరిజన గురుకుల పాఠశాలలోని నూతన భవనాలలో తరగతులు జరుగుతున్నాయి. అయితే విద్యార్థులకు పూర్తి సౌకర్యాలు, వసతులు అందించేందుకు దర్తీ ఆబ అభియాన్ స్కీం కింద నాలుగు కోట్ల నిధులను ఇటీవల మంజూరు చేసినట్లు ఐటీడీఏ జేఈ ఏ జయరాజ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు మం జూరయ్యాయని టెండర్లు కూడా పూర్తయ్యాయయన్నారు. త్వరలో పాఠశాల పరిసరాలలోనే నూతన జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులు ప్రా రంభమవుతాయని ఆయన వివరించారు. ఈ భవనం పూర్తయితే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి


ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

తర్లుపాడు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి అన్నారు. మండలంలోని సూరెపల్లి, తుమ్మలచెరువు, చెన్నారెడ్డిపల్లి, నాగెళ్లముడుపు, తాడివారిపల్లిలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైసీపీ నాయకులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు ప్రజల బాగోగులే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం, మహిళలకు ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేయనున్నట్లు తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే గత వైసీపీ నాయకులు పూర్తి చేసినట్లు ఆర్భాటంగా ప్రారంభించారన్నారు. వెలిగొండ ప్రాజెక్టును త్వరలో ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు. మార్కాపురాన్ని కూడా జిల్లా చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.కిశోర్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నపురెడ్డి, మాజీ ఎంపీపీ ఏసుదాసు, మీరావలి, కంచెర్ల కాశయ్య, పి.గోపీనాథ్, మేకల వెంకట్, నంబుల లక్ష్మయ్య, వెంకటేశ్వరరెడ్డి, వెం కటరెడ్డి, తాడి చలమారెడ్డి, బొంబయి వలి, తి రుపతయ్య, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

సుపరిపాలన జగన్‌కు ఇష్టం లేదు

అందుకే కుయుక్తులు : ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

రాచర్ల : ప్రజలకు సుపరిపాలన అందించడం జగన్‌కు ఇష్టం లేదని అందుకే ప్రజా ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని జేపీ చెరువు, అనుములపల్లి, గౌతవరం గ్రామాల్లో బుధవారం ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిందని జగన్‌మోహన్ రెడ్డి అనుభవ రాహిత్యమే అందుకు కారణమన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రాక్షస పాలన చేసి అధికారం పోయిన తర్వాత దాహంతో కుట్ర కుతంత్రాలతో నానా రకాలుగా అలజడులు సృష్టిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం ప్రజా బలంతో గెలిచిందని, ఆ ప్రజలే మళ్లీ జగన్‌రెడ్డికి బుద్ధి చెప్తారన్నారు. సూపర్ సిక్స్ పేరుతో చంద్రబాబు ఇచ్చిన హామీలను ఏడాదిలోనే అమలు చేశారన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆడబిడ్డలకు నెలకు రూ.1500 ఆడ బిడ్డ నిధి, నిరుద్యోగులకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇవ్వనున్నట్లు చెప్పారు. పొగాకు, మామిడి కొనుగోళ్లకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజలు చేసిన మంచిని గుర్తించాలన్నారు. ఎలాంటి సమస్యలున్నా కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఎమ్మెల్యేగా మీకు హామీ ఇస్తున్నానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెం : ప్రజా ప్రభుత్వ పాలనలో అన్నివర్గాల ప్రజలకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అందరూ ఆనందంగా ఉన్నారని టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. ఏడాదిపాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. ఎర్రగొండపాలెం ఎన్జీవో కాలనీలో బుధవారం సాయంత్రం ఇంటింటికి వెళ్ళ మహిళలకు సుపరిపాలన కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్జీవో కాలనీ వీధిలో మురుగు కాల్వల నిర్మాణానికి రూ.20లక్షలు నిధులతో భూమి పూజ చేశా రు.

అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో త్వరలో అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేసి రూ.5కే భోజనం అందిస్తామని ఎరిక్షన్‌బాబు అన్నారు. ఎర్రగొండపాలెం ప్రధాన సెంటర్‌లో బుధవారం అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి ఆ యన భూమి పూజ చేశారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు, టీడీపీ నాయకులు వేగినాటి శ్రీను, చిట్యాల వెంగళరెడ్డి, కొత్త మాసు సుబ్రమణ్యం, గోళ్ల సుబ్బారావు, కంచర్ల సత్యనారాయణ గౌడ్, వెంకట కోటయ్య, మహేష్, మాదాల శేషయ్య, రమణారెడ్డి, షేక్ మస్తాన్‌వలి పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల : టీడీపీతోనే సుపరిపాలన సాధ్యమని ఒంగోలు పార్లమెంటు టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య అన్నారు. మండలంలోని కటకానిపల్లెలో బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. ఆగస్టులో ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి తెస్తుందన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులురావెళ్ల సత్యనారాయణ, వేగినారాయణ, నాసర్, వెంకటేశ్వర్లు, కాశీంవలి, ఏడుకొండలు, చిన్న కాశయ్య, మౌలాలి పాల్గొన్నారు.

31తో ముగుస్తున్న ఫసల్ బీమా గడువు

పొదిలి, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఫసల్ బీమా ఈనెల 31తో ముగుస్తుందని దర్శి వ్యవసాయ సంచాలకులు బాలాజీ తెలిపారు. మాదిరెడ్డి పాలెం, ఓబులక్కపల్లిలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు ఖరీఫ్ సీజన్‌కు పీఎం ఫసల్ బీమా ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలని కోరారు.

ముఖాముఖి

అందుబాటులో కంది విత్తనాలు

మండల వ్యవసాయాధికారి బాలకృష్ణానాయక్



ప్రశ్న: రైతులకు విత్తనాలు అందుబాటులో ఉన్నాయా ?

జవాబు: గ్రామీణ విత్తనోత్పత్తి పథకం కింద కంది విత్తనాలు కేజీకి రూ.55 సబ్సిడీపై వ్యవసాయశాఖ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయి.

ప్రశ్న: అన్నదాత సుఖీభవ పథకానికి ఎంత మంది అర్హత పొందారు ?

జవాబు: మండలంలోని 14 గ్రామ సచివాలయాల పరిధిలో దాదాపు 6వేల మంది రైతులు అర్హత పొందారు.

ప్రశ్న: మండలంలో ఖరీఫ్ సాగు ఎలా ఉంది ?

జవాబు: మండలంలో ఇప్పటికి 150 హెక్టార్లల్లో పత్తి పంట మాత్రమే రైతులు సాగు చేశారు. రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు.

ప్రశ్న: పంటల బీమాను రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారా ?

జవాబు: సాగు చేసిన పంటలకు బీమా చెల్లించుకోవటం వలన కలిగే ప్రయోజనాలను అన్నీ గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. కందికి రూ.430, మిరపకు రూ.4,500 చొప్పున ఈనెల 31వ తేదీ లోపు బీమా చెల్లించాలని సూచిస్తున్నాం.

ప్రశ్న: ఎరువులను అధిక ధరలకు విక్రయించకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జవాబు: రైతులకు ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయించకుండా తరచూ దుకాణాలను తనిఖీలు చేపడుతూ ఎమ్మార్పీకే ఇవ్వాలని నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేస్తున్నాం. రైతులు కొనుగోలు చేసిన వాటికి తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని సూచిస్తున్నాం.

- ఆంధ్రజ్యోతి, దొనకొండ

నేడు కనిగిరికి మంత్రి ఆనం రాక

కనిగిరి, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గురువారం కనిగిరి రానున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపాయి. గురువారం ఉదయం 10 గంటలకు 16, 17 వార్డుల పరిధిలోని స్థానిక సుగుణావతమ్మ సెంటరు నుంచి నగరికంటి బసవయ్య సెంటరు వరకు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డితో కలసి ఏడాది సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం నగరికంటి బసవయ్య సెంటరులో ఉన్న కొండపై విజయమార్తేండేశ్వరస్వామి దేవాలయం స్థలంలో నూతన భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అక్కడి నుంచి మోడల్‌స్కూల్ రోడ్డుకు శిలాఫలకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు.

బిందు సేద్యంతో నీరు ఆదా

సీఎస్‌పురం(పామూరు)జూలై 16 (ఆంధ్రజ్యోతి): బిందు సేద్యం ద్వారా సాగునీటి వృథాను అరికట్టి ఆదా చేయవచ్చునని ఉద్యాన కళాశాల విద్యార్థులు తెలిపారు. మండలంలోని శీలంవారిపల్లిలో గల కదిరిబాబురావు వ్యవసాయ, ఉద్యాన కళాశాలలో బిందు సేద్యంద్వారా చామంతి మొక్కలను నాటారు. దీనివలన విద్యార్థులకు పూల తోటల పెంపకంపై అవగాహన కలుగుతుందని కళాశాల గ్రీన్ డాక్టర్ పి. వీరన్నగౌడ్ తెలిపారు.

నేడు ప్రజాదర్బార్

ముండ్లమూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం 11 గంటలకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ ఎల్. లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సమావేశానికి టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని తహసీల్దార్ కోరారు.

డిగ్రీ అడ్మిషన్లు చేపట్టాలి

కనిగిరి, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : డిగ్రీ విద్యార్థుల అడ్మిషన్‌ల ప్రక్రియను ప్రారంభించాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకుడు పీవీ శేషయ్య బుధవారం ఒక ప్రకటనలో కోరారు. విద్యారంగంలో సమూల మార్పులు చేపడుతున్నామంటున్న ప్రభుత్వం ఇంత వరకు అడ్మిషన్‌లు చేపట్టకుండా నెలరోజుల కాలాన్ని వృధా చేసిందని ఆప్రకటనలో ఆక్షేపించారు. అలాగే రెండేళ్లుగా విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

దర్శి, జూలై 16(ఆంధ్రజ్యోతి): స్థానిక గౌతమీ డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. మొత్తం 392 మంది నిరుద్యోగులు జాబ్ మేళాలో పాల్గొన్నారు. మొత్తం 30 కంపెనీలు ఈ మేళాలో పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించాయి. అందులో 77 మంది వివిధ క్యాటగిరీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. గౌతమి విద్యాసంస్థల ఛైర్మన్ కె. గుండారెడ్డి ఉద్యోగాలు సాధించిన యువతీ, యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నాగేంద్రబాబు, ప్రిన్స్‌పాల్ రవి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు నారాయణస్వామి ఆరాధన వేడుకలు

సీఎస్‌పురం(పామూరు) జూలై 16 (ఆంధ్రజ్యోతి) : సీఎస్‌పురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో గురువారం ఆరాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఛైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈవో శ్రీ గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని కనిగిరిలోని అమరావతి గ్రౌండ్‌లో గల క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిసి ఆరాధన మహోత్సవ కార్యక్రమాల కరపత్రాన్ని అందజేసి ఆహ్వానించారు.

శిథిలస్థితిలో ఎన్నెస్పీ క్వార్టర్లు

● ఆలనాపాలన కరువు ● పట్టించుకోని అధికారులు



దర్శిలో చిల్లచెట్ల మధ్యలో శిథిల స్థితిలో ఉన్న ఎన్ఎస్‌పీ క్వార్టర్స్ భవనం

దర్శి, జూలై 16(ఆంధ్రజ్యోతి): ఇరిగేషన్ శాఖ నిధుల కొరతతో నిర్వీర్యం అవుతోంది. ఏళ్ల తరబడి అధికశాతం కార్యాలయాలు రేకులషెడ్లలో నడుస్తున్నాయి. ఆలనాపాలనా లేక క్వార్టర్లు శిథిలమవుతున్నాయి. దర్శి-2 ఎన్ఎస్‌పీ సబ్ డివిజన్ కార్యాలయం ఏళ్ల తరబడి రేకుల షెడ్‌లో కొనసాగుతోంది. సాగర్ కాలువలు తవ్వే సమయంలో తాత్కాలికంగా నిర్మించిన రేకుల షెడ్లలోనే ఇప్పటికీ విధులు నిర్వహిస్తున్నారు. సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ షెడ్లు పూర్తిగా సామర్థ్యం కోల్పోయాయి. వర్షం కురిస్తే రేకులు కారుతున్నాయి. గోడల సామర్థ్యం కూడా దెబ్బతిన్నది. నూతన భవనం నిర్మించకపోవటంతో ఇప్పటికీ అధికారులు, సిబ్బంది అక్కడే విధులు నిర్వహిస్తున్నారు. అధికారులు, సిబ్బంది కోసం నిర్మించిన క్వార్టర్లు కూడా ఆలనా పాలనా లేక శిథిలమవుతున్నాయి. క్వార్టర్లు దెబ్బతినటంతో అధికారులు, సిబ్బంది ఇతర ప్రాంతాల్లో నివశిస్తున్నారు. ఆ క్వార్టర్లను ఏళ్ల తరబడి పట్టించుకోక పోవటంతో పిచ్చిచెట్లు పెరిగి అధ్వానంగా మారాయి. కొన్ని క్వార్టర్లు ఆక్రమణలతో అన్యాక్రాంతమయ్యాయి. ఎన్ఎస్‌పీ అధికారులు ఈ దుస్థితిని గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విష జీవుల మధ్య నివాసం

కురిచేడు : కురిచేడులోని రెండు ఎన్నెస్పీ భవన సముదాయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రజలు గత్యంతరం లేని పరిస్థితిలో విషపు జీవుల మధ్య శిథిల క్వార్టర్లలోనే నివాసం ఉంటున్నారు. నాగార్జున సాగర్ కాలువల నిర్మాణం జరిగే సమయంలో ఇక్కడ రెండు కాలనీలను నిర్మించారు. అప్పట్లో ఎస్‌ఈ కార్యాలయం సైతం ఇక్కడే ఉండేది. నిదానంగా అన్ని రకాల కార్యాలయాలు తరలిపోగా నేడు డీఈఈ కార్యాలయం మాత్రమే ఉంది. పాత ఎన్నెస్పీ కాలనీలోని 23 ఎకరాలలో ప్రభుత్వం గురుకుల పాఠశాల నిర్మించింది. అలాగే కొత్త కాలనీలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, బీసీ వసతి గృహాలు నిర్మించారు. మిగిలిన క్వార్టర్లు శిథిల స్థితికి చేరుకున్నాయి. డీఈఈ కార్యాలయం సైతం గత కొద్ది కాలం వరకు రేకుల షెడ్డులో ఉండగా ఇటీవలే ఒక క్వార్టర్లు బాగు చేయించి దానిలోకి మారారు. గతంలో నిర్మించిన ఎన్నెస్పీ అతిథి గృహం పూర్తిగా శిథిలమై పోయింది.



కురిచేడులో శిథిలావస్థలో ఉన్న ఎన్నెస్పీ క్వార్టర్లు



రామభద్రాపురంలో ఆక్రమించుకొని గేదెలకు ఆవాసాలుగా మార్చిన ఎన్నెస్పీ క్వార్టర్లు

ఆక్రమణలో ఎన్నెస్పీ క్వార్టర్లు

తాళ్లూరు : ఐదు దశాబ్దాల క్రితం మండలంలోని తాళ్లూరు.రామభద్రాపురం గ్రామాలలో నిర్మించిన నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్వార్టర్లు కొన్నిశిథిలంకాగా, మరికొన్ని క్వార్టర్లను ప్రజలు ఆక్రమించుకుని వాడుకుంటున్నా పట్టించుకున్న నాథుడు లేరు.తాళ్లూరు ప్రాంతంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టునిర్మాణ సమయంలో అధికారులు, సిబ్బంది నివాసం కోసం తాళ్లూరు, రామభద్రాపురం గ్రామాలలో దాదాపు 40 క్వార్టర్లు నిర్మించారు. 15 ఏళ్ల పాటు ఎన్నెస్పీ అధికారులు,ఉద్యోగులు నివాసమున్నారు. పనులు పూర్తి కావటంతో క్వార్టర్లను ఖాళీ చేసి వెళ్లారు. దీంతో ఆయాగ్రామాలలోని వారు క్వార్టర్లను స్వాధీనం చేసుకుని నివాసాలు వుంటూ గేదెల పాకలు,గడ్డివాములు వేసుకుని జీవనం సాగిస్తున్నారు.వాటి విలువ ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం రూ. లక్షల్లో ఉంది. ఆక్రమణదారుల ఆధీనంలో ఉన్న ఎన్నెస్పీక్వార్టర్లను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ కార్యక్రమాలకు వినియోగించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

దెబ్బతిన్న సాగర్ పైప్‌లైన్

● పదిరోజులకు ఒకసారి నీటి సరఫరా
● తరచూ పైపులను పగులకొడుతున్న పశుపోషకులు
● నీటి సరఫరాకు అంతరాయం

దొనకొండ, జూలై 16(ఆంధ్రజ్యోతి): నెదర్లాండ్ ఆర్థిక సహాయంతో 1982లో 885 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో రూ.2.75 కోట్ల వ్యయంతో చందవరం గ్రామ సమీపంలో నిర్మించిన చందవరం-1 మంచినీటి స్టోరేజీ ట్యాంకు శిథిలావస్థకు చేరుకుంది. దాదాపు 44 సంవత్సరాలు గడవటంతో పథకానికి చెందిన పైప్‌లైన్ నిర్మాణం దెబ్బతినింది. ఫలితంగా నిత్యం పైపులైన్ మరమ్మతులకు గురవుతూ నీటి సరఫరాకు ఆటంకం కల్గుతూ పది రోజులకు ఒకసారి సరఫరా జరుగుతోంది. సిబ్బంది పైపులైన్ మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా జరిపిన సమయంలో బాదాపురం గ్రామ సమీపంలో కొందరు పశుపోషకులు పశువుల దాహార్తి నిమిత్తం పైప్‌లైన్‌ను పగులకొడుతున్నారు. దీంతో నీటి సరఫరాకు తరచూ అంతరాయం కలుగుతోంది. ఇటీవల కాలంలో ఇప్పటికి ఆరుసార్లు సాగర్‌నీళ్ల సరఫరా జరిగే సమయంలో పైపులు పగులకొట్టారు. సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టక నిర్లక్ష్యం వహించటంతో ప్రజలకు అందాల్సిన సాగర్ జలాలు వృథాగా నేలపాలవుతున్నాయి. తాజాగా బుధవారం పైప్‌లైన్ పగులకొట్టడంతో నీరంతా వృథాగా పోయింది. దీంతో దొనకొండ ప్రజలకు నీటి సరఫరా జరగక ఇబ్బందులు పడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో మినరల్ వాటర్ కొనుగోలు చేసుకొని దాహార్తి తీర్చుకుంటున్నారు. ఎన్ఎపీ సాగర్ జలాలు సక్రమంగా సరఫరా కాక నీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కనీసం మూడు రోజులకు ఒకసారి సాగర్ జలాల సరఫరా జరిగితే నీటి ఇబ్బందులు తగ్గుతాయని ప్రజలు కోరుతున్నారు.



పైపులైన్ పగులకొట్టడంతో వృథాగా పోతున్న సాగర్ జలాలు

రీ సర్వేలో అక్రమాలపై విచారణ

తాళ్లూరు, జూలై 16(ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వ పాలనలో శివారంపురం గ్రామ రీసర్వేలో అక్రమాలకు పాల్పడిన పూర్వపు విలేజ్ సర్వేయర్ కె.చంద్రశేఖర్‌రెడ్డిపై బుధవారం జిల్లా సర్వే ఇన్‌స్పెక్టర్ రమణ నేతృత్వంలో బృందం విచారణ చేపట్టింది. తనఇష్టానుసారం రికార్డులను తారు మారు చేయటం వల్ల అధిక సంఖ్యలో తప్పులు దొర్లి తాము ఇబ్బందులు పడుతున్నామని, తప్పులనుసరిదిద్ది విలేజ్ సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలని శివరాంపురం గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. ముందుగా గ్రామంలోకి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడారు. ఇన్‌చార్జి వీఆర్‌వోగా ఉన్న విలేజ్ సర్వేయర్ చంద్రశేఖరరెడ్డి రైతులకు సమాచారం ఇవ్వకుండా, ఎవరికీ సర్వే గురించి చెప్పకుండా తన ఇష్టానుసారం చేశారని బృందానికి తెలిపారు. ఈమేరకు పూర్వపు విలేజ్ సర్వేయర్ చంద్రశేఖరరెడ్డిని విచారించి లిఖిత పూర్వక సమాధానం తీసుకున్నారు.



పూర్వ సర్వేయర్‌ను విచారిస్తున్న జిల్లా సర్వేఇన్‌స్పెక్టర్ రమణ

తాను పలుగ్రామాలకు ఇన్‌చార్జిగా ఉన్నందున పని ఒత్తిడి వల్ల రైతులకు సమాచారం ఇవ్వకుండా రీసర్వే పూర్తి చేశానని, దీంతో తప్పులు దొర్లాయని,తప్పును క్షమించాలని విచారణ అధికారులకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఈ విషయాన్ని తగుచర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు భాస్కర్, పరిశుద్ధరావు, మండల సర్వేయర్ మహేష్, మాజీ ఎంపీటీసీ జి.లక్ష్మీనారాయణ, నారిపెద్ది కల్యాణ్ చక్రవర్తి, వీఆర్‌వో పి.చంద్రశేఖర్‌రావు, రైతులు పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే సంక్షేమ ఫలాలు

టీడీపీ పట్టణాధ్యక్షుడు తమ్మినేని

కనిగిరి, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : ఏడాది కాలంలో ఎన్నో సంక్షేమ పథకాల లబ్ధిని మీ ఇంటి ముంగిటకే తెచ్చిన ఘనత సీఎం చంద్రబాబుదేనని టీడీపీ పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసులురెడ్డి అన్నారు. పట్టణంలోని 125వ బూత్ పరిధిలో బుధవారం రాత్రి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో ఏడాది సుపరిపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుయువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, మైనార్టీ నాయకులు జంషీర్, గుడిపాటి ఖాదర్‌లతో కలసి వార్డుల్లో ఇంటింటికీ పర్యటించి టీడీపీ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న చంద్రబాబుకు రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ నాయకులు బుల్లా బాలబాబు, మిన్నూ, చింతం శ్రీను, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికీ టీడీపీ సుపరిపాలనపై ప్రజలకు వివరిస్తున్న తమ్మినేని, నాయకులు

ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

ముండ్లమూరు : ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించాలన్నదే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని బొప్పూడివారిపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులతో కలసి ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ మాజీ అధ్యక్షులు సుంకర రాఘవరెడ్డి, పూరిమెట్ల ఎంపీటీసీ సభ్యులు చింతపల్లి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నాసరయ్య, తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రాలో అవినీతిని అరికట్టాలి

పామూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వెలుగు కార్యాలయం అవినీతికి ఆలవాలంగా మారిందని, మహిళలు పొదుపు చేసుకొన్న సొమ్ముకు అవినీతి అధికారుల వలన రక్షణ లేకుండా పోయిందని ఐద్వా కమిటీ జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షమ్మి ఆరోపించారు. స్థానిక ఐద్వా కార్యాలంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గోపాలపురంలో గ్రామానికి చెందిన గ్రూప్ సభ్యులకు సంబంధించి రూ. 2 కోట్ల మేర అవినీతి జరిగిందని, దీనిపై వెలుగు కార్యాలయం ముందు ఆందోళన చేసినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జి.భానుమతి, మదారమ్మ, అంకమ్మ, ఖాదర్‌ఉన్నీసా, మస్తానమ్మ రజియా, మైమూన్, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేస్తే చర్యలు

పామూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : బాల్యవివాహాలు నిర్వహించినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవని సీడీపీవో పి. సరోజిని హెచ్చరించారు. మండలంలోని పాబోలువారిపల్లి గ్రామంలో ఎల్లాల నారాయణ తన 16 సంవత్సరాల కుమార్తెకు బాల్య వివాహం చేయబోతున్నారనే సమాచారంతో వారి కుటుంబానికి బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. అంగన్‌వాడి సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ, మహిళా పోలీస్ హరిత, బంగారు బాల్యం కమిటీ సభ్యులు షేక్ నాయబ్‌రసూల్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న న్యాయాధికారి రూపశ్రీ

మధ్యవర్తిత్వంతో సమస్యలకు త్వరిత పరిష్కారం

● కనిగిరి జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి రూపశ్రీ

కనిగిరి, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : మధ్యవర్తి ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారమయ్యేందుకు అవకాశం ఉందని కనిగిరి జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి బీ రూపశ్రీ అన్నారు. దేశం కోసం మధ్యవర్తిత్వం కార్యక్రమంలో భాగంగా చివరి రోజు బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కనిగిరి కోర్టు నుంచి పామూరు బస్టాండ్ వరకు సాగిన ఈ ర్యాలీలో మధ్యవర్తి ద్వారా జరిగే ప్రయోజనాలను వివరించారు. ఇరు వర్గాల మధ్య, ఇరువురి వ్యక్తుల మధ్య తలెత్తిన వివాదాలను మధ్యవర్తి ద్వారా పరిష్కరించుకుంటే కోర్టులను ఆశ్రయించకుండా సమయం వృథా కాకుండా ఉండటంతో పాటు నగదు ఖర్చు లేకుండా ఉండే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందుకోసం ప్రభుత్వం ఈనెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ఖాజావలి, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.



పోలీసుస్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న సీఐ రామారావు

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

ముండ్లమూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని దర్శి సీఐ వై. రామారావు అన్నారు. బుధవారం స్థానిక పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పలు కేసులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల పరిష్కారంతో పాటు ఇరు వర్గాలు ఆవేశంతో ఘర్షణ పడిన కేసులు ఉంటే వారిని పిలిపించి రాజీ చేపట్టాలన్నారు. వాహన చోదకులు ప్రమాదాలు జరగకుండా నిత్యం పలు రహదారులపై వాహనాలు తనిఖీలు చేయాలన్నారు. ప్రతి ఒక్క వాహన చోదకుడికి డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, ఇతర పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఏఎస్ఐ వెంకటేశ్వరరెడ్డి, సిబ్బంది మరియబాబు, మహేష్, పున్నారావు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను పారదర్శకంగా నిర్వహించాలి

దర్శి, జూలై 16(ఆంధ్రజ్యోతి): ఓటర్ల జాబితా నిర్వాహణలో పారదర్శకంగా వ్యవహరించాలని దర్శి నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎస్. జాన్సన్ సూచించారు. దర్శిలో బుధవారం పోలింగ్ బూత్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎవరైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. శ్రావణ్‌కుమార్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ దేవప్రసాద్, మాస్టర్ ట్రైనర్ రవిచంద్ర, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

● బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు

కనిగిరి, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలని బీసీ కార్పొరేషన్ ఈడీ ఎం. వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగే కుట్టు శిక్షణా కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డితో కలసి ఈడీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబాన్ని చక్కదిద్దటంలో మహిళలు ప్రముఖ పాత్ర పోషిస్తారన్నారు. అనంతరం కుట్టు శిక్షణా కేంద్రంలో మహిళలు కుట్టిన దుస్తులను పరిశీలించారు.

75 శాతం హాజరు ఉంటేనే కుట్టుమిషన్

పామూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : ఉచిత కుట్టు మిషన్ కేంద్రంలో టైలరింగ్ నేర్చుకుంటున్న మహిళలు 75శాతం హాజరు ఉంటేనే మిషన్ మంజూరు చేస్తామని జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపీ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్యతో కలిసి బుధవారం పరిశీలించారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



రమణారెడ్డి (ఫైల్)

దర్శి, జూలై 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రోబనపల్లి గ్రామానికి చెందిన పేరం రమణారెడ్డి(48) విద్యుత్ షాక్‌తో బుధవారం ఉదయం దుర్మరణం చెందాడు. పోలీసుల కథనం ప్రకారం రమణారెడ్డి ఉదయం పొలంలో సాగు చేసిన గడ్డికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. కరెంట్ సరఫరా రాకపోవటంతో ఏం జరిగిందో చూసేందుకు విద్యుత్ స్తంభం ఎక్కాడు. కరెంట్ తీగలు తగిలి షాక్‌కు గురై సిమెంట్ దిమ్మెపై పడటంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దాతల సహకారంతో ప్రహరీ నిర్మాణం

పామూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని అంకాలమ్మవీధిలోని గ్రామ దేవత శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానం చుట్టూ పలువురు దాతల సహకారంతో ప్రహరీ గోడ, బోర్ పాయింట్ వేసేందుకు బుధవారం భూమి పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పారిశుధ్యం మెరుగుపై దృష్టి సారించాలి

ముండ్లమూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుదలకు గ్రీన్ అంబాసిడర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో ఎం. శ్రీదేవి అన్నారు. ఆమె బుధవారం మండలంలోని శంకరాపురం, వేముల గ్రామాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు.

ఇంటింటికీ సోలార్ విద్యుత్ ఏర్పాటుకు కృషి

దర్శి, జూలై 16(ఆంధ్రజ్యోతి): దర్శి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడమే లక్ష్యమని టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్య శాశ్వత పరిష్కారానికి సోలార్ ఏర్పాటు అవసరమన్నారు. మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, సోలార్ ప్లాంట్ ఎల్విన్ ఎనర్జీ కంపెనీ ఎండీ విజయ్‌భాస్కర్, విద్యుత్ శాఖ దర్శి డీఈ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు పాల్గొన్నారు.





మించాల సాంబశివరావుకు చైర్మన్ నియామక పత్రం అందిస్తున్న మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే కొండయ్య యాదవ్ తదితరులు

- మించాల సాంబశివరావునే వరించిన పదవి
- అధిష్ఠానం ఇచ్చిన పేరును ప్రకటించిన ఇన్‌చార్జి మంత్రి కొలుసు
- తనకు అన్యాయం జరిగిందంటూ సుబ్బయ్య ఆవేదన
- ఫలించిన బుజ్జగింపులు.... కలిసి పనిచేసేందుకు సుముఖత

మించాలకే మున్సిపల్ పీఠం

చీరాల మున్సిపల్ పీఠం ఏకగ్రీవంగా టీడీపీ ఖాతాలోకి



చేతులెత్తి ఆమోదం తెలుపుతున్న కౌన్సిలర్లు...చిత్రంలో ఎంపీ తెన్నేటి, ఎమ్మెల్యే కొండయ్య

బాపట్ల, చీరాల(ఆంధ్రజ్యోతి)

ఉత్కంఠ వీడింది....చీరాల మున్సిపల్ చైర్మన్ పీఠం 19వ వార్డు కౌన్సిలర్ మించాల సాంబశివరావునే వరించింది. ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ మించాల సాంబశివరావు చైర్మన్ అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించగా, ఎమ్మెల్యే కొండయ్యతో పాటు 25 మంది కౌన్సిలర్లు మించాలకు అనుకూలంగా చేతులెత్తగా ఏకగ్రీవంగా చైర్మన్ పీఠం టీడీపీ ఖాతాలో పడింది. దీనికి ముందుగానే ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి కౌన్సిలర్లతో సమావేశం అయి అధిష్ఠానం పంపిన పేరుగా మించాల సాంబశివరావును ప్రక టించారు. చైర్మన్ పదవి కోసం చివరి వరకు పోటీపడిన పొత్తూరు సుబ్బయ్య తనకు అన్యా యం జరిగిందని మున్సిపల్ కార్యాలయం నుం చి బయటకు వెళ్లిపోయారు. మొత్తం 25 మంది కౌన్సిలర్లు ఎన్నికలో పాల్గొనగా 8 మంది దూరంగా ఉన్నారు. చైర్మన్ ఎన్నిక అంకం సజా వుగా ముగియగా, వైస్ చైర్మన్ ఎన్నిక గురువా రానికి వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు

కలిసొచ్చిన సామాజిక సమీకరణాలు

చీరాల మున్సిపల్ చైర్మన్ పదవి మించాలను వరించడం వెనక సామాజిక సమీకరణాలు కూడా కలిసొచ్చినట్లు సమాచారం. సమీకరణాల్లో భాగంగా బీసీ(యాదవ) సామాజిక వర్గానికి చెందిన ఆయనపైనే టీడీపీ అధిష్ఠానం మొగ్గు చూపింది. ఈ సందర్భంగా టీడీపీలోనే బీసీలకు న్యాయం జరుగుతుందనే అంశం ఈ ఎంపిక ద్వారా మరోసారి నిరూపితమైందనే అభిప్రాయాన్ని నేతలు వెలిబుచ్చడం గమనార్హం. అవిశ్వాసం ద్వారా చైర్మన్ పీఠం నుంచి వైదొలగిన జంజనం శ్రీనివాసరావు కూడా బీసీ వర్గీయుడే కావడం, మళ్లీ చైర్మన్ పదవి భర్తీని బీసీలకు కేటాయించడమే సముచితమనే అభిప్రాయానికి అధిష్ఠానం రావడం వల్లే మించాల సాంబశివరావును చైర్మన్ పదవి వరించిందనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయంగా ఉంది.

25 మంది హాజరు...8 మంది దూరంగా..

టీడీపీకి 21 కౌన్సిలర్ల మద్దతు ఉండగా, చైర్మన్ పదవి ఆశించిన సుబ్బయ్య అసంతృప్తితో కౌన్సిల్ హాలు నుంచి (మిగతా 6లో)



సంతమాగులూరులో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు అచ్చెన్నాయుడు, రవికుమార్

పొగాకు మొత్తం

కొనుగోలు చేస్తాం

ఈ ఏడాది నల్లబర్లీ సాగు వద్దు

- ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తాం
- రైతులతో రాజకీయం చేయాలని చూస్తోన్న వైసీపీ
- సంతమాగులూరులో మంత్రులు అచ్చెన్నాయుడు, రవికుమార్

బల్లికురవ, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : భారత దేశంలో ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల వద్ద ఉన్న పొగాను మార్కెఫైడ్ ద్వారా కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బుధవారం సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రైతులు అధిక శాతం ఈ ఏడాది పొగాకు సాగు చేశారని దీంతో వారి ఇబ్బందులను గమనించి ముఖ్యమంత్రి నారా చంద్రాబునాయుడు రైతుల వద్ద ఉన్న పొగాను ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. రైతుల వద్ద ఉన్న మెదటి రకం పొగాకు క్వింటాకు రూ. 12 వేలకు, రెండో రకం రూ. 9 వేలకు, మూడో రకం రూ. 6 వేల వంతున కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద కొనుగోళ్లు చేస్తున్నారని, రైతులు ఈ విషయాన్ని గమనించి గ్రేడ్‌లుగా చేసుకుని అమ్మకాలు చేసుకోవాలన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పొగాకు, మామిడి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంటే అసలు కొనుగోలు చేయటం లేదని వైసీపీ నేతలు విమర్శలు చేయటం చూసి రైతులు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికే రైతుల వద్ద ఉన్న నల్ల బర్లీ పొగాకును కొనుగోలు చేసేందుకు రూ. 270 కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు.

ఈ ఏడాది రైతులు నల్లబర్లీ పొగాకును సాగు చేయవద్దు అని వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు రైతులకు విజ్ఞప్తి చేశారు. పొగాకు పంట వద్దు ఇతర పంటలు ముద్దు అనే నినాదంతో రైతుల వద్ద ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ఆయన అధికారులను కోరారు. ఈ ఏడాది ప్రభుత్వం పొగాకు కొనుగోలు చేయకుంటే రైతుల పరిస్థితి ఎలా ఉండేదో తలచుకుంటే బాధ వేస్తుందని రైతులు అర్థం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెఫైడ్ డీఎం కరుణశ్రీ, డీఏవో రామకృష్ణ, కె. శ్రీనివాసరావు, సంతమా గులూరు మార్కెట్ యార్డు చైర్మన్, వైస్ చైర్మన్లు తేలప్రోలు రమేష్, దేవినేని నరేంద్ర, ఏవోలు శ్రీనివాసరావు, సైదా తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలుకు 74వేల మెట్రిక్ టన్నుల పొగాకు : కలెక్టర్

బాపట్ల, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో గతనెల 13వ తేదీ నుంచి బర్లీ పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. ఇప్పటి వరకు వివిధ గోదాములలో సహకార సంఘాల ద్వారా, ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి పొగాకు కొనుగోలు చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 11 మండలాలలో 74 వేల మెట్రిక్ టన్నుల పొగాకు ఇంకా ఉందన్నారు. దీనిని కొనుగోలు చేయటకు ప్రస్తుతం ఉన్న గోదాములు సరిపోయే పరిస్థితి లేదన్నారు. కొనుగోలు చేసిన పొగాకును స్టోరేజి చేయుటకు 10వేల నుంచి లక్ష చదరపు అడుగులు, ఆపైన విస్తీర్ణం కలిగిన గోదాములు ఉన్న వారు అద్దెప్రాతిపదికన ఇచ్చేందుకు ఏపీ మార్క్‌ఫెడ్ జిల్లా కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

మిర్చియార్డు పాలకవర్గం..

ఎప్పుడో?



- కొలిక్కిరాని కూర్పు.. నేతల్లో నిరుత్సాహం
- కమిటీ నియామకంలో 13 నెలలుగా జాప్యం

గుంటూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి): ఆసియా ఖండం లోనే అతి పెద్దది.. రాష్ట్రంలోనే పెద్దమొత్తంలో స్థిరాస్తులు, వార్షిక ఆదాయం.. గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమి టీ (మిర్చియార్డు) కలిగి ఉన్నది. అయితే ఇంతటి ప్రాధా న్యం ఉన్న మిర్చియార్డుకు పాలకవ ర్గాన్ని నియమిం చడంలో ప్రభుత్వం జాప్యం చేస్తున్నది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు గడిచిపోయింది. అయినా మిర్చియార్డు విషయంలో ఒక నిర్ణయానికి రాలేక పోతున్నది. సాధారణంగా మార్కెట్ కమిటీ పదవీకాలం ఏడాదిగా నిర్ణ యించారు. కమిటీలో చైర్మన్, వైస్‌చైర్మన్‌తో పాటు పది మంది సభ్యులకు చోటు కల్పించొచ్చు. ఐదేళ్ల పాటు పాలకవర్గాలను నియమిస్తే 50 మంది పార్టీ కార్య కర్తలకు పదవులు ఇవ్వొచ్చు. అలాంటిది ఇప్పటికే ఏడాది ముగిసిపోయిన దృష్ట్యా ఇప్పటి నుంచి వరుసగా నియ మిస్తే 40 మందికే పదవులు ఇచ్చి గౌరవించొచ్చు. ఇంకాస్త ఆలస్యం చేస్తే ఈ సంఖ్య కూడా తగ్గిపోయే అవకాశం ఉన్నది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో నామినేటెడ్ పద వుల్లో గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ పదవికి ఎంతో డిమాండ్ ఉన్నది. ఇందుకు కారణం ఈ మార్కెట్ కమిటీకి దేశ, విదేశాల్లో పేరు, ప్రఖ్యాతలు గడించడమే. ఏటా రాష్ట్రంలోని మిర్చి పండించే జిల్లాల నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా రైతులు ఇక్కడ మిర్చిని విక్రయించడానికి వస్తుంటారు. అలానే పత్తి సీజన్‌లోనూ సీసీఐ ద్వారా కొనుగోళ్లు జరుగుతుంటాయి. ఈ విధంగా యార్డుకు మా ర్కెట్ ఫీజు రూపంలో రూ.100కోట్లకు పైగా ఆదాయం ఏటా సమకూ రుతుంది. ఆ నిధులతో పలు అభివృద్ధి పనులు, రైతులకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు అవకాశం ఉన్నది. ఇక మిర్చి టర్నోవర్ అయితే ఏకంగా రూ.15 వేల కోట్లకు పైగా జరుగుతుంది.

గతంలోనూ ఇలానే నాన్చుడు

2014-19 మధ్య టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా మిర్చి యార్డు పాలకవర్గాన్ని వెంటనే నియమించలేదు. పార్టీ అధికారంలోకి వచ్చిన ఇంచుమించు రెండేళ్ల తర్వాత కమిటీని ఏర్పాటు చేసింది. ఆ విధంగా రెండో విడత కమిటీని నియమించే సరికి 2019 ఎన్నికల వాతావరణం వచ్చేసింది. దాంతో రెండో విడతలో పదవులు పొందిన నాయకులు పట్టుమని పది నెలలైనా పాలకవర్గంలో లేకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. కమిటీని నియమించడానికి ఎలాంటి కోర్టు అడ్డంకులు లేవు. పార్టీలో ఏకాభిప్రాయం మాత్రమే కుదరాలి. ప్రభుత్వంలో టీడీపీతో జనసేన, బీజేపీ కూడా భాగస్వామ్యమై ఉన్నందున దామాషా ప్రకారం ఆ పార్టీలకు చెందిన నాయకులకు కూడా ఒకటి రెండు పదవులు కమిటీలో ఇస్తే సరిపోతుంది. పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కావడంతో ఆశావహులు తీవ్ర నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు. ఈ విషయాన్ని పార్టీ జిల్లా నాయకత్వం రాష్ట్ర నేతల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పాలకవర్గం నియమిస్తే కొంతమందికి పదవులు ఇచ్చి న్యాయం చేసినట్లు అవుతుంది.

కాల్వలకు నీరు.. విస్తృతంగా సాగు

వెద సాగుకు ఆసక్తి చూపుతున్న రైతులు



పీటీ ఛానల్‌లో ప్రవహిస్తున్న సాగునీరు



అప్పికట్ల గ్రామంలో వెద పైరు

బాపట్ల, జూలై 16 (ఆంధ్రజ్యోతి): కాల్వలు సాగునీటి ప్రవాహంతో కళకళలా డుతున్నాయి. విస్తృతంగా సాగుతో రైతులు బిజీబిజీగా ఉన్నారు. బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల పరిధిలో ఈ ఏడాది రైతులు వెదసాగుకు ఆసక్తి చూపుతున్నారు. నారు పెంచి నాట్లు వేస్తే సాగు ఆలస్యమవుతుందని రైతులు ముందస్తుగానే వెద పెడుతున్నారు. పీటీ ఛానల్‌కు 120 నుంచి 150 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. తిమ్మరాజు కాల్వ ద్వారా కూడా సాగునీటి సరఫరా అవుతోంది. దీంతో రైతులు ఉత్సాహంగా వెదపెడుతున్నారు. అప్పికట్ల, చుందూరుపల్లి ప్రాంతాల్లో ఇప్పటికే వెద పెట్టిన పొలాలు పచ్చని పైరుతో కళకళలాడుతున్నాయి. తీరప్రాంతంలోని ఇసుక భూముల్లో కూడా వెద పెట్టారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పటికి కాల్వల్లో నీరు రావడంతో సాగునీటికి ఎలాంటి ఇబ్బందులుండవని ఇరిగేషన్ అధికారులు భరోసా ఇవ్వడంతో రైతులు ఉత్సాహంగా సాగు ప్రారంభించారు. అక్కడక్కడ కొంతమంది రైతులు వరినారు పెంచుతున్నారు.

మూత బడిలు

ఉపాధ్యాయుల బదిలీలు జరిగాయి.. ఇక పాఠశాలల్లో కొరత ఉండదు.. విద్యార్థులకు ఇబ్బందులు తప్పినట్లే.. అని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాలు భావించాయి. అయితే ఇందుకు పూర్తి విరుద్ధంగా ప్రస్తుతం గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని పాఠశాలల్లో పరిస్థితి నెలకొంది. అనేక పాఠశాలలు ఉపాధ్యాయులు లేక మూతపడుతున్నాయి. మరికొన్ని పాఠశాలల్లో తలుపులు ఆయాలే తీయాల్సి వస్తోంది.



- ఉపాధ్యాయులు లేని పాఠశాలలు 120
- 25 పాఠశాలల్లో తలుపులు తీస్తున్న ఆయాలు
- క్లస్టర్లలో ఖాళీగా 200 మందికి పైగా ఉపాధ్యాయులు
- ఉపాధ్యాయుల కొరతపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన

రేపల్లె, జూలై 16 (ఆంధ్రజ్యోతి): విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు అవుతున్నా.. బదిలీలు పూర్తిఅయి నెల గడిచినా ఇంకా అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామకాల్లో గందరగోళ పరిస్థితులే ఉన్నాయి. ప్రధానంగా పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని మారుమూల గ్రామాల్లోని పాఠశాలల్లో అయితే పరిస్థితి దారుణంగా మారింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 120కి పైగా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత నెలకొంది. కొంతమంది ఉపాధ్యాయులు బదిలీల్లో వ్యూహాత్మకంగా క్లస్టర్లను కోరుకుని దూర ప్రాంతాల్లోని పాఠ శాలలకు బదిలీపై వెళ్లకుండా తప్పించు కున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయం తెలిసి కూడా విద్యాశాఖ అధికారులు పట్టీపట్టనట్లుగా ఉన్నారని అందువల్లే పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక మూత పడే పరిస్థితి వచ్చిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇటీవల దాదాపు 5,000 మందికి పైగా ఉపాధ్యాయులకు బదిలీలు జరిగినా ఇంకా అనేక పాఠశాలల్లో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేరు. దీనిని బట్టి ఉపాధ్యాయ బదిలీలు ఏవిధంగా జరిగాయో తెలుసుకోవచ్చు. ప్రస్తుతం ఉపాధ్యా యులు లేక పాఠశాలలు నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. ప్రధానంగా వెల్దుర్తి, బెల్లంకొండ, పిడుగురాళ్ల తదితర మండలాల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రం గా ఉన్నట్లు సమాచారం. బదిలీల సందర్భంగా ఇతర ప్రాంతంలోని పాఠశాలకు వెళ్లిన వారు అక్కడ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు ఉంటే మిగిలిన వారు పాత స్థానాలకు రావాలి. అయితే అనేకమంది ఉపాధ్యాయులు పాత స్థానాలకు రాకపోవడంతో కొరత నెలకొందని సంఘాల నాయకులు తెలిపారు. పల్నాడు జిల్లాలోని 25 పాఠశాలల్లో ఆయాలే తలుపులు తీస్తూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. ఇటీవల ఉపాధ్యాయుల కొరతపై పల్నాడు జిల్లాలోని ఓ ఎంఈవో విద్యాశాఖ అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లారు. వెల్దుర్తి, బొల్లాపల్లి తదితర ప్రాంతాల్లో ఉపాధ్యాయులు లేక పాఠశాలలు (మిగతా 6లో)

జాతీయ అవార్డు..

చేనేతలకు అంకితం : కలెక్టర్

బాపట్ల, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : ఒక జిల్లా ఒక ఉత్పత్తి పేరుతో కుప్పడం పట్టు చీరలకు కేంద్రప్రభుత్వం ఇచ్చిన జాతీయ స్థాయి అవార్డును చీరాల చేనేతలకు అంకితం చేస్తున్నామని కలెక్టర్ జె.వెంకటమురళి ప్రకటించారు. కుప్పడం పట్టుచీరలకు కేంద్రం ఇచ్చిన జాతీయ స్థాయి అవార్డును అందుకొని బాపట్ల విచ్చేసిన కలెక్టర్‌ను బుధవారం వివిధశాఖల జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శతాబ్దాలుగా చేనేత కృషి ఫలితమే కుప్పడం పట్టు చీరలకు ఢిల్లీలో జాతీయ స్థాయి గుర్తింపు ఉందన్నారు. కుప్పడం పట్టుచీరలను ఆన్‌లైన్ వ్యాపారవేదికకు అనుసందానం చేయాలన్నారు. సూర్యలంకబీచ్,ఓడరేవు బీచ్ వద్ద, చీరాల పట్టణం, బాపట్లపట్టణంలోని ప్రధాన కూడలిలో కుప్పడం పట్టుచీరల ప్రదర్శన, అమ్మకాలు జరపాలన్నారు. పొదుపుసంఘాల ద్వారా సంబంధిత 4ప్రాంతాలలో దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. దేశమంతా ప్రాచుర్యం పొందిన కుప్పడం పట్టుచీరల ఉత్పత్తి విస్తృతం కావాలని,చేనేత కుటుంబాలలోని నిరుద్యోగులు ఆసక్తిగా చేనేత వృత్తిలోకి అడుగులు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, సీపీవో షాలెంరాజు, డీపీవో ప్రభాకరరావు, డ్వామా పీడీ విజయలక్ష్మీ, బాపట్ల, రేపల్లె ఆర్డీవోలు గ్లోరియా, రామలక్ష్మీ, డీఎల్‌డీవో విజయలక్ష్మీ, అనుబంధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



జాతీయ అవార్డు అందుకున్న కలెక్టర్ వెంకటమురళిని సన్మానిస్తున్న అధికారుల బృందం

అవీ..ఇవీ..

ఘనంగా కిట్టీ స్వచ్ఛంద సంస్థ వార్షికోత్సవం



కిట్టీ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మహిళ సభ్యులు

చీరాల, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో ప్రతిఒక్కరూ ఆనందంగా ఉంటూ ఇతరులకు సహాయపడాలని కిట్టీ స్వచ్ఛంద సంస్థ మహిళ సభ్యులు ఇస్తర్ల సుభాషిణీ అన్నారు. బుధవారం ముంతావారి సెంటర్‌లో కిట్టీ స్వచ్ఛంద సంస్థ 25వవార్షికోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ వృత్తుల్లో స్థిరపడిన, సమాజ సేవా దృక్పథంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈక్రమంలోనే నిరుపేద లక్ష్మమ్మకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అంతే కాకుండా ఆమె ఇరువురు సంతానంకు సంబంధించి నూతన వస్త్రాలను అందజేశారు. అంతాసమానమేననే ఉద్దేశ్యంతో ఒకే రంగుతో కూడిన వస్త్రాలు ధరించి ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో సభ్యులు రాజ్యలక్ష్మీ, విజయకుమారి, రమాదేవి, భాను తదితరులు పాల్గొన్నారు.

వంటావార్పు చేసి నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు

అద్దంకిటౌన్, జూలై 16(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారానికి 4వ రోజుకు చేరుకొంది. మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ఏర్పాటు చేసుకున్న శిబిరం వద్ద వంటా - వార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షుడు వి.జాన్, కార్యదర్శి సామ్యూలు, మార్కు, ఇతర కార్మికులు లక్ష్మి, బీష్మా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ధర్నా కార్యక్రమానికి సీఐటీయూ నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, ఆదాం తదితరులు సంఘీభావం తెలిపారు.

టీబీ అనుమానితులు కళ్లే పరీక్ష చేయించుకోవాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీహర్ష

అద్దంకిటౌన్, జూలై 16(ఆంధ్రజ్యోతి): టీబీ అనుమానంగా ఉన్న ప్రతి ఒక్కరు సంబంధిత వైద్యశాలలో కళ్లే పరీక్ష చేయించుకోవాలని డాక్టర్ శ్రీహర్ష అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మయపాలెం పీహెచ్‌సీలో 104 వాహనం వైద్యులు, సిబ్బంది క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ హర్ష టీబీ డిపార్ట్‌మెంట్ ద్వారా 100 రోజులు టీబీ ముక్త్ భారత్ పోగ్రాంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధికి సంబంధించి పూర్తిగా ఉచితంగా సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ వ్యాధికి మందలు వాడే క్రమంలో నిక్షయ్ పోషణ యోజన నిమిత్తం, ప్రతి నెల రూ.100 బాధితుల అకౌంట్‌లో జమ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పీపీఎం సమన్వయకర్త రాజశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫైనాన్స్ సంస్థల వేధింపుల నుంచి కాపాడండి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎస్సీ, ఎస్టీలు

పంగులూరు, జూలై 16(ఆంధ్రజ్యోతి): ఫైనాన్స్ సంస్థల నుంచి అవసరాల కోసం తీసుకున్న అప్పు తిరిగి చెల్లించ లేదంటూ తాము నివ సించే ఇళ్లకు తాళాలు వేసి వేదిస్తున్నారని తహసీల్దార్ సింగారావు, బైట మంజులూరు గ్రామ ఎస్సీ, ఎస్టీలు మొరపెట్టుకున్నారు. తమ కుటుంబ అవసరాల కోసం, వ్యవసాయ పెట్టుబడులు కోసం మైక్రో ఫైనాన్స్ సంస్థల నుంచి అప్పు తీసుకున్నామని తెలిపారు. తీసుకున్న అప్పులో కొంత మొత్తం చెల్లించామన్నారు. పంటలు పండక, తీసుకున్న కుటుంబ యజమాని మృతిచెందడంతో కిస్తీలు చెల్లించ లేక పోయా మన్నారు. అప్పు తీసుకునే సమయంలో ఇంటిని తాకట్టు పెట్టారనే నెపంతో తాము నివసించే ఇళ్లకు తాళాలు వేసి ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులు ఇబ్బంది పెడుతున్నారని తమకు రక్షణ కల్పించాలంటూ గ్రామానికి చెందిన సీ.హెచ్.నాగార్జున, నవీన్, గోవర్ధన్, యహోషోవా, సీతమ్మ, చిన్నమ్మాయి మరికొందరు తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు.

సంక్షేమ పథకాలపై ఇంటింటికి ప్రచారం



పథకాలపై అవగాహన కల్పిస్తున్న కౌన్సిలర్ తిరుపతమ్మ, నేతలు

అద్దంకి, జూలై16 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో అమలు చేసిన పథకాలు గురించి బుధవారం అద్దంకి పట్టణంలోని 4 వ వార్డులో కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు మాగులూరి గోపాలకృష్ణమూర్తి, దూళిపాళ్ల వెంకటరత్నం, శివకుమారి, బాచిన సురేష్‌బాబు, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి టీడీపీ కార్యకర్త కాలరెగరేసేలా పాలన

ఇన్‌చార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి



విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పార్థసారథి

చీరాల, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అబద్దమని అంబేడ్కర్ రాజ్యాంగం ప్రకారమే టీడీపీ కార్యకర్త కాలరెగరేసుకునేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలన సాగిస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జీ మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ కృష్ణప్రసాద్ స్థానిక శాసనసభ్యులు ఎంఎం కొండయ్యలు పేర్కొన్నారు. ఆధ్వర్యంలో బుధవారం కిరాణా మర్చంట్ అసోసియేషన్ మండపంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో మత్స్యకారులకు వేట విరామం సమయంలో రూ.10 వేలు ఉండగా రెట్టింపు చేసి రూ.20 వేలు అందించినట్లు తెలిపారు. అలాగే చేనేతల సమస్యలు గుర్తించి 200 యూనిట్లు ఉచిత విద్యుత్‌తో పాటు, ముడి సరుకుపై జీఎస్టీ ఎత్తివేసినట్లు వివరించారు. పొగాకు రైతులకు ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి భరోసా కల్పిస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా మెగా డీఎస్సీతో 20 వేలుకు పైగా నిరుద్యోగలకు ఉద్యోగాలు, ఆగస్టులో ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నట్లు వివరించారు. అదనంగా రైల్వేలైన్‌లు, ఒంగోలు పాసింజర్ రైలు పునః ప్రారంభించినట్లు చెప్పారు. వందేభారత్‌ను చీరాలకు స్టాప్ కలిగించేలా చూస్తున్నట్లు చెప్పారు. కుక్కతోక వంకర అన్నచందంగా వైసీపీ నేతలు బుద్దిమాలిన చర్యలు చేస్తూ వివాదాలు సృష్టిస్తున్నట్లు వివరించారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలు వివరించి అభివృద్ధి జరిగేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్, మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ కొతవరపు జనార్ధనరావు, పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'రప్పా.. రప్పా' అంటే రప్పాడించేస్తారు..!

చీరాల, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : జగన్ రెడ్డిని జనం ఇంటికే పరిమితం చేసినా బుద్ది రావడం లేదని, ఖాళీగా ఉండి సినిమా డైలాగులు వల్లెవేస్తున్నారని బాపట్ల జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొలుసు పార్థసారధి విమర్శించారు. 'రప్పా రప్పాకాదు, జనంలోకి వస్తే జగన్‌ను రప్పాడిస్తారు' అని సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం చీరాల్లో ఓ సభలో వైసీపీ పార్టీ వ్యవహారశైలిపై నిప్పులు చెరిగారు. జగన్‌హయాంలో మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని గందరగోళంలోనికి నెట్టారన్నారు. వైజాగ్‌లో రూ.500 కోట్లుతో కుటుంబ సభ్యులకు అభీష్టం మేరకు బంగ్లా నిర్మించుకున్నాడన్నారు. పోలవరం పూర్తి చేస్తామని ఆ ప్రభుత్వంలోని ఓ మంత్రి అసెంబ్లీ సాక్షిగా తొడలు కొట్టాడని, అయితే అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు కూడా లేవంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాల నలో పరిశ్రమలు లేవని పెట్టుబడులు అంతకన్నా లేవు. నిరుద్యోగులకు మొండి చేయి చూపి అబద్దపు ప్రచారాలకే పరిమిత మయినట్లు వివరిం చారు. సిట్ విచారణలో రూ.3500 కోట్లు లిక్కర్ స్కాం బయట పడిందని చెప్పారు. అప్పులు మిగిల్చి నేరస్థుల పరామర్శలకు బాటలు వేసినట్లు చెప్పారు. గతప్రభుత్వం హయాంలో రేపల్లె రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాంపై మహిళపై అత్యాచారం జరిగినప్పుడు పరామర్శ లేదు. చెరుకుపల్లిలో బాలుడిని సజీవదహనం చేసినప్పుడు పరామర్శల్లేవు. తెనాలిలో పలు కేసుల్లోని నేరస్థులను జగన్ పామర్శించడం సిగ్గుచేటని అన్నారు. కూటమి ప్రభుత్వ పరిపాలన ఓర్వలేకే జగన్ చీకట్లో చంపేయండి, పట్ట పగలు వేసేయండి, రప్పా రప్పా చేయండని సినిమా డైలాగులు చెబుతున్నట్లు మంత్రి దుయ్యబట్టారు.

మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నరేంద్రకు అభినందనలు



నరేంద్రను అభినందిస్తున్న మంత్రి రవికుమార్

బల్లికురవ, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకులు దేవినేని నరేంద్ర వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్‌కు ఎంపిక కావడంతో బుధవారం సంతమాగులూరులో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రులు కింజారపు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా బల్లికురవ మండలంలోని అన్ని గ్రామాల టీడీపీ పార్టీ శ్రేణులు ర్యాలీగా సంతమాగులూరు మార్కెట్ యార్డుకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చైర్మన్ తేలప్రోలు రమేష్, వైస్ చైర్మన్ దేవినేని నరేంద్రకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు మార్కెట్ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. వైస్ చైర్మన్‌కు అభినందనలు తెలిపిన వారిలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ జాష్టి వెంకటనారాయణ బాబు, నేతలు జాష్టి శ్రీరంగ నాయకులు, మలినేని గోవింద రావు, గొట్టిపాటి లక్ష్మయ్య, శంకర్, ఆళ్ల చంద్రమౌళి, గాయిత్రి ఇండస్ట్రీస్ అధినేత దేవినేని శ్రీనివసారావు, దేవినేని వేణుబాబు, చిట్టిపోతు నరేంద్ర, గొట్టిపాటి మారుతి, గోగినని వేణుబాబు, ఆలోకం సురేష్, కోడెల శ్రీనివాస్, మలాల్దఇ వేణుగోపాల్, చెరుకూరి హరిష్, గరికపాటి సుబ్బారావు, మానం శ్రీధర్, నీటి సంఘం అధ్యక్షులు యాగంటి సింగరయ్య, కక్కెర సుబ్బారావు, మామిళ్లపల్లి ప్రవీణ్, దద్దాల అంజయ్య అమరనేని కాశీయ్య తదిత రులు వైస్ చైర్మన్‌కు పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పుమాగులూరు గ్రామంలో బుదవారం రాత్రి వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

మధ్యవర్తిత్వం ద్వారా కక్షలు కార్పణ్యాలకు చెక్



ర్యాలీలో పాల్గొన్న న్యాయాధికారి ప్రశాంతి, న్యాయవాదులు

పర్చూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : మధ్యవర్తిత్వం ద్వారా కక్షలు కార్పణ్యాలకు చెక్ పెట్టవచ్చని మధ్యవర్తిత్వ న్యాయవాధి ఎం.రవీంద్రనాధ్ రెడ్డి అన్నారు. కక్షలు కార్పణ్యాలకు పోయి జీవితాన్ని వృధా చేసుకోవద్దన్నారు. మధ్య వర్తిత్వంపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో సీనియర్, జూనియర్ న్యాయాధికారులు కె.ప్రశాంతి, పి.శాంతి పాల్గొన్నారు. కోర్టు భవనాల సముదాయం నుండి స్థానిక బొమ్మల సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమంలో బార్‌అసోషియేషన్ అధ్యక్షులు పూరిమెట్ల జాన్‌బాబు, కార్యదర్శి షేక్.రుక్సానా, కోశాధికారి కరి ప్రవీణ్, సీనియర్ న్యాయవాధులు రావి సత్యన్నారాయణ, రావి శ్రీనివాసరావు, రాఘవయ్య, రమణి, ధనలక్ష్మి, కొమ్మాలపాటి రవి, స్థానిక కోర్టు సిబ్బంది పాలొన్నారు.

మూత'బడి'లు

(5వ పేజీ తరువాయి)

మూతపడే పరిస్థితి ఉందని అధికారులకు తెలియజేశారు. దీంతో వెంటనే కొంతమంది ఉపాధ్యాయులను కొన్ని పాఠశాలల్లో అధికారులు సర్దుబాటు చేశారు.

వలంటీర్లను నియమించినా..

మూడు జిల్లాల పరిధిలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక మూతపడే పరిస్థితులు నెలకొనడంతో కొన్ని ప్రాంతాల్లో వలంటీర్లతో సరిపెడుతున్నారు. ఇందుకు స్థానికంగా ఉన్న స్వచ్ఛంద సంస్థలు సహకరిస్తున్నాయి. స్వచ్ఛంద సంస్థలు సహకారంతో విద్యా వలంటీర్లను నియమించిన అత్యధిక పాఠశాలల్లో ఇంకా ఉపాధ్యాయుల కొరత నెలకొని ఉంది. వెల్దుర్తి మండల పరిధిలోని పాఠశాలల్లో అసిస్ట్ అనే సంస్థ 16 మంది విద్యా వలంటీర్లను నియమించిందని వెల్దుర్తి ఇన్చార్జి ఎంఈవో ఖాసిం తెలిపారు. వారికి నెలకు రూ.8000 చెల్లించేందుకు ఆ సంస్థ సుముఖత వ్యక్తం చేసినట్లు చెప్పారు.

క్లస్టర్లలో ఖాళీగా ఉపాధ్యాయులు

బదిలీల సందర్భంగా కొంతమంది ఉపాధ్యాయులు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని క్లస్టర్ పరిధిలో ఖాళీలను కోరుకుని అతి తెలివి ప్రదర్శించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు పడాల్సి ఉండగా క్లస్టర్ పరిధిలో ఉన్న ఉపాధ్యాయులు ఖాళీగా ఉంటూ కాలక్షేపం చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఉదాహరణకు ఒక క్లస్టర్ పరిధిలో పదిమంది ఉపాధ్యాయులు ఉంటే ఆ క్లస్టర్లో పరిధిలోని పాఠశాలల్లో ఎవరైనా సెలవు పెడితే అక్కడికి వెళ్లి పాఠాలు బోధించాలి. అయితే దాదాపు 200 మందికి పైగా ఉపాధ్యాయులు క్లస్టర్లలో ఖాళీగా ఉంటూ కాలం వెళ్లదీస్తున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. గుంటూరు నగరం నుంచి మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌కు దాదాపు 30 మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. ఇందులో పదిమంది క్లస్టర్ ఉపాధ్యాయులు ఉన్నారు. బదిలీ అయిన క్లస్టర్ ఉపాధ్యాయుల్లో ఇద్దరు మాత్రమే విధుల్లో చేరగా ఎనిమిది మంది విధుల్లో చేరలేదు. సాక్షాత్తు విద్యామంత్రి లోకేశ్ ప్రాతినిధ్యం వహించే మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లోనే ఇలా ఉందంటే మిగిలిన చోట్ల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

వైసీపీని వీడి బిజేపీలో చేరిక



బీజేపీలో చేరుతున్న జువ్వి రాము

అద్దంకి, జూలై16(ఆంధ్రజ్యోతి): వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి, శింగరకొండ లక్ష్మీనరశింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ జువ్వి రాము బుధవారం విజయవాడలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు బంగారుబాబు, నేతలు పరుచూరి శ్రీనివాసరావు, జాగర్లమూడి యలమంద రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి సత్యకుమార్, మధకర్‌జీ, ఆర్.శ్రీనివాస్‌లను కలిశారు.

మించాలకే మున్సిపల్ పీఠం

(5వ పేజీ తరువాయి)

బయటకు వెళ్లిపోగా 20 మంది టీడీపీకి మద్దతిచ్చిన కౌన్సిలర్లు, 5 గురు ఆమంచి వర్గీయులు, ఎంపీ తెన్నేటి, ఎమ్మెల్యే కొండయ్యతో కలుపుకుని మొత్తం 27 మంది మించాలకు అనుకూలంగా ఓటేయ డంతో ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించిన చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు చైర్మన్‌గా సాంబశివరావు ఎన్నికైనట్లు ప్రకటించి బాధ్య తలు అప్పజెప్పారు. వైస్ చైర్మన్ ఎన్నిక గురు వారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు

ఫలించిన బుజ్జగింపులు

ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే కొండయ్యలు కౌన్సిలర్ పొత్తూరు సుబ్బయ్య ఇంటికి వెళ్లి ఆయనను బుజ్జగించారు. పార్టీలో భవిష్యత్తులో ఎన్నో అవకాశాలు ఉంటాయని, సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని సుబ్బయ్యకు నేతలు వివరించారు. చైర్మన్ మించాలతో కలిసి పట్టణ అభివృద్ధికి పనిచేయాలని కోరారు. దీనితో మెత్తబడిన ఆయన సాయంత్రం చీరాల పార్టీ కార్యాలయంలో జరిగిన మీటింగ్‌కు హాజరవడంతో కథ సుఖాంతమైంది.

గుండ్లకమ్మ నుంచి సాగునీరు విడుదల చేయాలి

మద్దిపాడు, జూలై 16(ఆంధ్రజ్యోతి): గుండ్లకమ్మ రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువలకు సాగునీరు అందించాలని వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రం రైతు సంఘం అధ్యక్షుడు అబ్బూరి శేషగిరిరావు, తెలుగు రైతుసంఘం అధ్యక్షుడు రావి ఉమామహేశ్వరరావు, కాకర్ల విజయ్‌కుమార్ బుధవారం జిల్లా అధికారులను కలిసి విన్నవించారు. రైతులు జామ తోటలకు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల గుండ్లకమ్మ కాలువలకు సాగునీరు విడుదల చేసి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు చదువుతోపాటు నైపుణ్యాలు అవసరం



విజేతలైన విద్యార్థులతో హెచ్‌ఎం గంగాధరరావు

అద్దంకిటౌన్, జూలై 16(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు పలు రకాల విద్యల్లో నైపుణ్యం సాధించాలని హెచ్‌ఎం పి.గంగాధరరావు అన్నారు. మంగళవారం ప్రపంచ యువజన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పలు వృత్తి ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు పతకాలు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో శివరామకృష్ణ, ఎస్‌కె.ఆలీ, వి.యలమంద తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రోత్సాహం



ప్రతిభచాటిన వారిని అభినందిస్తున్న గ్రామ పెద్దలు

పంగులూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోటపాడు ఉన్నత పాఠశాలలో గత ఏడాది ఎన్‌ఎంఎం పోటీ పరీక్షలో ప్రతిభ చాటిన ఐదు గురు విద్యార్థులకు ఎన్‌ఆర్‌ఐ గుంటుపల్లి రాజేంద్ర, పఠాన్ కాలేషావలిఖాన్‌లు నగదు ప్రోత్సాహం అందించారు. రాజేంద్ర రూ.12 వేలు, కాలేషావలిఖాన్ రూ.10 వేలు నగదు ప్రోత్సాహం అందించగా, గ్రామపెద్దలు ఆ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వి.వేణుబాబు, గ్రామపెద్దలు తాటి సుబ్బారావు, కృష్ణమూర్తి, కోటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి



చర్చాగోష్ఠిలో మాట్లాడుతున్న అధికారులు

ఇంకొల్లు, జూలై 16, (ఆంధ్ర జ్యోతి) : రైతులు వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని తక్కువ ఖర్చుతో అధిక దిగు బడులతో లాభాలు పొందాలని బాపట్ల జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా.ఉషా సూచించారు. ఇంకొల్లు కెఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో గ్రోమోర్ కంపెనీ సహకారంతో నానో ఎరువుల వినియోగంపై బుధ వారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ఎం ఉషా మాట్లాడుతూ పంట సాగులో నానో ఎరువుల వినియోగం ప్రాధాన్యతను వివరించారు. రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఎక్కువ మోతాదులో ఎరువుల వాడకాన్ని తగ్గించి లాభాలు పొందాలన్నారు. రైతుల సందేహాలకు సూచనలు చేశారు. కార్యక్రమంలో డా.ఆకాష్, చక్రవర్తి, గ్రోమోర్ సంస్థ ప్రతినిధులు, మోహన్, హరినారాయణ, తిరుపతిరావు, రైతులు పాల్గొన్నారు.

చిన్నారికి ఆర్థిక సాయం అందజేత



చిన్నారికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

ఇంకొల్లు, జూలై 16, (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో బాధపడుతున్న ఓ చిన్నారికి ఇంకొల్లు ఐసీడీఎస్ సిబ్బంది దాతృత్వంతో రూ.25 వేలు నగదు బుధ వారం ఆ కుటుంబసభ్యులకు అందజేశారు. ఇంకొల్లు అంకమ్మకాలనీకి చెందిన బత్తుల శ్రీను, అఖిల దంపతుల రెండవ కుమారుడు తరుణ్ ఊపిరితిత్తుల కేన్సర్‌తో బాధపడుతుండగా వారి ఆర్థిక పరిస్థితి దీనస్థితిలో ఉంది. దీంతో సీడీపీవో సులోచనరాణి ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తరుణ్ వైద్యఖర్చుల నిమిత్తం రూ.25 వేలు అందజేశారు. దాతలు సహకరించి తరుణ్ ప్రాణాలు కాపాడాలని తల్లిదండ్రులు శ్రీను, అఖిల వేడుకున్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్‌వో డాక్టర్ విజయమ్మ

చినగంజాం, జూలై 16(ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆమె సందిర్శించి, ఆశలు, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో కాన్పులు నిర్వహించాలన్నారు. గర్భిణులు, పోస్ట్‌నేటల్ 0-5 సంవత్సరాల పిల్లలు నమోదు చేసి వారికి తగిన ఆరోగ్య జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఎన్‌సీడీ, అబ్బా ఐడీలు వెంటనే పూర్తి చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. లెపర్సీ, టీబీ కేసులకు చికిత్సను కొనసాగించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికిన్‌గున్యా, వ్యాధులకు సంబంధించిన కేసులు రాకుండా ఫ్రైడే డ్రైడే పాటించాలన్నారు. ప్రతి సచివాలయం నందు తాగునీరు నమూనాలను పరీక్షలు చేయాలన్నారు. 104 సర్వీస్ నందు ఎక్కువ మందికి సర్వీసులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో 104 నోడల్ అధికారి బీవి.బ్రహ్మం, వైద్యాధికారులు పీ.సాయిశ్రీచరణ్, సీ.హెచ్.సిరివెన్నెల, హెల్త్ సూపర్‌వైజర్ చిరంజీవి, 104 డీఈవో పొదిలి రాఘవ, హెల్త్ అసిస్టెంట్ ఎన్.మురళి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురంలో జలజీవన్ మిషన్ పనులు



పైప్‌లైన్ పనులు పరిశీలిస్తున్న కొటికలపూడి సర్పంచ్ పూనాటి విక్రమ్

అద్దంకి, జూలై16 (ఆంధ్రజ్యోతి): మండ లంలోని కొటికలపూడి పంచాయతీ పరిధిలోని పార్వతీపురంలో జలజీవన్ మిషన్ ద్వారా సుమారు రూ. 30 లక్షలతో చేపట్టిన ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఇచ్చేందుకు పైప్ లైన్ పనులు చేపట్టారు. పనులను బుధవారం కొటికలపూడి సర్పంచ్ పూనాటి విక్రమ్ పరిశీలించారు. త్వరలో మిగిలిన పనులను పూర్తి చేసి ఇంటింటికి కులాయిల ద్వారా నీటి సరఫరా చేయనున్నట్లు తెలిపారు.

లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలను కొనుగోలు చేయాలి

యద్దనపూడి,(మార్టూరు)జూలై16: రైతులు విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలని, లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలును కొనుగోలు చేయాలని ఏవో కుమారి అన్నారు. బుధవారం యద్దనపూడి మండలంలోని తనుబొద్దివారిపాలెం, మున్నంగి వారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయా గ్రామాలలోని రైతులను ఉద్దేశించి కుమారి మాట్లాడారు. అధికారుల సిఫారుసు మేరకే రైతులు పొలాలకు రసాయనిక ఎరువులను వినియోగించాలన్నారు. రబీలో శనగ సాగుచేసే రైతులు ప్రస్తుతం పొలాలను ఖాళీగా ఉంచకుండా, పచ్చిరొట్టగా, పెసర, మినుము పంటను సాగు చేసుకోవాలన్నారు. అదే విధంగా రబీలో శనగ పంటను సాగు చేసుకోవాలన్నారు. అయితే శనగలో వచ్చే ఎండు తెగులు నివారించడానికి పంటమార్పిడి పాటించాలన్నారు. కార్యక్రమంలో వీఏఏ సుదర్శిని రైతులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

సంతమాగులూరు జులై 16 (ఆంధ్రజ్యోతి) : రైతులకు అండగా టీడీపీ ప్రభుత్వం ఉంటుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజవరపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం మండలంలోని పుట్టావారిపాలెం గ్రామంలోని సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకవర్గం ప్రమాణస్వీకరానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు సాగు చేసిన రైతులను ఆదుకునేందుకు రూ.270 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతులకు ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ డబ్బులను వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన ప్రతి హామీని అమలుజేస్తోందన్నారు. గత వైసీపీ హయాంలో రాష్ట్రంలో పాలన భ్రష్టుపట్టింద న్నారు. నాడు వైసీపీ చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా కొనసాగిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక్క రోజైనా తాడేపల్లి గడప దాటి జనంలోకి రాలేదన్నారు. జగన్ లాంటి దుర్మార్గపు నాయకుడిని తాను చూడలేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మద్యం ద్వారా రూ.32 వేల కోట్లను దోచుకున్నారన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ సంతమాగులూరు, బల్లికురవ మండలాల పరిధిలోని రైతులు ఇబ్బంది పడకుండా పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పెన్షన్లకు రూ.33 వేల కోట్ల ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నాలుగుసార్లు విద్యుత్ చార్జీలు పెంచారన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కరెంటు చార్జీలు పెంచే ప్రసక్తే లేదన్నారు. జగన్ సొంత కారు కింద కార్యకర్త పడి మృతిచెందితే ఆ పార్టీ కార్యకర్తను పట్టించుకున్న దాఖాలు లేవన్నారు. పరామర్శల తోటే కాలం వెల్లదీస్తున్నారన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు తెలియని వైసీపీని ఎన్నికల కమిషన్ గుర్తింపు రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ముందుగా నాయకులు, కార్యకర్తలు అడ్డరోడ్డు జంక్షన్ లో మంత్రులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్, వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర 14 మంది డైరెక్టర్లతో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు, నాగినేని రామకృష్ణ, అద్దంకి మార్కెట్ యార్డ్ చైర్మన్ పద్మ, చేవూరి వాసురెడ్డి, అట్లా పెద్ద వెంకటరెడ్డి, అట్లా చిన్నవెంకటరెడ్డి, గ్రామ సర్పంచి గురుయాదవ్, ఆలూరి శ్రీనివాసరావు, చింతా రామారావు, బత్తుల రామకోటయ్య, చల్లా కృష్ణ, కొణికి గోవిందమ్మ, దూపాటి ఏసోబు, నాగబోతు సుజాత, కొప్పాక కొండలు, డి గాలెయ్య, పాల్గొన్నారు.



హాజరైన రైతులు





మాట్లాడుతున్న మంత్రి అచ్చెనాయుడు, పక్కన రవికుమార్, ప్రమాణం చేస్తున్న రమేష్

పారదర్శకంగా పొగాకు కొనుగోళ్లు

మార్క్‌ఫెడ్ డీఎం కరుణ శ్రీ

పర్చూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : పారదర్శకంగా నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేపడుతున్నామని మార్క్‌ఫెడ్ బాపట్ల జిల్లా డీఎం కరుణశ్రీ అన్నారు. నల్లబర్లీ పొగాకు సాగులో పర్చూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందు వరసలో ఉందన్నారు. నల్లబర్లీ పొగాకు రైతులకు మేలు చేకూర్చేందుకే ప్రభుత్వం కొనుగోలుకు శ్రీకారం చుట్టిందన్నారు. బాపట్ల జిల్లా వ్యాప్తంగా రైతుల వద్ద 74,000 టన్నులు పొగాకు నిల్వలు ఉన్నాయన్నారు. అందులో మార్క్‌ఫెడ్ ద్వారా 20,000 టన్నుల పొగాకు కొనుగోలు చేసేవిధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఆ మేరకు కొనుగోలుకు సంబంధించి ఇప్పటికే 30 కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రోజుకు 300 నుండి 400 వందల క్వింటాలు కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికే 3,400 టన్నుల నల్లబర్లీ పొగాకును రైతులవద్ద నుండి కొనుగోలు చేశామన్నారు. దీనికి సంబంధించి నగదు రైతుల ఖాతాలో జమచేయనున్నట్లు తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.



కరుణ శ్రీ

ఖాళీ గోదాముల అద్దెకు ప్రకటన

పర్చూరు : పొగాకును స్టోరేజ్ చేయడానికి 10,000 చదరపు అడుగుల నుండి 1,00,000 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఖాళీ గోదాములను అద్దె ప్రాతిపదికన తీసుకుంటున్నట్లు ఏపీ మార్క్‌ఫెడ్ జిల్లా కార్యాలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగులు ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతుల వద్ద సుమారు 74 వేల మెట్రిక్ టన్నుల పొగాకు ఉంటుందని అంచనా ఉండగా, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో గోదాములు సరిపోయే పరిస్థితి లేదని మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ తెలిపారు. గోదాములు అద్దెకు ఇవ్వదలచిన వారు ఏపీ మార్క్‌ఫెడ్ జిల్లా కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

ఆవులదొడ్డి గొల్లపాలేన్ని మోడల్ విలేజ్‌గా అభివృద్ధి చేస్తా

- మండల స్థాయి అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

చినగంజాం, జూలై 16 (ఆంధ్ర జ్యోతి) : పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆవులదొడ్డి కొత్తగొల్ల పాలెం గ్రామాన్ని మోడ ల్ గ్రామంగా తీర్చిదిద్దేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అద్భుత ప్రణాళికలు రచించాలని పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. మండలంలోని గొనసపూ డి గ్రామంలో మండలస్థాయి అధికా రులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయంగా గ్రామాన్ని సందర్శించి గ్రామ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేలా అన్ని శాఖలు పగడ్బందీ ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు. ఇప్పటికే గ్రామంలో సిమెంట్ రోడ్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఇంటికి సోలార్ సిస్టం ఏర్పాటు చేసేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి గ్రామంలో అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో వసతులు కల్పించేలా అద్భుత ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నిత్యం అవసరమయ్యే రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, మంచినీటి సమస్యలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మురుగు నీరు ఎక్కడ నిల్వ లేకుండా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాల న్నారు. కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటినందించాలని ప్రణాళికలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఇంటికి పైపులైను నిర్మాణం చేపడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. నియోజకవర్గంలో అర్హులందరికీ ఇళ్లస్థలాలు అందిస్తామన్నారు. మండలంలోని గొనసపూడి గ్రామంలో అర్హులకు ఇంటి స్థలాలు అందించేందుకు శరవేగంగా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ జె.ప్రభాకరరావును ఎమ్మెల్యే ఏలూరి ఆదేశించారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త విక్రం నారాయణరావు, మండల టీడీపీ అధ్యక్షులు పొద వీరయ్య, బత్తుల శ్రీనివాసరావు, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏ.ఈలు డి.దాసు, బసవరాణి, ఏపీఎం జి.పెదసుబ్బారావు, ఏపీవో జె.లక్ష్మీదేవి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి

రేపు మండల సర్వసభ్య సమావేశం

చినగంజాం, జూలై 16(ఆంధ్రజ్యోతి) : మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 18న ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు కోమట్ల అంకమ్మరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, మండల స్థాయి అధికారులు, గ్రామ కార్యద ర్శులు సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈవో

మార్టూరు, జూలై16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వలపర్ల జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని బుధవారం యంఈవో వస్రాంనాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలను, స్కూల్ బ్యాగ్‌లను సక్రమంగా పంపిణీ చేశారా..? అని ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో సీఆర్పీలు శ్రీనివాసరావు, తిరుపతమ్మలు పాల్గొన్నారు.



సాయిరాం.. సాయిరాం!

● వైభవంగా బాబా నగరోత్సవం

నెల్లూరు (సాంస్కృతికం, ఆంధ్రజ్యోతి) : నెల్లూరులో బుధవారం రాత్రి సాయిబాబా నగరోత్సవం వైభవంగా జరిగింది. గాంధీబొమ్మ సెంటర్ సమీపంలో ఉన్న సాయిబాబా మందిరంలో జరుగుతున్న గురుపౌర్ణమి ఉత్సవాల్లో భాగంగా ఉదయం మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, సహస్ర నామ పూజలు జరిగాయి. నాలుగు పూటలా షిరిడీ హారతులిచ్చారు. సాయంత్రం నగరోత్స వంలో విశేష పుష్ప, విద్యుద్దీపాలంకరణలో గంధర్వ వాహనంపై సాయినాథుడు దర్శనమిచ్చాడు. బ్యాంకు కచ్చేరీ, విచిత్ర వేషధారణలతో ఊరేగింపు సందడిగా సాగింది. భక్తులు బాబా నామస్మరణతో అడుగడుగునా కర్పూర నీరాజనాలు అర్పించారు. కాగా, గురుపౌర్ణమి ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ జరుగుతుందని మందిరం చైర్మన్ మన్నెం అమరనాథ్‌రెడ్డి తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

సమాచారం ఇవ్వకపోతే ఎలా?

● విజిలెన్స్ కమిటీలో పుస్తకాల పంపిణీ
● సభ్యుల ఆగ్రహం ● అధికారికి నోటీసులివ్వాలని కలెక్టర్ ఆదేశం
● ఎస్సీ, ఎస్టీ కేసులపై చర్చ



హాజరైన అధికారులు, సభ్యులు

నెల్లూరు(హరనాథపురం), జూలై 16(ఆంధ్రజ్యోతి) : జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, సమావేశ మందిరంలో అజెండా పుస్తకాలను పంపిణీ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ అధికారికి నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ ఆనంద్, జిల్లా రెవెన్యూ అధికారి హుస్సేన్ సాహెబ్‌ను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన భవన్‌లో జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. సభ్యులకు ముందస్తుగా తెలియచేయకుండా, వారి సూచనలు, సలహాలను అజెండాలో పేర్కొనకుండా నేరుగా సమావేశంలో పుస్తకాలను పంపిణీ చేశారు. దీనిపై కమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సంబంధిత అధికారులపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. కాగా, ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కేసులపై చర్చించారు. ఈ ఏడాది మే 31 నాటికి ఎస్సీ, ఎస్టీల మీద 88 రకాల కేసులు నమోదయ్యాయని, అవి దర్యాప్తు దశలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ త్రైమాసికంలో 35 కేసులకు రూ.15లక్షల పరిహారం ఇచ్చారని, ఇంకా చార్జిషీట్ నమోదు చేసి బాధితులకు పరిహారం ఇచ్చేందుకు రూ.2.7కోట్లు అవసరమని పేర్కొన్నారు. తదుపరి సమావేశం నాటికి పరిహార వివరాలు పూర్తి స్థాయిలో ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు లేవనెత్తిన పలు అంశాలపై కలెక్టర్ స్పందించారు. కరేడు భూములకు సంబంధించి 4800 ఎకరాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చినట్లు చెప్పారు. ఎమ్మెల్సీ బల్లి కల్యాణ చక్రవర్తి మాట్లాడుతూ మానిటరింగ్ కమిటీ సమావేశానికి అందరు సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, సంబంధిత శాఖల హెచ్‌వోడీలు హాజరయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ కృష్ణకాంత్, సాంఘిక సంక్షేమశాఖ డీడీ శోభారాణి, కమిటీ సభ్యులు ఏసుబాబు, ప్రభాకర్, శ్రీరాములు, స్వచ్ఛంద సంస్థల తరపున మురళీకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ రేషన్ కార్డు..

ఆగస్టులో పంపిణీ

కార్డుల కోసం 71,808 దరఖాస్తులు ● పేర్ల మార్పు కోసమే అత్యధికం



నెల్లూరు (హరనాథపురం, ఆంధ్రజ్యోతి) : వచ్చే నెల క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులు అందచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ నిరంతర ప్రక్రియ అయినా, తొలి విడతగా వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఆగస్టులో స్మార్ట్ రేషన్ కార్డులు అందచేయనుంది. మే 7వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులకు, ఉన్న కార్డులలో మార్పులు, చేర్పులు, సవరణల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. ఇప్పటివరకు జిల్లాలో 71,808 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తే రేషన్‌కార్డులలో పేర్ల జోడింపు కోసమే అధికంగా ఉన్నాయి. కొత్తగా కుటుంబ సభ్యుడి జోడింపు, వివాహమైన మహిళలు, పుట్టిన పిల్లలను చేర్పించాలని దరఖాస్తులు వచ్చాయి.

● పేర్లు చేర్చినా అందని రేషన్

సచివాలయాలలో రేషన్‌కార్డులలో పేరు చేర్పు కోసం దరఖాస్తు చేసి రెండు నెలలైనా చాలా మందికి సరుకులు అందటం లేదు. పేరు చేర్చిన వారి వివరాలు రాష్ట్రస్థాయిలో డైనమిక్ కీ రిజిస్టర్‌లో నమోదవుతాయని తెలిసింది. ఈ రిజిస్టర్‌లో ప్రతి నెలా 15వ తేదీలోపు పేరు నమోదైనప్పుడు వారికి మరుసటి నెలలో రేషన్ విడుదల చేసి ఇవ్వాలి. కానీ అలా జరగడం లేదు. రెండు నెలలైనా రేషన్ అందకపోవటంతో కొత్తగా పేరు చేర్చుకున్న వారు ఎవరికి చెప్పుకోలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నెలా 15లోపు కార్డులో పేరు నమోదైన వారికే పక్క నెలలో రేషన్ ఇస్తారని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎస్.విజయ కుమార్ తెలిపారు.

వచ్చిన దరఖాస్తుల వివరాలు	
మొత్తం దరఖాస్తులు	: 71808
కార్డుల్లో చిరునామాల మార్పు	: 1986
వివరాల మార్పు	: 354
ఆధార్ సీడింగ్ సవరణ	: 1318
చౌకధరల దుకాణాల రెన్యువల్	: 21
కార్డులలో పేర్లు చేర్చడానికి	: 49140
పేర్లు తొలగించడానికి	: 1846
కొత్తకార్డుల కోసం	: 9771
కార్డుల విభజన కోసం	: 7334
ప్రభుత్వానికి సరెండర్ చేసినవి	: 38

చెన్నై కాదు.. కాకినాడ!

● రేషన్ బియ్యం తరలింపునకు అధికారుల ఆదేశం?
● ఖర్చు పెరుగుతుందంటున్న మిల్లర్లు, వ్యాపారులు
● చెన్నై మార్గంలో పెరిగిన నిఘా
● గోదాముల్లో పేరుకుంటున్న నిల్వలు
● లోపాయికారి ఒప్పందం కోసం విశ్వప్రయత్నాలు



కావలి, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : పేదోళ్ల బియ్యం బొక్కుతున్న అక్రమార్కులకు వింత సమస్య వచ్చి పడింది. మొన్నటిదాకా చెన్నై పోర్టుకు తరలిస్తుండగా, తాజాగా కాకినాడ పోర్టుకు తరలించాలని అధికారులు హుకుం జారీ చేశారు. దీనివల్ల రవాణా చార్జీలు పెరగడంతోపాటు చెక్‌పోస్టుల తనిఖీలతో తమ గుట్టు రట్టు అవుతుందని మథనపడుతున్నారు. కాగా గతంలో ఉన్న కృష్ణపట్నం పోర్టులో బియ్యానికి రెండు ప్లాట్‌ఫారాలను తిరిగి పునరుద్ధరించాలని అధికారులను కోరారు. అయితే వారి నుంచి సరైన సమాధానం రాకపోవటంతో రైస్‌మిల్లర్ల అసోసియేషన్ నాయకులు జిల్లాలోని ఓ అమాత్యుడిని కలిసి ప్లాట్‌ఫారాల గురించి చర్చించినట్లు తెలిసింది.

● చెన్నైకి ఆగిన రవాణా

వెంకటాచలం వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి నిఘా పెంచడంతో నెల రోజులుగా చెన్నై పోర్టుకు బియ్యం పంపకుండా ఆపేశారు. అదే సమయంలో చెన్నై పోర్టులో బయ్యర్లు కూడా బియ్యం ధరలను పూర్తిగా తగ్గించారు. గతంలో పోర్టుకు చేరవేసిన బియ్యానికి కిలోకు రూ.34 ఇస్తుండగా ఇప్పుడు 27 ఇస్తున్నారు. దీంతో నెల రోజులుగా బియ్యం రవాణాను మిల్లర్లు చెన్నై పోర్టుకు ఆపేశారు.

● పేరుకు పోతున్న నిల్వలు

మిల్లుల్లో బియ్యం నిల్వలు పేరుకు పోతుండటంతో వాటిని ఎక్కడ అమ్మాలో వ్యాపారులకు అంతుపట్టడం లేదు. అయితే ఇంతలో అధికారులు మిల్లర్లపై దాడులు చేయడం ప్రారంభించారు. దీంతో వ్యాపారులు ఏదో ఒకవిధంగా చెన్నై పోర్టుకే బియ్యం రవాణా చేసేందుకు అక్కడ బయ్యర్లతో మాట్లాడుకుంటున్నట్లు తెలుస్తోంది. కావలి నుంచి చెన్నై పోర్టుకు టన్నుకు రూ.1100, నెల్లూరు నుంచి రూ.700 రవాణా ఖర్చు అవుతుంది. అదే కాకినాడకు కావలి నుంచి రూ.1800, నెల్లూరు నుంచి రూ.2300 వరకు ఉంటుంది. చెక్‌పోస్టులు కూడా ఎక్కువ ఉంటాయని ప్రతి చోట మామూలు చెల్లించుకునే దానికన్నా నెల్లూరుజిల్లా అధికారులకే ఆ మామూళ్లు ఇచ్చి చెన్నైకు వెళ్లడమే మేలని భావిస్తున్నారు. మిల్లుల్లో నిల్వలు ఉంచే కొద్దీ అధికారుల దాడులు పెరిగే అవకాశాలు ఉండటంతో చెన్నై వైపే మొగ్గు చూపుతున్నారు. అధికారులు కాకినాడ పోర్టుకు వెళ్ల మని ఎంత చెప్పినా ససేమిరా అంటున్నారు.

● వ్యాపారులు సన్నాహాలు

గతంలో ఇళ్ల వద్దకు వచ్చే ఎండీయూ వాహనదారులు రేషన్ కార్డుదారుల నుంచి 10 రూపాయలకు కిలో బియ్యం కొనేవారు. అయితే, గతంలో కొంతమంది గుప్పెట్లోనే ఉన్న రేషన్ బియ్యం అక్రమ వ్యా పారం కూటమి ప్రభు త్వం వచ్చాక పోటీ ఏర్పడింది. వ్యాపారులే కాదు... రేషన్ డీలర్లే వినియోగదారులు వద్ద రూ.18 నుంచి 20 లకు కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఆ బియ్యం చేతులు మారి రైస్ మిల్లు వద్దకు వెళ్లే సరికి రూ.25 పడుతోంది. మిలర్లు, ఖర్చులు, తరుగు తీసేస్తే పెంచిన ధరల ప్రకారం నష్టం వచ్చేలా ఉంది. దీంతో రేషన్ బియ్యాన్ని తగ్గించి కొనుగోలు చేయాలని వ్యాపారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

నిఘా పెంచాం

రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నట్లు మా దృష్టికి రావటంతో నిఘా పెంచి తనిఖీలు చేస్తున్నాం. చెన్నై కాకుండా కాకినాడ పోర్టుకు బియ్యం రవాణా చేయాలని ఎవరికీ చెప్పలేదు. ఏదైనా ప్రభుత్వ నిర్ణయం ఉంటే దానితో తమకు సంబంధంలేదు.

\- విజయకుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి



రావూరు గ్రామస్థులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

భూసేకరణపై రావూరులోనూ

నిరసన సెగ

● బీపీసీఎల్‌కు భూములు ఇవ్వం : గ్రామస్థుల తీర్మానం

కందుకూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : ఉలవపాడు మండలం కరేడులో భూసేకరణకు వ్యతిరేకంగా వెల్లువెత్తుతున్న నిరసనలు సమసిపోకముందే గుడ్లూరు మండలం రావూరులోనూ నిరసన సెగ మొదలైంది. బీపీసీఎల్‌కు తమ భూములు ఇచ్చేదే లేదని గ్రామస్థులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. 'కాలుష్య కర్మాగారం మాకొద్దు.. మాభూములే మాకు ముద్దు..' అంటూ సచివాలయం వద్ద, గ్రామ ప్రధాన కూడళ్లలో బుధవారం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రెండేళ్లుగా పరిశ్రమల కోసం భూసేకరణను వ్యతిరేకిస్తూ రావూరు గ్రామస్థులు ఐక్యంగా పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. తొలుత గత ప్రభుత్వంలోనే ఇండోసోల్ సోలార్ కంపెనీ కోసం చేవూరు, రావూరు, ఏలూరుపాడు గ్రామాల పరిధిలో 5400 ఎకరాల భూమిని సేకరించేందుకు జీవో విడుదల కాగా భూసేకరణను వ్యతిరేకిస్తూ రావూరువాసులు హైకోర్టును ఆశ్రయించారు. రైతుల సమ్మతితోనే భూములు తీసుకోవాలని లేనిపక్షంలో భూసేకరణ ఆలోచన విరమించుకోవాలని ప్రభుత్వానికి సూచిస్తూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో గత నెల చివరి వారంలో కలెక్టర్ ఆనంద్, కందుకూరు సబ్‌కలెక్టర్ తిరుమాణి శ్రీపూజ, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి రావూరులో గ్రామసభ ఏర్పాటు చేసి భూములకు ప్రభుత్వంతో చర్చించి మంచి ధర వచ్చేలా చూస్తామని ప్రతిపాదించారు. ఆ సందర్భంగా ఎకరానికి రూ.20 లక్షలు పరిహారం అందేలా చూస్తామని కలెక్టర్, ఎమ్మెల్యే రైతులకు చెప్పారు. ఆ ధరకు కూడా భూముల ఇచ్చేందుకు సమ్మతించని గ్రామస్థులు ఒకే కట్టుబాటుగా ఉండాలని కనీసం రూ.30 లక్షలు పరిహారం ఇస్తే తప్ప విలువైన భూములను ఇచ్చేది లేదని తీర్మానించుకున్నట్లు సమాచారం. అయితే బుధవారం అసలు బీపీసీఎల్‌కే భూములు ఇవ్వబోమని కాలుష్యాన్ని వెదజల్లే పెట్రో కెమికల్ కర్మాగారాన్ని ఇక్కడ ఏర్పాటు చేస్తే తామెలా జీవించాలంటూ గ్రామస్థులు నూతన తీర్మానానికి శ్రీకారం చుట్టడం విశేషం. ఇది చర్చనీయాంశంగా మారింది.

'ప్యాక్స్'పై అదే

ఉత్కంఠ

సహకార సంఘాలకు కొత్త పాలకవర్గాల నియామకంలో ఏర్పడిన ఉత్కంఠకు ఇంకా తెరపడటం లేదు. ఆరు నెలలుగా పాలకవర్గాల నియామకంపై కసరత్తు జరుగుతున్నా ఇంకా కొలిక్కి రాలేదు. పలు జిల్లాల్లోని ప్రాథమిక సహకార సంఘాలకు (ప్యాక్స్) పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడుతున్నాయి. కానీ జిల్లాలో మాత్రం మోక్షం లభించడం లేదు. దీంతో ఆశావాహుల్లో రోజురోజుకీ ఉత్కంఠ పెరిగిపోతోంది. ఈ కమిటీల నియామకంలో తీవ్ర జాప్యం జరుగుతుండడం అటు ఎమ్మెల్యేలకు కూడా ఇబ్బందిగా మారుతోంది.

● ఇంకా అధికారుల పాలనలోనే సహకార సంఘాలు
● కొత్త కమిటీల నియామకంలో తీవ్ర జాప్యం
● పలు జిల్లాల్లో నియమిస్తూ ఉత్తర్వులు
● జిల్లాలో ఆశావహుల ఎదురుచూపులు
● ఆరు నెలల క్రితమే ఎమ్మెల్యేల నుంచి వెళ్లిన జాబితా



అల్లూరు : ప్రాథమిక సహకార సంఘం

నెల్లూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 76 ప్రాథమిక సహకార సంఘాలు ఉండగా, కొన్నేళ్లుగా ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పద్ధతిలో పాలకవర్గాలను నియమిస్తూ వస్తున్నారు. ఆ క్రమంలోనే గత ప్రభుత్వంలో ఏర్పాటైన పాలకవర్గాలు ప్రభుత్వం మారగానే వైదొలిగాయి. ఆ తర్వాత సహకార శాఖాధికారులను ఈ సంఘాలకు ప్రత్యేకాధికారులుగా నియమించారు. పాలకవర్గ సభ్యులైతే స్థానికంగా ఉన్న రైతులే ఉంటారు కాబట్టి రైతులకు కూడా తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు సులభంగా ఉంటుంది. కానీ అధికారుల పాలనలో వారిని కలుసుకోవడమే రైతులకు ఇబ్బందిగా మారింది. ఈ క్రమంలో ప్యాక్స్‌లకు కొత్త పాలకవర్గాలను నియమించాలని భావించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఎమ్మెల్యేల నుంచి అర్హులైన వారి జాబితాను తెప్పించుకుంది. పార్టీ కోసం కష్టపడ్డ వారికి ఈ కమిటీల్లో ప్రాధాన్యతను ఇస్తూ ఎమ్మెల్యేలు జాబితా రూపొందించి పంపారు.

● మూడింటికే కమిటీలు

ఒక్కో కమిటీలో ముగ్గురు సభ్యులు ఉంటారు. ఈ జాబితాలు తయారై ఆరు నెలలు కావస్తోంది. కానీ పాలకవర్గాలకు ప్రతిపాదనలు పంపినంత వేగంగా ఉత్తర్వులు వెలువడడం లేదు. అందులోనూ నెల్లూరు పరిస్థితి మరీ దారుణంగా ఉంది. మొత్తం 76 సంఘాలకుకాను ఇప్పటి వరకూ కేవలం మూడింటికి మాత్రమే కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. మిగిలిన సంఘాలకు ప్రతిపాదించచబడ్డ నాయకులు.. ప్రభుత్వ ఉత్తర్వుల కోసం కళ్లల్లో ఒత్తులేసుకొని ఎదురుచూస్తున్నారు.

మూడు రోజుల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా 351 సహకార సంఘాలకు త్రీమెన్ కమిటీలను నియమిస్తూ జీవో విడుదలైంది. అయితే అందులో ఒక్కటి కూడా నెల్లూరు జిల్లాకు చెందినది లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం రెండో పంట సీజన్ నడుస్తోంది. మరో రెండు నెలల తర్వాత కీలకమైన రబీ సాగు మొదలవుతుంది. ఈ సమయంలో రైతులకు రుణాలు, ఎరువులు అంటూ అనేక అవసరాలు సహకార సంఘాలతో ఉంటాయి. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు డిజిటలైజేషన్ ప్రక్రియ చేపట్టింది. ప్రతీ సంఘం రికార్డులను, నిర్వహణను డిజిటల్ పద్ధతిలో చేయాల్సి ఉంటుంది. ప్యాక్స్‌లలో పారదర్శకతను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఈ ప్రక్రియ ప్రారంభించింది. జిల్లాలో నాలుగు సహకార సొసైటీలు మినహా మిగిలిన అన్ని సొసైటీల్లో డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయింది. ఈ క్రమంలోనే నూతన పాలకవర్గాలను నియమిస్తే సహకార సంఘాలకు నూతన ఉత్తేజాన్ని తీసుకొచ్చినట్లవుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. కాగా కొత్త కమిటీల నియామకంపై జిల్లా సహకారశాఖాధికారి గుర్రప్ప 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ ఇప్పటివరకూ మూడు సొసైటీలకు కమిటీలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు వెలువడినట్లు చెప్పారు. మిగిలిన వాటికి ఉత్తర్వులు వెలువడాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు.

'పంటల బీమా'లో

రైతులందరూ చేరాలి

నెల్లూరు(వ్యవసాయం), జూలై 16 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయం చేస్తున్న ప్రతీ రైతు పంటల బీమా పథకంలో చేరాలని కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో బుధవారం పంటల బీమా పథకంపై కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, పునర్వ్యవస్థీకరించిన వాతావరణ ఆధారిత బీమా పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీంతో వైపరిత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. జిల్లాలో వరి, మినుము, శనగలు, పెసర, వేరుశనగ తదితర పంటలు సాగు చేస్తున్న రైతులందరూ ఈ పథకంలో చేరాలని సూచించారు. బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకునే రైతుల విషయంలో సంబంధిత బ్యాంకులు ప్రీమియం మొత్తాన్ని మినహాయించి బీమా కంపెనీలకు చెల్లిస్తాయని, పంట రుణాలు తీసుకోని రైతులు తమ సమీపంలోని సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, పోస్టాఫీసులు, పీఏసీఎస్‌లలో ప్రీమియం చెల్లించవచ్చని చెప్పారు. నేషనల్ క్రాప్ ఇన్సూరెన్సు పోర్టల్‌లో మొబైల్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పంటల బీమా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయాధికారి పీ సత్యవాణి, ఎల్‌డీఎం మణిశేఖర్, బీమా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏపీఎల్‌కు మనోళ్లు

ఏడుగురు

● పలు ఫ్రాంచైజీల కొనుగోలు
● 8 నుంచి విశాఖలో పోటీలు

నెల్లూరు(విద్య), జూలై 16 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఏడుగురు ఎంపికయ్యారు. ఈ టోర్నీకి సంబంధించి నిర్వహించిన వేలంలో జిల్లాకు చెందిన ఆటగాళ్లను పలు ఫ్రాంచైజీలు దక్కించుకున్నాయి. వీరిలో రంజీ క్రీడాకారుడు అశ్విన్ హెబ్బార్ అత్యధిక ధర పలికాడు. విజయ వాడ షన్‌షైనర్స్ యాజమాన్యం అశ్విన్‌ను రూ.10లక్షలకు కొనుగోలు చేసింది. అలాగే ఏసీఏ క్రీడాకారుడు, ఎంఆర్ఎఫ్ పేస్ ఫౌండేషన్ తరపున ఆస్ట్రేలియాలో శిక్షణ పొందిన సాకేత్ రామ్‌ను రూ.2.20లక్షలకు రాయల్స్ ఆఫ్ రాయలసీమ, రంజీ క్రీడాకారుడైన రేవంత్‌రెడ్డిని రూ.1.4లక్షలకు భీమవరం బుల్స్ కొనుగోలు చేశాయి. అండర్-19 రాష్ట్ర క్రీడాకారుడు భార్గవ్ మహేష్‌ను రూ.60వేలకు అమరావతి రాయల్స్, పీ రోషణ్‌ను రూ.60వేలకు సింహాద్రి వైజాగ్ లయన్స్, జోనల్ క్రీడాకారుడు టీ భరత్‌ను రూ.50వేలకు విజయవాడ షన్‌షైనర్స్, అండర్-16 ఎస్‌సీఏలో శిక్షణ పొందుతున్న తోషిత్ యాదవ్‌ను రూ.30వేలకు తుంగభద్ర వారియర్స్ కొనుగోలు చేశాయి. వీరంతా ఆగస్టు 8 నుంచి విశాఖపట్నంలో ప్రారంభమయ్యే ఏపీఎల్ పోటీల్లో సత్తా చాటనున్నారు. జిల్లా నుంచి ఏడుగురు ఎంపికవడంపై జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	116
స్కిన్ చికెన్	210
స్కిన్‌లెస్	234

కోడిగుడ్ల ధర (100): 515

వైసీపీ నేతలకు అభివృద్ధి కనిపించడం లేదా? : టీడీపీ

బిట్రగుంట, జూలై 16(ఆంధ్రజ్యోతి): టీడీపీ పాలన ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి వైసీపీ నేతలకు కనిపించ లేదంటే పచ్చ కామేర్ల కంటికి లోకమంతా పచ్చగ కనిపించినట్లు ఉందని టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు అన్నారు. బోగోలు టీడీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు కక్షసాధింపులు, అక్రమ కేసులు నమోదు చేయించడం వైసీపీ నేతలకు అలవాటే అన్నారు. ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధితో పాటు స్థానిక సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలకపాటి వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటేశ్వరరెడ్డి, కాండ్ర రఘురాం నాయుడు, యన్నాబత్తిన వెంకటేశ్వర్లు, కోటా వెంకారెడ్డి, వై.వెంకటేశ్వర్లు రెడ్డి, ఏ.ఆదిశేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

వంతెనల వద్ద దెబ్బతిన్న రోడ్లు!

● రక్షణ గోడలు కరువు ● పొంచి ఉన్న ప్రమాదాలు ● ఆందోళనలో వాహన చోదకులు ● పట్టించుకోని అధికారులు



కలిగిరి-కొండాపురం మార్గంలో వంతెనపై దెబ్బతిన్న రోడ్డు, రక్షణ గోడలు లేని వంతెన

కలిగిరి, జూలై 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు ప్రాంతాల్లో రహదారులలో ఉన్న వంతెనల వద్ద రోడ్డు దెబ్బతిని ప్రమాదకరంగా మారాయి. కలిగిరి-కొండాపురం, కలిగిరి-సంగం, 14వమైలు-సిద్దనకొండూరు, పాతనాపురం-అనంతపురం మార్గాలలో వంతెనలు పురాతనమైనవి కావడంతో రోడ్డు మధ్యలో సిమెంటు లేచిపోయి గుంతలు ఏర్పడ్డాయి. పలు వంతెనల వద్ద రెండు వైపులా రక్షణ దిమ్మెలు లేకపోవడంతో వాహనదారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వంతెనలపై మధ్యలో రోడ్డు దెబ్బతినడం ఓ అంచున ప్రయాణాలు చేసేటప్పుడు అదుపుతప్పి పడితే ప్రమాదాల తీవ్రత ఎక్కువుగా ఉంటుంది. ప్రధాన రహదారుల్లో గుంతలకు ప్యాచ్ వర్క్‌లు వేస్తున్నారని, అదేవిధంగా బ్రిడ్జిల వద్ద దెబ్బతిన్న రోడ్లకు ప్యాచ్ వర్క్‌లు వేయడంతోపాటు రక్షణ దిమ్మెలను ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

● కల్వర్టు నిర్మాణాల వద్ద కానరాని సూచిక బోర్డులు

రహదారి విస్తరణ కార్యక్రమంలో భాగంగా కలిగిరి-కొండాపురం రహదారి రెండు లేన్ల రహదారిగా విస్తరిస్తున్నారు. ఈ క్రమంలో పలుచోట్ల వంతెన నిర్మాణాలను పునర్నిర్మిస్తున్నారు. అయితే వంతెన నిర్మాణాల వద్ద



కృష్ణారెడ్డిపాలెం కల్వర్టు నిర్మాణం వద్ద రోడ్డుకు అడ్డగా మట్టికట్ట

డైవర్షన్ రోడ్డు, వర్క్‌ఇన్ ప్రోగ్రెస్, గోస్లో వంటి కనీస సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. ముఖ్యంగా ఈ మార్గంలో కృష్ణారెడ్డిపాలెం సమీపంలో రెండు కల్వర్టు నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతం వద్ద ప్రమాదకర మలుపులు ఉన్నాయి. కాంట్రాక్టర్లు కల్వర్టు నిర్మించే ప్రదేశంలో రోడ్డుకు అడ్డుగా మట్టికట్టలు వేసి పనులు సాగిస్తున్నారు. కేవలం మట్టిని అడ్డుకట్టగా వేసి ఉండటంతో రాత్రివేళల్లో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కల్వర్టు నిర్మాణం వద్ద అప్రోచ్ రోడ్ గుర్తించలేక ఎదురుగా రహదారిపై రోడ్డుకు అడ్డంగా వేసిన మట్టికట్టల వద్దకు వాహనాలను తీసుకెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ మార్గంలో ఎక్కువశాతం రాత్రివేళల్లో రైతులు పొగాకు చెక్కులను ట్రాక్టర్ల ద్వారా కలిగిరిలోని పొగాకు వేలం కేంద్రానికి తీసుకువస్తారు. దీనికితోడు ఈ మార్గం ద్వారా మాలకొండ పుణ్యక్షేత్రానికి దూర ప్రాంతాల నుంచి వివిధ వాహనాల్లో భక్తులు వెళుతుంటారు. అదేవిధంగా ఈ దారిగుండా కందుకూరు వయా హైదరాబాద్‌కు ఎక్కువశాతం ప్రయాణిస్తూ ఉంటారు. రోడ్డు పనులు చేసే ప్రదేశాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తే ప్రమాదాలకు గురికాకుండా క్షేమంగా గమ్యాలకు చేరుకుంటామని వాహనదారులు అంటున్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా



మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

కావలి(టౌన్), జూలై 16(ఆంధ్రజ్యోతి) : సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ కార్యదర్శి వై కృష్ణమోహన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను ప్రైవేట్ ఏజన్సీలకు అప్పజెప్పే ఆలోచన మానుకోవాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వయస్సు పరిమితిని 62 ఏళ్లకు పెంచాలని, ఎక్స్‌గ్రేషియా పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగించాలి కోరారు. ఇంజనీరింగ్ కార్మికులకు చట్టబద్ధమైన సెలవులు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గౌరవాధ్యక్షుడు పసుపులేటి పెంచలయ్య, నాయకులు మధుసూదన్‌రావు, తురకా శీనయ్య, బి మహేష్, ఒంగోలు మహేష్, ఏసుదాసు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వం సద్వినియోగం చేసుకోవాలి

● సీనియర్ సివిల్ న్యాయాధికారి శోభ



న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీ

కందుకూరు, జూలై 16(ఆంధ్రజ్యోతి) : సివిల్, క్రిమినల్ కేసుల్లో రాజీ పడదగిన వివాదాలపై కక్షిదారులు మధ్యవర్తిత్వం, లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ అన్నారు. బుధవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణం నుంచి పోస్టాఫీస్ సెంటర్ వరకు మధ్యవర్తిత్వంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

ఏపీజీబీలో రూ.65 కోట్లు దాటిన వ్యాపారం

● మేనేజర్ సురేష్ కుమార్

వలేటివారిపాలెం, జూలై 16(ఆంధ్రజ్యోతి) : వలేటివారిపాలెంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ గత నెల 30వ తేదీకి రూ.65 కోట్ల వ్యాపారం దాటిందని ఆ బ్యాంకు మేనేజర్ సురేష్‌కుమార్ తెలిపారు. మండలంలోని పోలినేనిపాలెంలో బుధవారం ప్రధానమంత్రి జన సురక్ష యోజన పథకం కార్యక్రమంపై ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో మేనేజర్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది మే నెల నుంచి ఏపీజీబీ రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందిస్తునట్లు తెలిపారు. అన్ని వర్గాలకు వివిధ రకాల రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అన్ని బ్యాంకుల కంటే ఏపీజీబీలో డిపాజిట్‌లకు అధిక వడ్డీ చెల్లించనున్నట్లు చెప్పారు. ఖతాదారులు బీమా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీల్డ్ అఫీసర్ రవికుమార్, గ్రామస్థులు మాదాల రమణయ్య, మానికొండ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే కార్యక్రమంపై అవగాహన ర్యాలీ



నమస్తే దినోత్సవం ర్యాలీ నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బంది

అల్లూరు, జూలై 16(ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం కటిక పేదల కోసం ప్రవేశపెట్టిన నమస్తే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని వారి జీవితాల్లో ఉజ్వల జ్యోతిని నింపుకోవాలని నవజీవన్ ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్ ఐ.మారుతి ప్రసాద్ అన్నారు. అల్లూరులో కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్, మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ డెవలప్‌మెంట్, మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ సంయుక్తంగా బుధవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ కోఆర్డినేటర్లు అబ్దుల్ అలీమ్, షేక్ ఖాదర్‌బీ, డాక్టర్ చేవూరు చిన్న, వినయ్ కుమార్, సర్వేయర్లు షేక్ సుభాని బాష, మైనంపాటి చంద్రిక, గుణ్ణం శ్రీలేఖ, తుపాకుల గాయత్రి, చేవూరు శిరీష పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



పోకూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

వలేటివారిపాలెం, జూలై 16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తుందని టీడీపీ నాయకులు సోమినేని తిరుమల రావు తెలిపారు. మండలంలోని పోకూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బుధవారంతో నూరుశాతం పూర్తయింది. టీడీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బత్తిన వెంకటేశ్వర్లు, లింగాబత్తిన మాల్యాద్రి, యెరిచర్ల దేవ కుమార్, ఆలూరి రాములు, గుర్రం మంగయ్య, పులి రవి పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు ఆర్యవైశ్యుల కృతజ్ఞతలు



పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యులు

కందుకూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక ఉద్యాన వనానికి అమరావతిలో 6.8 ఎకరాల భూమిని కేటాయిం చినందుకు కందుకూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

కావలి అభివృద్ధి ప్రణాళిక రూపొందించండి

● స్వర్ణాంధ్ర-2047 విజన్ సమీక్షలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

కావలి, జూలై 16(ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా కావలి నియోజకవర్గంలో ఉన్న వనరులు, పరిస్థితులకు అనుకూలంగా ప్రణాళికలు రూపొందించాలని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికపై ఆర్డీవో ఎం. సన్నీ వంశీకృష్ణతో కలసి డివిజన్, మండలస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ లక్ష్యాలను గురించి వివరించి అందుకు అనుగుణంగా శాఖల వారీగా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు తయారు చేస్తున్నారో సంబంధిత అధికారులను ఆర్డీవో ప్రశ్నించారు. దీనిపై వారు తమ శాఖలలో ఉన్న వనరులకు అనుకూలంగా ఎలాంటి ప్రణాళికలు తయారు చేయగలమో వివరించారు. ఒకవేళ విజన్ విధి విధానలు మారితే వాటిని కూడా అధికారులకు వాట్సాప్ ద్వారా తెలయచేస్తామని, వాటికి అనుకూలంగా ప్రణాళికలు ఉండాలని ఆర్డీవో చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబం చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగులు వేయిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో దారిద్ర్య రేఖకు దిగువన 9,000 కుటుంబాలు ఉన్నట్లు గుర్తించామని, వారి అభ్యున్నతికి చర్యలు చేపడుతామన్నారు. వారిని పీ-4 పథకం ద్వారా ఆదుకునేందుకు రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల నుంచి బయటకు వెళ్లి ఉన్నత స్థాయిలో ఉన్న వారిని గుర్తించేందుకు పంచాయతీ కార్యదర్శులు సర్వే చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు పీ.శ్రాణ్‌కుమార్, ఎంపీడీవో సీహెచ్.శ్రీదేవి, నియోజకవర్గంలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు అన్నిశాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, పక్కన ఆర్డీవో, తదితరులు

కరేడుపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి

● ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు

కందుకూరు, జూలై 16(ఆంధ్రజ్యోతి) : ఏటా మూడు పంటలు పండే పచ్చని భూముల కోసం కరేడు రైతుల ఆందోళనపై రాష్ట్రప్రభుత్వం వాస్తవ పరిస్థితులను తెలుసుకొని పునరాలోచన చేయాలని ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కోరారు. బుధవారం సాయంత్రం కందుకూరులో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ భూసేకరణకు వ్యతిరేకంగా కరేడులో గడపగడప రగిలిపోతుందన్నారు. ప్రభుత్వం బలవంతపు భూసేకరణతో ముందుకెళితే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కరేడు పరిధిలో రమారమి 6000 కుటుంబాలు జీవిస్తుండగా అందులో మూడింట రెండువంతులు కుటుంబాలు భూమిలేని నిరుపేదలు కాగా, కూలి పనులు, పశుపోషణ, కౌలు రైతులుగా జీవిస్తున్నారని, భూమి కలిగిన ఒకవంతు కుటుంబాల్లో కూడా 90 శాతం సన్నా చిన్న కారు రైతులని తెలిపారు. ప్రస్తుతం అక్కడ భూసేకరణ చేస్తే సుమారు 20,000 మంది జీవనభృతి కోల్పోతారని, ఒక పరిశ్రమ కోసం ఇన్ని వేల కుటుంబాలను రోడ్డున పడేయడం ధర్మం కాదన్నారు. కరేడులో 8,364 ఎకరాలకు నోటిఫికేషన్ ఇచ్చి ప్రస్తుతం కరేడు పరిధిలోని 4 గ్రామాలకు మినహాయింపు ఇస్తామని ఎమ్మెల్యే మాట్లాడుతున్నారంటే మిగిలిన గ్రామల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కరేడులోకి వెళ్లాలంటే భారీ పోలీసు బందోబస్తు లేనిదే వెళ్లలేక పోతున్నారంటే అక్కడ రైతులు ఎంత ఆగ్రహంగా ఉన్నారో అర్థమవుతుందన్నారు. ఇండోసోల్ పరిశ్రమను తొలుత వారికి కేటాయించిన చేవూరు, రావూరు గ్రామల పరిధిలోనే ఏర్పాటు చేయాలని హితవు పలికారు. ప్రభుత్వం బలవంతపు భూసేకరణకు సిద్ధపడితే రైతులకు మద్దతుగా అన్ని ప్రజా సంఘాలతో కలిసి పోరాడతామని ఒక్క సెంటు భూమి కూడా భూసేకరణకు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు.

మహిళలంటే జగన్‌రెడ్డికి చులకన భావం

● ప్రసన్నను సమర్థించడంపై టీడీపీ నేతల ఆగ్రహం

కావలి, జూలై 16(ఆంధ్రజ్యోతి): కోవూరు మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని అసభ్యపదజాలంతో దూషించిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిపై రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు, మహిళాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి వెనుకేసుకురావడం మహిళల పట్ల ఆయనకు ఉన్న చులకన భావం బహిర్గతమైందని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు మాట్లాడుతూ సోదరి వరుసయ్యే ఒక మహిళను వ్యక్తిత్వ హననం చేసేలా సభ్యసమాజం తలదించుకునేలా వాఖ్యలు చేసి నేటికీ క్షమాపణ చెప్పకపోవటం, జగన్మోహన్‌రెడ్డి ఖండించకపోవడం హాస్యాస్పదమన్నారు. ఆయన వాఖ్యలను హైకోర్టు తప్పు పట్టినా జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నేతలు స్పందించకపోవడం దారుణమన్నారు. కోవూరు నియోజకవర్గంలో వైసీపీ జెండా పట్టుకోవడానికి కార్యకర్తలు కరువయ్యారని, ఈ పరిస్థితుల్లో జగన్ మెప్పుకోసం మహిళా ఎమ్మెల్యేను కించపరుస్తూ ప్రస్నకుమార్‌రెడ్డి వాఖ్యలు చేసారన్నారు. అమరావతి మహిళలను సంకరజాతి అని సజ్జల, వేశ్యలని మరొకనేత నిస్సగ్గుగా అవమానించినా జగన్మోహన్‌రెడ్డి వారిని సమర్థించటం హేయమన్నారు. జగన్మోహన్‌రెడ్డి వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, టీడీపీ నేతలు తిరువీధి ప్రసాద్, ఖమర్‌బాబు, పలువరు మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు

మంచినీటి పథకం
ట్రీట్‌మెంటు ప్లాంట్ క్లీనింగ్

● నీటి సరఫరా నిలిపివేత



లింగసముద్రం, జూలై 16(ఆంధ్రజ్యోతి) : లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాల్లోని సుమారు 48 గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసే రాళ్లపాడు-రేళ్లపాడు భారీ మచినీటి పథకం ట్రీట్‌మెంట్ ప్లాంటును శుభ్రం చేస్తున్నారు. దీంతో ఈ పథకం నుంచి నీటి సరఫరాను నిలిపి వేశారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి పథకం నిర్వాహకులు అడపా రంగయ్య, గాలంకి ప్రసాద్, సిబ్బంది పెంట్రాల వద్ద ఉన్న ట్రీట్‌మెంటు ప్లాంటులోని బురద, పాచిని పైపు ద్వారా సెప్టిక్ ట్యాంకులోకి పంపించి దూరంగా పారబోస్తున్నారు. ఈ ప్లాంటును గురువారం మధ్యాహ్నం వరకు శుభ్రం చేస్తారని ఏఈ సీహెచ్ రాజశేఖర్ చెప్పారు. అదేరోజు సాయంత్రం నుంచి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు.

యాంత్రిక పారిశుధ్య వ్యవస్థపై
అవగాహన ర్యాలీ

కావలి, జూలై 16(ఆంధ్రజ్యోతి): యాంత్రిక పారిశుధ్య వ్యవస్థపై అవగాహన కల్పిస్తూ బుధవారం కావలిలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ జీ.శ్రావణ్‌కుమార్ జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మురుగు కాలు వలు, సెప్టిక్ ట్యాంకులు, భూగర్భ డ్రైనేజీలను యాంత్రిక విధానంతోనే చేయాలన్నారు. అలాగే పారిశుధ్య పనుల నిర్వహణలో కార్మికులు అవసరమైన పరికరాలను ఉపయోగించుకుంటూ ఆరోగ్య పరమైన పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుంచి స్థానిక ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు వెళ్లి తిరిగి మున్సిపల్ కార్యాలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు బషీర్, నాగేశ్వరరావు , సచివాలయ కార్యదర్శులు, నవజీవన్ ఆర్గనైజేషన్ కో-ఆర్డినేటర్స్ మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు, కార్మికులు

భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చేయాలి

● ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

ఉలవపాడు, జూలై 16(ఆంధ్రజ్యోతి) : కరేడులో భూసేకరణకు ఇచ్చిన జీవోను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కందుకూరు వైసీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, పార్టీ నాయకులతో కలిసి కరేడులో ఆయన పర్యటించి రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బస్‌స్టాండ్ సెంటర్‌లో గ్రామస్థులతో సమావేశమయ్యారు. గత వైసీపీ ప్రభుత్వం ఇండోసోల్ పరిశ్రమకు భూముల ఎక్కడ కేటాయించారో అక్కడే యధావిధిగా ఇవ్వాలని, కరేడు వంటి ఆహ్లాదకరమైన ప్రాంతం, సారవంతమైన భూములను లాక్కోవాలనుకోవడం ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమేనని విమర్శించారు. అదేవిధంగా భూసేకరణను వ్యతిరేకిస్తున్న గ్రామస్థులకు, రైతులకు సంఘీభావంగా మానవ హక్కుల వేదిక, రాష్ట్ర చేనేత జన సమాఖ్య కార్యకర్తలు కరేడు గ్రామంలో పర్యటించి మద్దతు ప్రకటించారు. అదేవిధంగా గిరిజన, మత్స్యకారుల కాలనీలలో డాక్టర్లు, కవులు, కళాకారులు, మత్స్యకారుల సంఘం నాయకులు పర్యటించి భూసేకరణ వ్యతిరేక పోరాటానికి సంఘీభావం తెలిపారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం



పెంట్రాలలో సన్మానం అందుకున్న ఉపాధ్యాయులు

లింగసముద్రం, జూలై 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెంట్రాల యూపీ పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసులు, కల్లగుంట మోహన్‌రావు, ఏ శ్రీనివాసాచారి, కె వెంకటేశ్వర్లును బుధవారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయిని ఎస్ హైమావతి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీ అయిన ఉపాధ్యాయులు విద్యార్థులకు భోజనం, స్వీట్లు ఏర్పాటు చేయడంతో పాటు వంట మహిళలకు, శానిటరీ వర్కర్‌కు చీరలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ కొండలరావు, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, సంధ్యారాణి, కరుణ, నాగశ్రీ, విజయకుమారి, సుబ్రహ్మణ్యం, పూర్వ విద్యార్థి కల్కేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

తమ్మిశెట్టి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

బిట్రగుంట, జూలై 16(ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం అల్లిమడుగు సంఘానికి చెందిన గిరిజన జేఏసీ నేత తమ్మిశెట్టి హరిబాబు సోదరుడు తమ్మిశెట్టి యోహాను (40) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి బుధవారం పరామర్శించారు. ఆయన వెంట సిద్ధు నాగేశ్వరరావు, వెంకయ్య, బి.ప్రభాకర్, మనోహర్, యు.రవి, తదితరులు ఉన్నారు. అదే విధంగా ఏపీ రాష్ట్ర గిరిజన జేఏసీ నేత సముద్రాల దావీదు, దివ్యాంగుల సంఘనాయకులు తుమ్మా మస్తాన్, దళిత నేత సుధాకర్ తదితరులు తమ్మిశెట్టి కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు.

విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్లో నమోదు చేయాలి



రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈవో-2 ఆనందరావు

కొండాపురం, జూలై 16(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల సమగ్ర వివరాలను ఆన్‌లైన్లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఎంఈవో-2 ఆనందరావు పేర్కొన్నారు. బుధవారం శెట్టిపాలెం పంచాయతీలోని తూర్పుజంగాలపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి విద్యార్థులందరి సమగ్ర వివరాలను రికార్డులతోపాటు ఆన్‌లైన్లో నమోదుచేయాలని ప్రధానోపాధ్యాయిని రమీజ్‌బేగంకు సూచించారు. విద్యార్థుల అభ్యసనతోపాటు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలని నిర్వాహకులకు సూచించారు.



- దేశంలోకెల్లా నెల్లూరులోనే ప్రసిద్ధి
- నాడు పల్లెల్లో సహజంగా దొరికేవి.. నేడన్నీ పెంపకం చేపలే !
- జాడే లేని బొమ్మిడాయిలు



- అంతరిస్తోన్న అరుదైన చేపజాతులు
- పునరుత్పత్తిలో మత్స్యశాఖ నిర్లక్ష్యం

కొర్రమేను.. దీని రుచే వేరబ్బా!

కోవూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి): మాంసాహార భోజన ప్రియులు కొర్రమేను చేపల పులుసులంటే లొట్టలేసుకు తింటారు. ఈ చేపల పులుసు కోసం వారు ఎంత ఖర్చయినా, ఎంత దూరమైనా వెళతారు. దేశంలోనే నెల్లూరు చేపల పులుసుకు ప్రత్యేక స్థానం ఉంది. అందులో కొర్రమేను సహకారమెంతో ఉందనడంలో అతిశయోక్తిలేదు. పలు చోట్ల ఈ చేపల్ని ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన చెరువుల్లో పెంచుతారు. పెంచిన చేపకు, సహజసిద్ధంగా దొరికే చేపకు, రుచిలో తేడా ఉంటుందని చెబుతారు. గ్రామీణులకు ఎంతో ఇష్టమైన కొర్రమేను నేడు అందుబాటులో లేకుండా పోతోంది. కాలువలు, చెరువులు ఎండిన సమయంలో బురదలో ఈ చేప దొరుకుతుంది. ఇటీవల మారిన వాతావరణ పరిస్థితుల వల్ల ఈ చేప జాతి అంతరించి పోయే పరిస్థితి నెలకొంది. ఇప్పుడు పల్లెలో కొర్రమేను దొరకడం లేదు. మహానగరాల్లోని హోటళ్లల్లో పెంచిన కొర్రమేను చేపల పులుసును వడ్డిస్తు న్నారు. ఈ సీజన్‌లో కోవూరు సమీపంలోని మలిదేవి, బుచ్చిలోని కనిగిరి రిజర్వాయర్, విడవలూరు, వావిళ్ల, అల్లూ రు, అలగానిపాడులోని చెరువుల్లోనూ, ఇందుకూరుపేట పరిసర ప్రాంత చిన్నచిన్న కాలువల్లోనూ గతంలో కొర్రమేను విస్తారంగా దొరికేది.ఈ చేప పులుసు తింటే ఉబ్బసం వ్యాధి నయమవుతుందని పెద్దలు చెబుతారు.



నలుపైనా ఆకర్షణీయం

ఈ రకం చేప నలుపురంగులో ఉన్నా ఆకర్షణీయంగా కన్పిస్తుంది. చేపపై గోధుమరంగు చారలు కన్పిస్తాయి. బురదలో కూరుకుపోయినట్లుగా ఇవి జీవిస్తుంటాయి. బురద అడుగు భాగంలో నివసిస్తున్నందున చెరువులు, కాలువలు పూర్తిగా ఎం డిన సమయంలోనే వీటిని పట్టే వీలుంటుంది. ఏ ప్రాంతంలో కొర్రమేను లభిస్తుందో తెలిసిన జాలర్లు, అక్కడికి వెళ్లి బురదను తొలగించి కొర్రమేను చేతులతోనే పట్టేస్తారు.

బొమ్మడాయిలు ఏవీ!?

గతంలో బొమ్మడాయిల పులుసును కూడా మాంసాహార భోజన ప్రియులు లొట్టలేసుకుంటేతినేవారు. జలాశయాల అడుగుభాగంలో బురదలో జీవించే ఈ చేపజాతి పూర్తిగా కనుమరుగైంది. వేసవిలో నీరు ఎండిన సమయంలో చిన్నచిన్న కాలువలు, వాగుల్లో ఇవి దొరికేవి. మాంసకృతులు ఎక్కువగా లభించే ఈ చేపను ఆహారంగా తీసుకొంటే పలు రోగాలు నయమవుతాయని చెబుతారు. ఆరోగ్యం కోసం బొమ్మడాయిల పులుసును ఆరగించేవారు. బాలింతలకు బొమ్మడాయిల పులుసును ప్రత్యేకంగా వండి వడ్డించేవారు. అలాంటి బొమ్మడాయి నేడు అందుబాటులో లేకుం డా పోయింది. కొన్ని నగరాల్లోనూ, హోటళ్లల్లో బొమ్మడాయిల పేరుతో నకిలీ చేప పులుసు వడ్డిస్తున్నారు.

అంతరిస్తోన్న అరుదైన మత్స్యసంపద

గతంలో పల్లెల్లోని కాలువలు, చెరువులు, గుంతల్లో వివిధ రకాల చేపలు జీవించేవి. కొర్రమేను, బొమ్మడాయిలే కాకుండా మట్టగుడెసెలు, పక్కెలు, బేడిసెలు, చందమామ బేడిసలు, చిరిమేని పక్కెలు లాంటివి అంతరించిపోయాయి. కాలువల్లో పెరుగుతున్న వివిధ రకాల సంప్రదాయ చేప పిల్లల్ని క్యాట్ ఫిష్, జిలేబీ రకాల చేపలు తినేస్తున్నాయి. కాలువలు, పంట పొలాల్లోని నీరు కలుషితమవుతున్నందువల్ల వీటి ఉనికి ప్రమాదకరంగా తయారైంది.

కొర్రమేను పెంపకం కష్టమే...

కొర్రమేనును సహజసిద్ధంగా పెంచడం కష్టమే. బుచ్చి, సంగం మండలాల్లో రెండు మూడుచోట్ల మంచినీటి గుంతల్లో కొరమేను పెంచుతున్నట్లు తెలిసింది. ఇక్కడి నీటికి కొర్రమేను పెంపకం వీలులేదు.

- సురేష్ బాబు, ఇన్‌చార్జి మత్స్యశాఖాధికారి, చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం, పడుగుపాడు.



బొమ్మడాయిలు

మత్స్యశాఖ నిర్లక్ష్యం

మత్స్యశాఖ నిర్లక్ష్యం వల్ల అరుదైన జలపుష్పాలు అంతరించిపోతున్నాయి. జిల్లాలోనే దొరికే కొర్రమేను, బొమ్మడాయి, మట్టగుడెసెలు, బేడిసలు లాంటి రకాల్ని పునరుత్పత్తి చేయాల్సిన బాధ్యత మత్స్యశాఖపై ఉంది. కొన్ని చెరువుల్లో బొచ్చెలు, గడ్డిచేప పిల్లల్ని నామమాత్రంగా ఆ శాఖ సిబ్బంది వదులుతున్నారు. అరుదైన చేపల జీవనానికి అనుకూలమైన పరిస్థితుల్ని కల్పించాల్సిందిగా, ఆ రకాల పిల్లల్ని చెరువుల్లో వదలాల్సిందిగా రైతులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. అరుదైన చేప జాతులు అంతరించిపోకుండా కాపాడాల్సిన బాధ్యత మత్స్యశాఖాధికారులపై ఉంది.

మూడేళ్లు... 17 రాష్ట్రాలు

• కన్నడిగుడి సైకిల్ యాత్ర • భిన్నత్వంలో ఏకత్వం కోసం : నాగరాజు

నెల్లూరు (సాంస్కృతికం, ఆంధ్రజ్యోతి) : భారతదేశం అంటే భిన్నమతాలు, భిన్న భాషలు, భిన్న సంస్కృతులు, వైవిధ్య జీవనం. ఈ దేశంలో భిన్నత్వంలో ఏకత్వం సాధన కోసం, పర్యావరణ పరిరక్షణ, దేశభక్తిని ప్రచారం చేస్తూ కర్ణాట కలోని హసన్ జిల్లాకు చెందిన 60 ఏళ్ల నాగరాజు గౌడ అనే వ్యక్తి సైకిల్ యాత్ర చేస్తున్నారు. యాత్రలో భాగంగా ఆయన బుధవారం నెల్లూరు చేరుకు న్నారు. తన యాత్ర విశేషాలను వెల్లడించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. నాగరాజు గౌడ్ 2022 లో స్వరాష్ట్రం నుంచి సైకిల్ పై యాత్ర ప్రారంభించారు. మహారాష్ట్ర, గుజరాత్, రాజ స్థాన్, హర్యానా, పంజాబ్, హిమాచల ప్రదేశ్, ఉత్తరా ఖండ్ తదితర 17 రాష్ట్రాల మీదుగా యాత్ర సాగిస్తూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు. ఈ ప్రయాణంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, రాజస్థాన్ సీఎం అశోక్ గహ్లోత్, మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్‌నాథ్ సింగ్ తదితరలను కలుసుకు న్నారు. అలాగే సినీ ప్రము ఖులు సోనూసూద్, మనోజ్ తివారీ, గాంధేయవాది డాక్టర్ సుబ్బారావు వంటి వారి అభినందనలు అందుకున్నారు. కాగా, యాత్రలో రోజుకు సరా సరి 70 కి.మీ నుంచి 80 కి.మీ దూరం ప్రయాణిస్తుంటానని నాగరాజు తెలిపారు. రాత్రివే ళల్లో సత్రాలు, దేవాలయాల్లో బస చేస్తానని పేర్కొన్నారు. సొంత ఖర్చుతోనే సైకిల్ యాత్ర చేస్తున్నట్లు వెల్లడించారు.



సైకిల్ యాత్ర చేస్తున్న నాగరాజుగౌడ్

పాఠశాలకు డుమ్మాకొట్టిన అయ్యోరు సస్పెన్షన్

కావలి రూరల్, జూలై 16(ఆంధ్రజ్యోతి): పాఠశాలకు తాళం వేసి విధులకు డుమ్మాకొట్టిన మండలం లింగంగుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సాధినేని వెంకట కృష్ణారావును బుధవారం డీఈవో ఆర్.బాలాజీరావు సస్పెండ్ చేశారు. ఏకోపాధ్యాయుడిగా ఉన్న ఆయన ఎవరి వద్ద ముందస్తుగా అనుమతులు తీసుకోకుండా పాఠశాలకు తాళం వేసి రెండు రోజుల పాటు విధులకు గైర్హాజరన్న విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా తెలుసుకుని మీడియా బట్టబయలు చేసింది. దీంతో ఎంఈవోలు గోవిందయ్య, వెంకటసుబ్బయ్య లు ఆ పాఠశాలకు ముసునూరు క్లస్టర్ నుంచి బుధవారం ఉదయం మరో ఉపాధ్యాయినిని పంపి పాఠశాలకు వేసిన తాళం తీయించారు. కొం త సేపటి తరువాత వెంకటకృష్ణారావు విధులకు హాజరయ్యారు. రెండు రోజులపాటు పాఠశాలకు డుమ్మాకొట్టడం, పాఠశాలలో పనిచేసే మహిళా సీఆర్పీపై అసభ్యంగా ప్రవర్తించటం, గతంలో షోకాజు నోటీసులు కూడా ఇచ్చినట్లు పంపిన రిపోర్టు ఆధారం గా డీఈవో సస్పెండ్ చేసినట్లు ఎంఈవోలు తెలిపారు.

పిడతాపోలూరు వడ్డిపాలెంలో ఉద్రిక్తత

ముత్తుకూరు, జూలై 16(ఆంధ్రజ్యోతి): మం డలంలోని పిడతాపోలూరు పంచాయతీ కట్టకింద వడ్డిపాలెంలో బుధవారం రెండువ ర్గాల ఘర్షణ ఉద్రిక్తతకు దారి తీసింది. దాడుల సమాచారం అందుకున్న కృష్ణపట్నం సీఐ రవినాయక్, ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి సంఘటనా స్థలానికి చేరుకు నిపరిస్థితిని అదుపు లోకి తీసుకువచ్చారు. బాధితుల కథనం మేర కు, పాత గొడవలు మనసులో పెట్టుకుని గ్రామంలో ఒక వర్గం రెండో వర్గానికి చెందిన వారి ఇళ్లపై దాడులు చేశారు. దాడుల్లో ఆరుగురికి తీవ్రగాయాలు కాగా మరో ఐదుగురు స్వల్పంగా గాయపడ్డారు. రాము వర్గీయుల ఇళ్లలో ఉండగానే నెల్లూరు రవి వర్గానికి చెందిన వారు రాళ్లు, కర్రలు, రాడ్లతో తమపై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తమను చంపేస్తామంటూ బెదిరించారన్నారు. పోలీసులు రావడంతో దాడి చేసిన వారు పరారయ్యారు. ఈ దాడుల్లో పది ఇళ్లలో పరికరాలు, ఆటోలు, మోటారు సైకిళ్లు ధ్వంసమయ్యాయి. గతంలో వైసీపీలో ఉన్నవారు టీడీపీలో చేరారని, ప్రస్తుతం జరిగిన దాడులు ఈ రెండు వర్గాల మధ్య చోటుచేసుకున్నాయని పోలీసులు తెలిపారు.

రోడ్డుప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

దుత్తలూరు (ఉదయగిరి), జూలై 16 (ఆంధ్రజ్యోతి): రోడ్డుప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని పాపంపల్లి గ్రామ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. గంగులవారి చెరువుపల్లికి గ్రామానికి చెందిన పెంచలయ్య, పద్మలు పని నిమిత్తం మోటార్‌బైక్‌పై ఉదయగిరికి వచ్చి స్వగ్రామానికి వెళుతున్నారు. ఈతరుణంలో దాసరిపల్లి గ్రామానికి అర్షద్ నందిపాడు నుంచి స్వగ్రామానికి బైక్‌పై వెళుతుండగా పాపంపల్లి గ్రామ సమీపంలో రెండు బైక్‌లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో అర్షద్, పెంచలయ్య, పద్మకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించడంతో చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని నెల్లూరు తరలించారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నగర కార్యదర్శి అరిగెల సాయి

స్మార్ట్‌మీటర్లు వద్దు!

• రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్ష, ప్రజా సంఘాలు

నెల్లూరు (వైద్యం), జూలై 16 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు వద్దని, పాత మీటర్లనే కొనసాగించాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. నెల్లూరులోని సీపీఐ జిల్లా కార్యాలయంలో బుధవారం వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం అనుసరించిన ప్రజావ్యతిరేక విధానాలనే నేటి ప్రభుత్వం కొనసాగిస్తోందని విమర్శించారు. దీనిపై వామపక్ష పార్టీలు ఒక్కతాటిపైకి వచ్చి పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల బిగింపుతో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని, దీన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయక కార్యదర్శి మాలకొండయ్య, నగర కార్యదర్శి అరిగెల సాయి, సహాయక కార్యదర్శి సిరాజ్, నాయ కులు పముజుల దశరథ రామయ్య, రామరాజు, చల్లా నరసయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు షాన్‌వాజ్, గంగపట్నం రమణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నంది పోగు రమణయ్య, ఏఐటీయూసీ నాయకులు అంజనేయులు, శంకర్ కిశోర్, మోహన్‌రావు, మాదాల వెంకటేశ్వర్లు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నను చెప్పులతో కొట్టే రోజులు దగ్గరలోనే..

ఆయన వ్యాఖ్యలను హైకోర్టే తప్పుబట్టింది : నుడా చైర్మన్ కోటంరెడ్డి

నెల్లూరు (వైద్యం), జూలై 16 (ఆంధ్రజ్యోతి) : కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని మహిళలు చెప్పులతో కొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారు. నెల్లూరులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం కోటంరెడ్డి విలేకరులతో మాట్లాడారు. మహిళలను గౌరవించే సమాజంలో ప్రసన్న లాంటి వ్యక్తులు ఉండకూడదన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందంటే ప్రసన్న ఏ స్థాయిలో దిగజారుడు వ్యాఖ్యలు చేశారో అర్థమవుతుందన్నారు. ఇలాంటి వ్యక్తిని జిల్లా నుంచి తరిమివేసేం దుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. చెల్లెలి వరసైన ప్రశాంతి రెడ్డిపై మరోమారు అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక కోస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టి నాగేశ్వర రావు, కప్పిర శ్రీనివాసులు, ప్రశాంత్, కువ్వారపు బాలాజీ, అంచూరి శ్రీనివా సులు నాయుడు, నాని, పెంచలబాబు, నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

వచ్చే మార్చి నెలాఖరుకు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

• గృహనిర్మాణ శాఖ పీడీ వేణుగోపాల్

ఉదయగిరి, జూలై 16 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలను మార్చి నెలాఖరు నాటికి పూర్తిచేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకొచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలని హౌసింగ్ శాఖ పీడీ వేణుగోపాల్ సూచించారు. బుధవారం మండలంలోని కొండాయపాళెం పంచాయతీ గంగిరెడ్డిపల్లి గ్రామం వద్ద గల లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లేఅవుట్‌లో ఆప్షన్-3 కింద గుత్తేదారుడికి 141 ఇళ్లు అప్పగించగా 136 ఇళ్ల నిర్మాణం బేస్‌మెంట్ స్థాయిలో ఉందన్నారు. దీంతో గుత్తేదారునితో ఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతాప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ పీరాన్, ఏఈ రామకృష్ణ, వర్క్సుఇనస్పెక్టర్లు హర్షవర్ధన్‌రెడ్డి, చెన్నరాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గంగిరెడ్డిపల్లి లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న పీడీ వేణుగోపాల్

నెలాఖరు లోపు గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

●సీతారామపురం: లబ్ధిదారులందరూ ఈ నెలాఖరు లోపు గృహ నిర్మాణాలు పూర్తి చేసేలా చూడాలని హౌసింగ్ పీడీ వేణుగోపాల్ సిబ్బందికి సూచించారు. బుధవారం మండల పరిధిలోని దేవరాజు సూరయపల్లి, సీతారామపురం హౌసింగ్ లేఅవుట్‌ని పీడీ ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి డిఈఈ పీరాన్, ఏఈ రామ కృష్ణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ చెన్నరాయుడు పాల్గొన్నారు.

21, 22 తేదీల్లో తపాలా సేవలు బంద్

నెల్లూరు(హరనాథపురం), జూలై 16 (ఆంధ్రజ్యోతి) : తపాలా శాఖలో ఐటీ 2.0 అప్లికేషన్ విధానం అమలు చేస్తున్నందున ఈనెల 21, 22 తేదీలలో కార్యకలాపాలు జరగవని నెల్లూరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కే శ్రీనివాస్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నూతన విధానంతో రిజిస్టర్ పోస్టు, కవరు తదితరాలు డెలివరీ ఇచ్చినప్పుడు బుక్ చేసిన వ్యక్తికి అప్పటికప్పుడే ఎలాంటి ఆలస్యం లేకుండా మెసేజ్ వెళుతుందని తెలిపారు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుందని, వినియోగదారులకు సులభతరంగా సేవలు అందుతాయని తెలిపారు

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

నెల్లూరు(క్రైం), జూలై 16 (ఆంధ్రజ్యోతి) : ఇంట్లో జరిగిన చిన్న అగ్ని ప్రమాదంతో గాయపడి వైద్యశాలలో చికిత్స పొందుతున్న వృద్ధురాలు బుధవారం మృతి చెందింది. పోలీసుల సమాచారం మేరకు.. నెల్లూరు లోని న్యూమిలిటరీ కాలనీలో ఉన్న కృష్ణ సాయి రెసిడెన్సీలో విక్రమ్‌కుమార్ రెడ్డి కుటుంబం నివసిస్తోంది. ఆయన తల్లి వెంకట సుబ్బమ్మ(76) ఈ నెల 6వ తేదీ ఇంట్లో దీపారాధన చేస్తుండగా ప్రమాదవ శాత్తు చీరకు నిప్పంటుకుంది. దీంతో ఆమెకు గాయా లయ్యాయి. కుమారుడు ఆమెను ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. విక్రమ్‌కుమార్‌రెడ్డి వేదాయపాళెం పోలీసుల కు ఫిర్యాదు చేయడంతో పోలీసులు మృతదే హాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

• కుటుంబ సభ్యుల ఆందోళన • నిందితుల దుకాణంపై రాళ్లతో దాడి



నిరసనకారులతో చర్చిస్తున్న ఎస్ఐ శ్రీను

ఉదయగిరి, జూలై 16 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గల ఆల్‌ఖైర్ ఫంక్షన్ హాలులో ఆస్తి, ఆర్థిక లావాదేవీల కారణంగా షేక్ మహ్మద్ హమీద్‌ను అత్యంత దారుణంగా హత్య చేసిన గుంటుపల్లి ఉమర్‌అలీ, హనీఫ్‌లను కఠినంగా శిక్షించాలని కోరుతూ బుధవారం ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్‌లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన హమీద్‌ను హత్యచేసినా ఇంత వరకు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోకపోవడంతో పాటు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడంలేదని కన్నీరుమున్నీరయ్యారు. హమీద్ హత్య కేసులో అసలైన నిందితులను పట్టుకోకుండా విచారణ పేరుతో కొంతమందిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ అల శ్రీను తన సిబ్బందితో బస్టాండ్ సెంటర్‌కు చేరుకుని రెండు రోజుల్లో నిందితులను పట్టుకుని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ నుంచి ర్యాలీగా నినాదాలు చేస్తూ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని అక్కడ కూడా నిరసన వ్యక్తం చేశారు. అలాగే ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్ గండిపాళెం మార్గంలో హత్య కేసులో నిందితులైన గుంటుపల్లి ఉమర్‌అలీ, హనీఫ్‌ల సెల్‌ఫోన్ దుకాణంపై నిరసనకారులు రాళ్ల దాడి చేశారు. ఈ దాడిలో నేమ్‌బోర్డు, విద్యుత్ మీటర్లు ధ్వంసమయ్యాయి. అనంతరం నిందితుల స్వగ్రామమైన వెంగళరావు నగర్‌కు చేరుకోని వారి నివాసాలపై దాడిచేసి గేట్లు, సామగ్రి ధ్వంసం చేశారు.

కరేడు ఉద్యమాన్ని తప్పుదారి పట్టించే కుట్ర

రాజకీయరంగు పులమొద్దు

- జగన్‌ను కలవడం గ్రామస్థుల వ్యక్తిగతం
- జేఏసీకి ఎలాంటి సంబంధం లేదు
- రామచంద్ర యాదవ్‌ను కలుస్తాం : జేఏసీ

ఉలవపాడు, జూలై 16(ఆంధ్రజ్యోతి) : ఇండోసోల్ సోలార్ భూసేకరణపై కరేడు గ్రామస్థులు, రైతులు ఉవ్వెత్తున ఎగిసిపడేలా ఉద్యమం చేస్తుంటే రాజకీయ స్వలాభం కోసం కొందరు తమ సొంత నిర్ణయాలతో ఉద్యమాన్ని పక్కదోవ పట్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని కరేడు జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులు క్రితం వైసీపీ అధినేత జగన్‌ను కరేడు గ్రామం నుంచి కొందరు కలిసిన దానిపై వివరణ ఇచ్చేందుకు బుధవారం కరేడు గ్రామం రైతు ఉద్యమ జేఏసీ సమావేశం అయింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం కరేడు గ్రామలోని 16 శివారు గ్రామాల ప్రజలతో కలిసి జేఏసీ ఏర్పాటు చేసుని కలిసికట్టుగా పోరాటం చేయ్యాలని దేవుడి గుడిలో ప్రమాణం చేశామన్నారు. మంగళ వారం మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వాలని వైసీపీ నాయకులు విషయం తెలియపరిచినప్పఇకీ జేఏసీ నాయకులు ఎవ్వరు వెళ్లకూడదని, రైతుల ఉద్యమం రాజకీయ రంగు పులుపుకుంటుందని నిర్ణయించుకున్నామన్నారు. అయితే జేఏసీలో చైర్మన్‌గా ఎన్నుకున్న వ్యక్తి గ్రామంలోని మరికొందరితో కలిసి మంగళవారం ఉదయం జగన్‌ను కలిశారన్నారు. రైతులమని జగన్‌ను కలిసిన వారిలో ఎక్కువ మందికి సెంటు భూమి కూడా లేనివారు కావడం విశేషమ న్నారు. జగన్‌ను కలిసిన గ్రామస్థులకి జేఏసీకి ఎలాంటి సంబంధం లేదని అది వారి వ్యక్తిగత రాజకీయ వ్యవహారమన్నారు. కరేడు రైతుల ఉద్యమానికి ప్రత్యక్ష మద్దతు ఇచ్చిన బోడే రామచంద్రయాదవ్ కరేడు రైతుల చర్యలను నిరసిస్తు రైతుల ఉద్యమానికి బీసీవై పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ప్రకటించడం కరేడు గ్రామస్థుల మనసును కుంగదీసిందన్నారు. కరేడు రైతుల ఉద్యమాన్ని అన్ని విధాల ముందుండి నడిపించిన ఆయన మద్దతు ఉండాలని, అందుకు ఆయనను కలుస్తామన్నారు. త్వరలోనే జేఏసీని కమిటీ ప్రకాశన చేస్తామని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న కరేడు జేఏసీ నాయకులు